


మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 192: బుధవారం 11 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## తెలుగు వైభవం ఉట్టిపడేలా

# అమరావతి

### క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు

### వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

### సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశంలో చంద్రబాబు

**అమరావతి, మార్చి 10:** తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు

మిగతా 2 లో




### మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో

## ఇక ప్రత్యేక పాలన

ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ

2

## ఏపీలో పెరుగుతున్న ఎండల తీవ్రత

ముందస్తు చర్యలపై ప్రభుత్వం అప్రమత్తం

అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత



### లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై

# అవిశ్వాసం



3

### జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు

### చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్

విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ

కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు

నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి




### పిఠాపురంలో జనసేన

## ఆవిర్భావ సభ రద్దు

ఎండల తీవ్రత దృష్ట్యా నిర్ణయం మార్పు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2



## 10శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెంపు

గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం

పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు

కృత్రిమ కొరత సృష్టిస్తే ఎస్మా ప్రయోగం

కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ భేటీ

పెట్రో నిల్వలు, సరఫరాలపై సమీక్ష

.. వివరాలు 4లో

## ఇరిగేషన్ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి

ప్రణాళికా బద్ధంగా పనులు సాగుతున్నాయి

పోలవరం పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

**పోలవరం, మార్చి 10:** పోలవరం సహా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను క్రమపద్ధతిలో పూర్తి చేసేలా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ప్రస్తుతం కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ప్రాజెక్టులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

మిగతా 2 లో



### ఏపీలో పర్యాటక అభివృద్ధికి

# అవకాశాలు

### విస్తారమైన సముద్రతీరం, సహజ వనరులు ఉన్నాయి

పెట్టుబడులు పెట్టడానికి రండి

ముంబైలో జరిగిన ఎక్స్‌పోలో మంత్రి కందుల దుర్గేశ్ పిలుపు



**ముంబై, మార్చి 10:** ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, 2024-29 నూతన పర్యాటక పాలసీ ద్వారా ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి థీమ్‌పార్క్‌లు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ముంబైలో 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఐఏఏపీఐ) ఎక్స్‌పోలో పర్యటకశాక మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్క్‌లు, వాటర్ పార్క్‌లు, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. ఏపీలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన

మిగతా 2 లో



## భూ బకాసురులపై పీడీ యాక్ట్ ఏమైంది?

- గీతం వర్సిటీ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందే
- సర్కారే పెద్ద భూ దురాక్రమణదారు
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

2



## మౌలిక సదుపాయాలకు పెద్దపీట

రూ.8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు

కేంద్ర కేబినెట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి

.. వివరాలు 4లో



## తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

మొదటి పేజీ తరువాయి

సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చించారు. వివిధ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఇక ప్రత్యేక పాలన

**అమరావతి, మార్చి 10:** ఏపీ వ్యాప్తంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు, నగరపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. 6 నెలలు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యేవరకు ప్రత్యేక అధికారులు పాలన సాగించనున్నారు. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి రానుంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, విజయనగరం, మచిలీపట్నం, చిత్తూరు కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు.

## ఇరిగేషన్ రంగానికి పెద్దపీట



మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టుల నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం కావడంతో, నాణ్యత, ప్రజా భద్రత దృష్ట్యా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) డిజైన్స్ ప్రకారం పోలవరం పనులు జరుగుతున్నాయని, అంతర్జాతీయ నిపుణుల ప్యానల్ సూచనలు పాటిస్తూ నిర్మాణం కొనసాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ప్రతిరోజూ డిజైన్ల ప్రకారం జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తోందని, పనుల పురోగతిని కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. కొత్త డయాఫ్రం వాల్ మొత్తం 1372 మీటర్లకు గానూ ఇప్పటికే 1300 మీటర్లు పూర్తయ్యాయని, ఈ నెలాఖరుకల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఈసిఆర్‌ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచే వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని, ఈ ఏడాది జూన్ నాటికి కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల విషయమై 2016లో చంద్రబాబు ప్రభుత్వం రూ.700 కోట్లు పంపిణీ చేయగా, కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత రెండు దఫాలుగా రూ.1900 కోట్లు అందించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంపై వస్తున్న సూచనలు, సలహాలు, విమర్శలను ప్రభుత్వం స్వాగతిస్తుందని మంత్రి చెప్పారు. అయితే ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## తిరుపతిలో గంజాయి పట్టివేత

### 20 కిలో గంజాయితో ..నలుగురు వ్యక్తుల అరెస్ట్

**తిరుపతి, మార్చి 10:** తిరుపతిలో భారీగా గంజాయి పట్టుబడింది. కృష్ణా జిల్లా నుంచి నగరి నియోజకవర్గంలోని ఓజి కుప్పంకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో వడమాలపేట పోలీసులు తనిఖీలు నిర్వహించి దాదాపు 20 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కృష్ణా జిల్లాకు చెందిన కృష్ణారావు, భవాని.. నగరిలోని ఓజికుప్పం ప్రాంతానికి చెందిన శాంసన్, ఊర్విల్ ఉన్నారు. పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవలి కాలంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తరచుగా గంజాయి పట్టుబడటం కలకలం రేపుతోంది. మదనపల్లి ప్రాంతంలో 179 కేజీలు పట్టుబడగా.. మరికొన్ని ప్రాంతాల్లో చిన్న, పెద్ద మొత్తాల్లో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# ఏపీలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు

మొదటి పేజీ తరువాయి

వాతావరణం ఉందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, పెరుగుతున్న పట్టణీకరణ వంటివి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా మార్చాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ను రూపొందించామని మంత్రి దుర్గేశ్ చెప్పారు. హోటళ్లు, థీమ్ పార్కులు, రిసార్టుల కోసం భూమి కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ.. దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు. రూ.50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే వారికి ఎస్ఐపీబీ ద్వారా భూమి కేటాయింపులు జరుగుతాయని మంత్రి దుర్గేశ్ తెలిపారు. గత ఏడాది 102 ఒప్పందాల ద్వారా రూ.18,448 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామని వెల్లడించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో భారీ మెగా అమ్యూజ్‌మెంట్ పార్కుల పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా అద్భుత అవకాశాలను కలిగి ఉందన్నారు. విశాఖపట్నం ప్రీమియర్ కోస్టల్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. తిరుపతిలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు అనువైన ప్రాంతమని మంత్రి వివరించారు. టైర్-2, టైర్-3 నగరాల్లో చిన్న తరహా అమ్యూజ్‌మెంట్ పార్కులు తక్కువ పెట్టుబడితో త్వరగా



పూర్తయ్యే అవకాశం ఉందని, త్వరితగతిన రాబడిని అందిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ పర్యాటక రంగం కొత్త శకంలోకి ప్రవేశిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వ సంస్కరణలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల అనుకూల విధానాలు విజయానికి బాటలు వేస్తాయని ఇన్వెస్టర్లకు మంత్రి దుర్గేశ్ పిలుపునిచ్చారు. వినోద రంగంలో నూతన ఆవిష్కరణలు, వేలాది ఉద్యోగాల సృష్టికి రాష్ట్రం అండగా ఉంటుందన్నారు. రేపటి ఉజ్వల పర్యాటక భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. సృజనాత్మకతకు, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమైన ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనడం తన అదృష్టమన్నారు మంత్రి. వినోద రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న దార్శనికులకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని చెప్పుకొచ్చారు. ఏపీలో అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఏపీలో పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు కీలక స్తంభాలుగా ఎదిగాయన్నారు. నేటి కాలంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఐఏఏపీఐ గత కొన్ని దశాబ్దాలుగా భద్రతా ప్రమాణాలు, వృత్తిపరమైన శిక్షణ, ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉంటూ.. ఈ రంగాన్ని ముందుకు నడిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు. దేశంలో అమ్యూజ్‌మెంట్ రంగం ఏటా 15శాతం వృద్ధి సాధిస్తోందని మంత్రి తెలిపారు. 2030 నాటికి రూ.25,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం దేశంలో సుమారు 300 అమ్యూజ్‌మెంట్ పార్కులు, 2,500 ఇండోర్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. 'ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి, భరోసా కల్పించే బాధ్యత మాది' అని ముందై వేదికగా ఇన్వెస్టర్లను మంత్రి కందుల దుర్గేశ్ ఆహ్వానించారు.

# పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ రద్దు

### ఎండల తీవ్రత దృష్ట్యా నిర్ణయం మార్పు
### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
### వాడవాడలా పార్టీ పండుగ
### నిర్వహించాలని జనసైనికులకు పిలుపు

**అమరావతి, మార్చి 10:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించాల్సిన రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభను రద్దు చేస్తున్నట్లు పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, సుదూర ప్రాంతాల నుండి వచ్చే జనసైనికులు, వీర మహిళల ఆరోగ్యం, క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే నివేదికల ఆధారంగానే సభ నిర్వహణ స్వరూపాన్ని మార్చినట్లు ఆయన స్పష్టం చేశారు. పిఠాపురంలో రాష్ట్ర స్థాయి సభ రద్దయినప్పటికీ, ఆవిర్భావ వేడుకలను ఉమ్మడి జిల్లాలు, నగరాలు, మండల కేంద్రాలు మరియు గ్రామ పంచాయతీల స్థాయిలో అత్యంత ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మార్చి 14వ తేదీ జనసైనికులకు, నాయకులకు ఒక పండుగ వంటి రోజని, ఆ రోజున ప్రతి గ్రామంలోనూ పార్టీ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంత బలం మరియు రాష్ట్ర అభివృద్ధి పట్ల జనసేన అంకితభావాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అత్యవసర రోగుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, పేదలకు ఆహార వితరణ చేపట్టాలని మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగిస్తూ, ఎక్కడికక్కడ స్థానికంగానే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.



# ఏపీలో పెరుగుతున్న ఎండల తీవ్రత

### ముందస్తు చర్యలపై ప్రభుత్వం అప్రమత్తం
### అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

**అమరావతి,మార్చి10 :** రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముందస్తు చర్యలపై సమీక్షించింది. ఎండల తీవ్రత, వడగాల్పుల పరిస్థితులపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026'ను హోంమంత్రి ఆవిష్కరించారు. అధికారులందరూ ఈ ఎ÷-లాన్‌ను అనుసరించి ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని మంత్రి అనిత హెచ్చరించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని.. వడదెబ్బ కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పశువుల రక్షణకు సంబంధించి సూచనలు జారీ చేయాలని సూచించారు. వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం బెడ్లు, మందులు, అంబులెన్సులు సిద్ధం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు.. ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని హోంమంత్రి తెలిపారు. నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను హోంమంత్రి ఆదేశించారు. తాత్కాలిక చలువ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూడళ్ల



వంటి జనసమూహ ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మంచినీరు, మజ్జిగ వంటి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు.

# భూ బకాసురులపై పీడీ యాక్ట్ ఏమైంది?

### గీతం వర్సిటీ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందే
### సర్కారే పెద్ద భూ దురాక్రమణదారు
### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు

**విజయవాడ, మార్చి 10:** రాష్ట్రంలో భూములను రక్షించాల్సిన ప్రభుత్వమే అతిపెద్ద భూ దురాక్రమణదారుగా మారిందని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ, నిరుపేదల భూములను అక్రమంగా చేజిక్కించుకున్న పెత్తందారులు, కార్పొరేట్ శక్తులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడలో ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భూ అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని గతంలో హెచ్చరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇప్పుడు ఆచరణలో ఆ మాటను ఎందుకు విస్మరించారని శ్రీనివాసరావు ప్రశ్నించారు. భూ దురాక్రమణలకు పాల్పడిన బడా వ్యక్తులు, ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. "మీ భూమి - మీ హక్కు" అనే నినాదాన్ని ప్రభుత్వం "మీ భూమి - మా హక్కు" అన్నట్లుగా మార్చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధి పేరుతో వేలాది ఎకరాలను రైతుల నుంచి బలవంతంగా గుంజుకోవడం నిరంకుశత్వమేనని మండిపడ్డారు. విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీ యాజమాన్యం వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించినా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ఆయన నిలదీశారు. కానీ, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న రైతు నాయకుడు అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించడం దారుణమన్నారు. పరిశ్రమల పేరుతో భూములు తీసుకుని, ఏళ్లు గడుస్తున్నా పనులు ప్రారంభించకుండా ఆ భూములపై బ్యాంకు రుణాలు పొందిన వారిపై, వాటిని రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుస్తున్న వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అధికారులతో కుమ్మక్కైన గిరిజనేతర భూస్వాములు అక్రమంగా భూములను స్వాధీనం చేసుకుంటున్నారని, దీనివల్ల గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 40-50 ఏళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను సైతం పెత్తందార్లు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రొయ్యలు, చేపల చెరువుల మాటున బినామీల హవా సాగుతోందని విమర్శించారు. చాలా కాలంగా '22ఏ' కింద పెండింగ్‌లో ఉన్న పేద, మధ్యతరగతి రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఏడాదిలోగా పరిష్కరిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, కనీసం ఈ ఏడాది జూన్ లోపలైనా ఈ సమస్యలకు ముగింపు పలకాలని సిపిఐ(యం) తరపున డిమాండ్ చేశారు.





# యుద్ధంతో ధరల మోత


## గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన

## ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 10:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్గి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

# ఇంధన ధరలు దిగి వస్తాయి

## త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది.. ట్రంప్ సంచలన ప్రకటన



**వాషింగ్టన్, మార్చి 10:** ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# భారతీయులను రప్పించే ప్రక్రియ కొనసాగుతోంది: కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 9:** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే పక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

# వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807

## లోక్‌సభలో కేంద్రమంత్రి వెల్లడి



**న్యూఢిల్లీ,మార్చి 9:** దేశవ్యాప్తంగా రైతులకు వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం లోక్‌సభలో డీఎంకే సభ్యుడు రాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పంట రుణాలు కింద రూ.16,34,219 కోట్లు.. టర్మ్ లోన్స్ కింద రూ.15,00,588 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే పలు రాష్ట్రాలరైతుల అప్పుల భారాన్ని ఈ సందర్భంగా గణాంకాలతో సహా వెల్లడించారు. ఈ జాబితాలో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలు ఏపీ రెండు, తెలంగాణ ఏడో స్థానాల్లో ఉన్నాయి.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి



**న్యూఢిల్లీ,మార్చి10:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్ళు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

# బెంగాల్‌లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్



**కోల్‌కతా, మార్చి 10:** పశ్చిమ బెంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా, సజావుగా మరియు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడమే కేంద్ర ఎన్నికల సంఘం ప్రథమ ప్రాధాన్యమని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్కరి పేరును తొలగించలేదని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు, ఉన్నతాధికారులతో రెండు రోజుల పాటు నిర్వహించిన సమీక్షా సమావేశాల అనంతరం మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులందరూ పూర్తిగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే విధులు నిర్వహించాల్సి ఉంటుందని సీఈసీ తేల్చి చెప్పారు. విధి నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేదా పక్షపాత ధోరణిని సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు ఎలాంటి భయం లేదా ఒత్తిళ్లకు లోనుకాకుండా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 80,000 పోలింగ్ స్టేషన్లలో పారదర్శకతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఇందులో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని, అవకతవకలను నిరోధించేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను అమలు చేస్తామని వెల్లడించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా, పూర్తి పారదర్శకంగా జరిగిందని ఆయన వివరించారు. ఒకవైపు సమీక్షా సమావేశాలు జరుగుతుండగానే, సీఈసీ పర్యటనకు నిరసనల సెగ తగిలింది. మంగళవారం ఉదయం ఆయన దక్షిణేశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన సమయంలో కొందరు నిరసనకారులు నల్లజెండాలతో 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఓటర్ల తుది జాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు తొలగించారని ఆరోపిస్తూ ఆదివారం రాత్రి విమానాశ్రయం వద్ద కూడా నిరసనలు వ్యక్తమయ్యాయి. అయితే, హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ లక్ష్యమని, ఓటర్లు భారీ సంఖ్యలో తరలివచ్చి శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

## రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు



**న్యూఢిల్లీ, మార్చి 9:** దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు ర్గి÷నైరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవరసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రం సైతం ఎల్పీజీ భాగస్వాముల కోసం ప్రయత్నాలు చేస్తోందని, అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే దేశాలు ఇండియాకు ఎల్పీజీ అమ్మేందుకు సంప్రదింపులు సాగిసున్నాయని ఆ వర్గాలు చెప్పాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 130 డాలర్లు దాటనంత వరకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినన్ని ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారల్ ధర 100 డాలర్లు దాటకపోవచ్చని అంచనా వేస్తున్నామని, దేశంలోని ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని ఆ వర్గాలు చెప్పాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ నిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఏటీఎఫ్ ఉత్పత్తి, ఎగుమతిదారుగా ఇండియా ఉన్నందున ఏటీఎఫ్ గురించి ఆందోళన అవసరం లేదని కూడా తెలిపాయి.

# గ్యాస్ సిలిండర్లకు కొరత

- హోటల్ పరిశ్రమకు గ్యాస్ అలభ్యత
- ఇప్పటికే మూతపడ్డ 20శాతం హోటళ్లు
- గ్యాస్ దొరకకపోతే మూసివేత తప్పదన్న యాజమాన్యాలు



**న్యూఢిల్లీ,మార్చి10:** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా ఎల్పీజీ కొరత ఏర్పడింది. గ్యాస్ కంపెనీలు ఎల్పీజీ సిలిండర్ల ధరను భారీగా పెంచేశాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లతో పాటు డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధర పెరిగింది. డొమస్టిక్ సిలిండర్లపై 60 రూపాయలు.. కమర్షియల్ సిలిండర్లపై 115 రూపాయలు పెరిగింది. అంతేకాదు.. వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు ఎల్పీజీ సరఫరా నిలిచిపోయింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవటంతో బెంగళూరు, చెన్నై, ముంబైలలోని హోటళ్లు, రెస్టారెంట్లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ నగరాల్లోని దాదాపు 20 శాతం హోటళ్లు మూతపడ్డాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబయి లో 20శాతం హోటళ్లు, రెస్టారంట్లు మూతపడ్డాయని హెటల్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలోని సగం హోటళ్లు మూతపడతాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. 'ది బెంగళూరు హోటల్స్ అసోసియేషన్' ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'గ్యాస్ సరఫరా నిలిచిపోవటంతో.. హోటల్స్ మూతపడనున్నాయి. భోజనం కోసం హోటల్స్‌పై ఆధారపడిన సాధారణ ప్రజలు, విద్యార్థులు, మెడికల్ ప్రొఫెషనల్స్ ఇబ్బందులు పడకతప్పదు. గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు మా హోటల్ ఇండస్ట్రీ ఇబ్బందులు పడక తప్పదు. ఈ విషయంలో కేంద్రం త్వరగా సరైన చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది. చెన్నై హోటల్స్ అసోసియేషన్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో .. 'పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ సిలిండర్ల సప్లైని పూర్తిగా ఆపేశారు. స్టాక్ లేదని అంటున్నారు. దీని ఫలితంగా చాలా హోటళ్లు బలవంతంగా మూసేయాల్సి వస్తోంది' అని పేర్కొంది. 'ది నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'.. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై స్పందించింది. ఈ మేరకు సోమవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'రెస్టారెంట్ ఇండస్ట్రీకి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ఎటువంటి నిషేధం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. సప్లయర్లు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయలేమని చేతులు ఎత్తేస్తున్నారు. ఇది రెస్టారెంట్ ఇండస్ట్రీపై, ఆహార సరఫరాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది' అని రాసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కలుగజేసుకోవాలని కోరింది. ఒక్కో వాణిజ్య సిలిండర్‌ను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. బ్లాక్ విక్రయాలను అరికట్టేందుకు సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతమున్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. అలాగే చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది



సంపాదకీయం

# యువ రక్తం.. సరికొత్త చరిత్ర!

1983 జూన్ 25.. లార్డ్స్ మైదానంలో కపిల్ దేవ్ చేతిలో మెరిసిన ఆ తొలి ప్రపంచకప్ భారతీయుల గుండెల్లో ఒక బలమైన ఆశను నాటింది. ఆనాడు మొదలైన ఆ ప్రస్థానం, నేడు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం సాక్షిగా సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో మరోమారు విశ్వవిజేతగా నిలిచే వరకు అప్రతిహతంగా సాగుతోంది. గడిచిన నాలుగు దశాబ్దాలలో క్రికెట్ స్వరూపమే మారిపోయింది. టెస్టుల నుంచి వన్డేలకు, అక్కడి నుంచి 20 ఓవర్ల మెరుపుల వరకు నిబంధనలు మారాయి, వ్యూహాలు మారాయి. కానీ, ఎన్ని మార్పులు వచ్చినా భారత క్రికెట్ తన ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ రావడం అభినందనీయం.

### కొత్త నీరు.. నిరంతర ప్రవాహం

భారత క్రికెట్‌లో ఒక గొప్ప సంప్రదాయం ఉంది. ఇక్కడ ఒక తరం దిగ్గజాలు నిష్క్రమిస్తుంటే, వారి స్థానాన్ని భర్తీ చేసేందుకు అంతకంటే శక్తివంతమైన యువ రక్తం సిద్ధంగా ఉంటుంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, ద్రవిడ్ వంటి వారు ఒక పునాది వేస్తే.. ధోనీ, కోహ్లీ, రోహిత్ శర్మలు దానిపై ఒక సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఇప్పుడు ఆ వారసత్వాన్ని అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, ఇషాన్ కిషన్ వంటి యువ యోధులు భుజానికెత్తుకున్నారు. రోహిత్, విరాట్ వంటి సీనియర్లు లేని లోటును తెలియనీయకుండా, ఫైనల్లో న్యూజిలాండ్ వంటి పటిష్టమైన జట్టుపై 255 పరుగుల భారీ స్కోరు సాధించడం మన యువ బ్యాటర్ల తెగువకు, శిక్షణకు నిదర్శనం. ముఖ్యంగా జస్‌ప్రీత్ బుమ్రా తన బౌలింగ్‌తో ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తూ, ప్రస్తుత తరంలో తాను ప్రపంచ అత్యుత్తమ బౌలర్ అని మరోసారి నిరూపించుకున్నాడు.

**సంజూ శాంసన్:** ప్రతిభకు పట్టం.. క్రీడా స్ఫూర్తికి నిదర్శనం

ఈ ప్రపంచకప్ ప్రస్థానంలో మనం ప్రత్యేకంగా చర్చించుకోవాల్సింది సంజూ శాంసన్ గురించి. ఎన్నోసార్లు జట్టు ఎంపికలో వివక్షకు, రాజకీయాలకు గురైనా, తన ప్రతిభనే నమ్ముకుని పోరాడిన వ్యక్తి సంజూ. అతని ఆటతీరులో ధోనీలాంటి ప్రశాంతత, కోహ్లీలాంటి దూకుడు, రోహిత్ లాంటి సాంకేతిక నైపుణ్యం కనిపిస్తాయి. అయితే, మైదానంలో అతని బ్యాటింగ్ కంటే, అతని వ్యక్తిత్వమే భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. సెమీఫైనల్‌లో సెంచరీ మిస్ అయినప్పటికీ, ప్రత్యర్థి జట్టులో ఒంటరి పోరాటం చేసిన ఇంగ్లాండ్ యువ కిశోరం బెథెల్‌ను 'నిజమైన హీరో' అని కొనియాడుతూ, తనకు వచ్చిన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అతనికి అందించడం క్రీడా చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టం. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదని చాటిచెప్పిన సంజూ, నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి ప్రదాత.

### ప్రతి ఇంట్లో ఒక క్రికెటర్.. శిక్షణే శిఖరం

క్రికెట్ ఇప్పుడు కేవలం ఒక క్రీడ కాదు, అదొక భావోద్వేగం. జాతీయ జట్టులో చోటు దక్కేది కేవలం 11 మందికే అని తెలిసినా, దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువకులు శిక్షణ పొందుతున్నారు. అటు మహిళా క్రికెట్ అయినా, ఇటు పురుషుల క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ పక్కా ప్రణాళికతో శిక్షణకు దిగుతున్నారు. దేశంలోని ప్రతి సందులోనూ వెలిసిన క్రికెట్ కోచింగ్ సెంటర్లు, ప్రతి ఇంట్లో బ్యాట్ పట్టుకుని మైదానానికి పరుగెత్తే చిన్నారి.. భారత క్రికెట్ భవిష్యత్తుకు భరోసానిస్తున్నాయి. జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నా లేకున్నా, క్రికెట్‌ను ప్రేమిస్తూ దాన్ని బతికించే ఈ యువ రక్తమే టీమిండియా అసలు సిసలు బలం.

### గౌతమ్ గంభీర్ వ్యూహం - సూర్యకుమార్ నాయకత్వం

ఈ చారిత్రాత్మక విజయంలో ఆటగాళ్ల పట్టుదలతో పాటు, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర వెలకట్టలేనిది. జట్టులో క్రమశిక్షణను, గెలుపుపై ఆశను నింపడంలో ఆయన విజయవంతమయ్యారు. అలాగే సూర్యకుమార్ యాదవ్ ఒక సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించి, తన పేరును దిగ్గజ సారథులైన కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మల సరసన నిలబెట్టుకున్నాడు. అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేస్తూ, ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదనే సెంటిమెంట్‌ను పటాపంచలు చేస్తూ సాధించిన ఈ విజయం చిరస్మరణీయం.

భారత క్రికెట్ జట్టు కేవలం మ్యాచ్‌లను గెలవడం లేదు, చరిత్రను తిరగరాస్తోంది. రాజకీయాలు పక్కన పెట్టి, కేవలం ప్రతిభకు మాత్రమే పెద్దపీట వేసినప్పుడు ఫలితాలు ఎలా ఉంటాయో ఈ ప్రపంచకప్ విజయం నిరూపించింది. సమైక్య స్ఫూర్తితో, యువ రక్తం ఉరకలేస్తూ ఆడితే భవిష్యత్తులో భారత ఆధిపత్యానికి తిరుగుండదు. ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిన టీమిండియాకు యావత్ భారతావని గర్వంతో సెల్యూట్ చేస్తోంది.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ఏకంగా రూ.8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు
- జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్లు
- అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు
- కేంద్ర కేబినెట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. మధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ÷శవ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్, సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

# దేశీయంగా 10శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెంపు

- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం
- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే ఎస్మా ప్రయోగం
- కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ భేటీ
- పెట్రో నిల్వలు, సరఫరాలపై సమీక్ష



**న్యూఢిల్లీ, మార్చి 10:** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

- పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం
- సుప్రీం కోర్టుకు ఎన్సీఈఆర్టీ బహిరంగ క్షమాపణలు





**న్యూఢిల్లీ, మార్చి 10:** 8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్సీఈఆర్టీని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అద్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహ రించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్సీఈఆర్టీ కట్టుబడి ఉందని పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్సీఈఆర్టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్సీఈఆర్టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉపసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

# 13న పిఎం కిసాన్ నిధులు విడుల

### అసోం వేదికగా ప్రధాని పంపిణీ

**న్యూఢిల్లీ, మార్చి 10:** దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.



KANCHARLA

# మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

బుధవారం 11 మార్చి 2026



## గిరిజన ప్రాంత సమస్యలు, జీసీసీ అభివృద్ధిపై

**మంత్రి నారా లోకేష్‌ను కలిసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ కిడారి శ్రావణ్ కుమార్**



అల్లూరి సీతారామరాజు పాడేరు,మనసులో మాట మార్చి 10: అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిరిజన సంక్షేమం మరియు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబును రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అమరావతి ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలు, గిరిజన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గిరిజన మహిళా సంఘాల అభివృద్ధి, అలాగే గిరిజన ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించే విషయాలపై మంత్రివర్యులతో విస్తృతంగా చర్చించారు. జీసీసీ ద్వారా గిరిజనులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, జీసీసీ కార్యకలాపాలను మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మంత్రివర్యులను కోరినట్లు తెలిపారు.



## ప్రజా దర్బారులో పరిశీలిస్తున్న ప్రగడ

**అచ్యుతాపురం మార్చి 10 మనసులో మాట..** మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వాటిని పరిష్కారం కోసం వివిధ శాఖా అధికారాలుతో మాట్లాడం జరిగింది.

## అనకాపల్లిలో పండుగలా మహిళా దినోత్సవ వేడుకలు

**శతాబ్దాలుగాస్త్రీమూర్తులను ఆరాధిస్తున్న భారత్ సంస్కృతి - మహిళల సాధికారిత కోసం మోడీజీ నిరంతర కృషి**

**ముఖ్య అతిథిగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హాజరు**




**అనకాపల్లి రూరల్, మార్చ్ 10 (మనసులో మాట):** వేల సంవత్సరాలుగా భారతీయ సంస్కృతి, సంప్రదాయంలో భాగంగా స్త్రీ మూర్తులను దేవతలా ఆరాధించడం, గౌరవించే సంస్కృతి మన భారతీయ సంస్కృతి అని ఎమ్మెల్యే ఈశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక లక్ష్మీదేవిపేట సీతారామ కళ్యాణ మండపంలో అనకాపల్లి జిల్లా బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రధాని మోదీ ఆలోచనలో పుట్టుకొచ్చిన స్త్రీ శక్తి పంచకం కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. అనకాపల్లి జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హాజరయ్యారు. భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళా స్వాలంబన సాధికారతకు మోడీజీ ప్రభుత్వం అంకుటత దీక్షతో పనిచేస్తుందన్నారు. బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన, ఉజ్వల యోజన, మహిళ శక్తి కేంద్ర, వన్ స్టాప్ సెంటర్ పథకం, స్టాండ్ అప్ ఇండియా, స్వాధర్ గ్రేహె పథకం, ముద్ర యోజన వంటి అనేక అద్భుత పథకాలు మహిళలు కోసమే ప్రవేశపెట్టి మహిళ పట్ల ఉన్న తన చిత్తశుద్ధిని, గౌరవాన్ని మోడీజీ ప్రపంచానికి చాటి చెప్పారని తనదైన శైలిలో వివరించి సభికులను ఆకట్టుకున్నారు. ముందుగా భరతమాత, ఎడ్గేవార్, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ, బాలింతలకు ఆరోగ్య కిడ్స్ పంపిణీ, పేరొందిన క్రీడాకారులు, ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, తదితర ప్రముఖులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేసి సత్కారాలు చేశారు. భారత్ మాతాకీ జై అనే నినాదాల నడుమ జాతీయ పవర్ లిఫ్టర్ దొండ కుసుమ, పెనమటి అప్పారావు (ఆర్ఎస్ఎస్) ఘనంగా సత్కరించారు. అనంతరం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ మోడీజీ ఆలోచన మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు, స్థానిక ఎంపీ సీఎం రమేష్ చూచనతో కార్యక్రమం జరిగిందన్నారు. కార్యక్రమం అనంతరం మహిళల కోసం ప్రత్యేకంగా డాక్టర్ లావణ్య, డాక్టర్ కవిత, డాక్టర్ రవీంద్రనాథ్ మహిళల ఆరోగ్యంపై అవగాహన, చైతన్య కలిగించారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి అప్పారావు, బొడ్డేడ నాగేశ్వరరావు, ఉమ్మడి సుజాత, కట్ట పద్మ, మండల సంతోషి సుబ్బలక్ష్మి, కాండ్రేగుల తేజస్వి, అనురాధ, అర్జునమ్మ, సంతోషి కుమారి, కార్యకర్తలు హాజరయ్యారు.

## రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారుల కీలక సమీక్ష

**- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు -జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్**



**పాడేరు రూరల్ మార్చి 10 మనుసులో మాట..** ఆదేశాల మేరకు మంగళవారం పాడేరులో రెవెన్యూ మరియు పౌరసరఫరాల అంశాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్ మరియు పాడేరు ఆర్డీఓ ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు సంయుక్తంగా నిర్వహించివీడియో కాన్ఫరెన్స్ లో పలు శాఖల పురోగతిని సమీక్షించారు.

వచ్చే ఏప్రిల్ నెలలో పంపిణీ చేయబోయే పట్టాదారు పాసు పుస్తకాల తయారీలో ఎటువంటి తప్పులు ఉండకూడదని అధికారులు స్పష్టం చేశారు. తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న పెండింగ్ సవరణలను వెంటనే పూర్తి చేసి, క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే డిజిటల్ సంతకం చేయాలని ఆదేశించారు. డిజిటల్ సంతకం పూర్తయిన తర్వాతే పుస్తకాలు ప్రింటింగ్‌కు వెళ్తాయని, ఈ ప్రక్రియలో అత్యంత జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి అర్ ఎస్) ద్వారా వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయవద్దని అధికారులు హెచ్చరించారు. ప్రతి అర్జీదారుడితో అధికారులు స్వయంగా మాట్లాడి, సమస్యను ఆడిట్ చేయాలి. నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించని అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

**ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందన**

(ఐ విఆర్ ఎస్)సానుకూలంగా ఉండేలా క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. సివిల్ సప్లైస్ విభాగంలో రైస్ కార్డ్స్ మంజూరు లేదా మార్పులకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటితో పాటు భూముల రీ-సర్వే, ఎన్నికల సన్నద్ధత, ఈ-ఆఫీస్ నిర్వహణ, ఈ-పిటిఎస్, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ వంటి కీలక రెవెన్యూ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న, పంపిణీ చేయాల్సిన క్యూ ఆర్ కోడ్ కలిగి ఉన్న కొత్త రైస్ కార్డ్స్ అందరూ లబ్ధిదారులకు తొందరగా పంపిణీ చేయాలని తహసిల్దార్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి, జిల్లాలోని వివిధ మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘనత

**- యువతికి క్లిష్టమైన థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్స విజయవంతం**







అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మనసులో మాట మార్చి 10: గిరిజన ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయనడానికి నిదర్శనంగా పాడేరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (++ు) మరో అరుదైన ఘనతను సాధించింది. 24 ఏళ్ల యువతికి అత్యంత క్లిష్టమైన థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్సను ఇక్కడి వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది.

లింగాపుట్టు గ్రామానికి చెందిన ఓ యువతి గత కొంతకాలంగా మెడ వాపు సమస్యతో బాధపడుతూ పాడేరు ఆసుపత్రికి వచ్చింది. వైద్యులు ఆమెకు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించగా, అది పాపిల్లరీ కార్సినోమా ఆఫ్ థైరాయిడ్ అని తేలింది. క్యాన్సర్ అప్పటికే మెడలోని ఎడమ వైపు ఉన్న లింఫ్ నోడ్‌లకు కూడా వ్యాపించిందని వైద్యులు గుర్తించారు.

పరిస్థితి తీవ్రతను గమనించిన వైద్య బృందం వెంటనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించింది. అత్యంత సంక్లిష్టమైన 'టోటల్ థైరాయిడెక్టమీ' తో పాటు 'మోడిఫైడ్ రాడికల్ నెక్ డిసెక్షన్' పద్ధతిలో ఆపరేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియలో థైరాయిడ్ గ్రంధితో పాటు, క్యాన్సర్ సోకిన మెడలోని లింఫ్ నోడ్‌లను అత్యంత జాగ్రత్తగా తొలగించారు. సాధారణంగా ఇటువంటి క్లిష్టమైన సర్జరీలు నగరాల్లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో మాత్రమే జరుగుతుంటాయని, ఇప్పుడు పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఈ స్థాయి చికిత్స అందించడం తమకు గర్వకారణమని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం బాధితురాలు కోలుకుంటోందని, వైద్యుల పర్యవేక్షణలో ఉందని వారు పేర్కొన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, సొంత జిల్లాలోనే ఉచితంగా ఇటువంటి ఖరీదైన శస్త్రచికిత్సలు అందుబాటులోకి రావడం పట్ల గిరిజన సంఘాలు మరియు రోగి బంధువులు ఆసుపత్రి వర్గాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## డీఎంహెచ్ఓ పేరుతో వస్తున్న నకిలీ ఉద్యోగ ప్రకటనలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ జీవన రాణి**

**విజయనగరం, (మనసులోమాట జిల్లాప్రతినిధి )మార్చ్ 09:** సామాజిక మాధ్యమాల్లో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీ జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ నుండి ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయలేదని తెలిపారు. సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల ద్వారా వస్తున్న నకిలీ కాల్స్, మెసేజ్లు నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడిగితే అస్సలు నమ్మవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన అధికారిక సమాచారం ప్రభుత్వం నిబంధనల ప్రకారం మాత్రమే ప్రముఖ దినపత్రికలు మరియు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ప్రకటించబడుతుందని తెలిపారు.

మోసపూరితమైన ఫోన్ కాల్స్, మెసేజ్లు లేదా నకిలీ నియామక పత్రాలను నమ్మి ఎవరూ డబ్బులు చెల్లించవద్దని, ఇటువంటి పుకార్ల పట్ల అభ్యర్థులు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి కోరారు.



**అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ**

## పరిసరాల అభివృద్ధి కి మాస్టర్ ప్లాన్

- **అమ్మవారి జాతరకు ప్రభుత్వం చే రాష్ట్ర పండుగగా గర్తింపు**
- **17 న కొత్త అమావాస్య జాతర కు భారీ గా ఏర్పాట్లు**
- **ఏప్రిల్ 17 న అమ్మవారి నెలపండుగ**
- **దేవస్థాన కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్లబాబు)**

**అనకాపల్లి, మార్చి 10 (మనసు లో మాట):** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి గా పేరొంది, ప్రసిద్ధి చెందిన అనకాపల్లి నూకాంబిక అమ్మవారి జాతర ను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తింపు కల్గజేసింది. మంగళవారం బాలాలయం మేడపైన హాల్ లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మెన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు) మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల తాకిడి దృష్ట్యా పరిసరాల అభివృద్ధి కి మాస్టర్ ప్లాన్ రూపొందించినట్టు ఆయన తెలియజేశారు. కాగా ఈనెల 17 నుంచి ఏప్రిల్ 17 వరకు అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 17 న రాత్రి జాతర మహోత్సవం, 18 న కొత్త అమావాస్య పండుగ, 19 న ఉగాది, ఏప్రిల్ 17 న అమ్మవారి నెల పండుగ జరపనున్నట్టు ఆయన అన్నారు. ఇదిలావుంటే 11 కోట్ల రూపాయలతో పునః నిర్మించిన అమ్మవారి ఆలయ పునః ప్రారంభోత్సవం, కలశ ప్రతిష్ట, రాజగోపుర ప్రతిష్ట కార్యక్రమాలు విజయవంతమైనందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనలు సలహాలు మేరకు భక్తులకు ఏ లోటు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖ జిల్లా అధికారిణి సుధారాణి, సహాయ కమిషనర్, ఆలయ కార్యానిర్వహణాధికారి యళ్ళ శ్రీధర్, ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్, మారిశెట్టి శంకరరావు, కొడుకుల శ్రీకాంత్, కాండ్రేగుల రాజారావు, వడ్డాది మంగ, పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మజ్జి జానకి శ్రీనివాసరావు, యర్రవరపు సంతోషికుమారి నాగేష్, కోనేటి సూర్య లక్ష్మి పైడిరాజు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కురసాల కన్నబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డేడ ప్రసాద్



**అనకాపల్లి, మార్చి 10 (మనసు లో మాట ):** వైఎస్ఆర్సీపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ను అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం కాకినాడ లోని కన్నబాబు కార్యాలయం లో కలిసి సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యలమంచిలి మాజీ ఎంపీపీ బోదెపు గోవింద్, అనకాపల్లి జీవీఎంసీ 81 వ వార్డు ఇంచార్జి బొడ్డేడ శివ, 80 వ వార్డు ఇంచార్జి కె.ఎం నాయుడు, ఎంపిటిసి మొల్లేటి శంకర్,వైఎస్ఆర్సీపి నాయకులు పి. హరీష్, యలమచిలి కౌన్సిలర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా అభయాంజనేయ స్వామి

## తీర్ధ మహోత్సవం

దేవరాపల్లి, మార్చి10, (మనసులో మాట) : మండలంలోని కొత్తూరు ముత్యాలమ్మ పాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ తీర్థ మహోత్సవం సందర్భంగా మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, జడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు పూడి సత్యారావు, ఏ.కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, గ్రామ సర్పంచ్ గంధం రామకృష్ణ, గంధం జగ్గారావు (జగన్), ఎస్.అప్పారావు, తదితరులు స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో పలు సంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.






## ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గిరిజన సమాఖ్య గౌరవ అధ్యక్షులు జల్లి రాజబాబు డిమాండ్**

పెదబయలు మార్చి 10 మనసులో మాట : నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని, అల్లూరి సీతారామరాజు జిల్లా ఆశ్రమ పాఠశాలలలో సెక్యూరిటీ అటెండర్ ఉద్యోగాలు ఇస్తామని, శ్రీ రక్ష అనే మేన్ పవర్ ఏజెన్సీ కంపెనీ పేరుతో, కొంతమంది ఆదివాసి నిరుద్యోగ యువత దగ్గర 70 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు భారీ అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గిరిజన సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షులు జల్లి. రాజబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: గిరిజన ప్రాంతాల్లోని అమాయక నిరుద్యోగులే లక్ష్యంగా అక్రమార్కులు రెచ్చిపోతు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో సెక్యూరిటీ గార్డుల ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ 'శ్రీ రక్ష' అనే మ్యాన్ పవర్ ఏజెన్సీ పేరుతో కొందరు వ్యక్తులు భారీ వసూళ్లకు పాల్పడుతు న్నారు. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలో సెక్యూరిటీ గార్డు ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని, త్వరలో భర్తీ చేయనున్నామని చెబుతూ కొంతమంది పాడేరు చెందిన వ్యక్తులు మోసానికి పాలు పడ్డారు . నిరుద్యోగులైన గిరిజన యువతకు మాయమాటలు చెప్పడంతో, వారి మాటలు నమ్మి భూములు, ఆస్తులు, బంగారాలు, అమ్మి నగదు పోగొట్టుకొని . రోడ్డున పడ్డారని అక్రమార్కులు ఒక్కొక్కరి నుంచి రూ.70 వేల నుంచి లక్ష రూపాయలు వరకు తీసుకొన్నారు. నిరుద్యోగుల ఆశలతో ఆడుకుంటున్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మోసపోయిన నిరుద్యోగ యువతతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు అన్నారు.

## రెవెన్యూ సమస్యల పై దృష్టి సారించండి - భీశెట్టి



**విజయనగరం (మనసులోమాట జిల్లాప్రతినిధి) మార్చ్ 10:**జిల్లాలో అత్యంత కీలకమైన రెవెన్యూ సమస్యల పై దృష్టి సారించి ప్రజలకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సీ.హెచ్.సత్తిబాబు ని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు ఇటీవల జిల్లా డీఆర్వో బాధ్యతలు స్వీకరించిన సత్తిబాబు ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల స్థాయిలోని ప్రతి చిన్న రెవెన్యూ సమస్యలకి ప్రజలు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని పరిపాలన లో రాజకీయ జోక్యం పెరగటంతో ప్రజలు మరీ ఇబ్బందులు పడుతున్నారని జిల్లా డీఆర్వో గా ప్రజా సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కొంతమంది రెవెన్యూ అధికారులు చేసిన తప్పులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని సరిదిదేందుకు తగిన తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలోను రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చెయ్యాలని భీశెట్టి డీఆర్వో సత్తిబాబు ని కోరారు.

# మహిళల సాధికారత సమాజ పురోగతికి ఎంతో అవసరం

**- మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ సోనాఝరియా మింజ్**







విజయనగరం మార్చ్ 10 (మనసులో మాట).. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మహిళా సెల్ ఆధ్వర్యంలో "మహిళలు మరియు బాలికలందరికీ హక్కులు న్యాయం కార్యాచరణ" అనే అంశంతో ప్రత్యేక కార్యక్రమం విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మరియు సిదో కాన్హు ముర్ము విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ సోనాఝరియా మింజ్ మాట్లాడుతూ మహిళల సాధికారత సమాజ పురోగతికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలు విద్య, పరిశోధన, నాయకత్వం మరియు సామాజిక సేవ వంటి రంగాలలో ముందుకు రావడానికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల హక్కులు, గౌరవం మరియు భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని ఆమె సూచించారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. దేవి మాధవి తన ప్రసంగంలో మహిళల ఆరోగ్యం, విద్య మరియు స్వావలంబన సమాజ అభివృద్ధికి అత్యంత కీలకమైన అంశాలని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, భద్రత మరియు అవకాశాలు కల్పించినప్పుడు మాత్రమే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. యువతలో మహిళల పట్ల గౌరవం మరియు సమానత్వ భావన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు.

ఈ సందర్భంగా ప్రసంగించిన విశ్వవిద్యాలయ ఇన్చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. విద్య, ఉపాధి మరియు సామాజిక అవకాశాలలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం ద్వారా సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహిళల సామర్థ్యాన్ని గుర్తించి వారికి నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆయన అన్నారు.

ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ మహిళల గౌరవం మరియు సమానత్వం ప్రతి సంస్థలో అమలు కావాల్సిన ప్రధాన విలువలని పేర్కొన్నారు. విద్యాసంస్థలు మహిళల భద్రత, హక్కులు మరియు సమాన అవకాశాల పరిరక్షణలో ముందుండాలని ఆయన అన్నారు. మహిళల పాత్ర కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో అత్యంత ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి మహిళలపై ఉన్న ప్రతికూల దృక్పథాన్ని తొలగించే సందేశాన్ని అందించారు. బాలికలు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు మరియు నాటికలు మహిళల సాధికారత, సమాన హక్కులు మరియు సమాజంలో మహిళల గౌరవాన్ని ప్రతిబింబించే విధంగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పరికిపాండ్ల శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించగా నిర్వాహక కమిటీ సభ్యులుగా డాక్టర్ కుసుమ్, డాక్టర్ ప్రమా చటర్జీ, డాక్టర్ దివ్య కె., డాక్టర్ పి. ఎస్. లత కల్యాంపూడి, జె. సుమలత పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయం చేసి విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శరత్చంద్ర బాబు, విశ్వవిద్యాలయానికి చెందిన విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ విద్యకు మార్గదర్శి సావిత్రీబాయి ఫూలే

**- దేవరాపల్లిలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం**



**దేవరాపల్లి, మర్చి10, (మనసులో మాట) :** స్త్రీల విద్యాభివృద్ధికి, హక్కుల కోసం కృషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి, మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ స్త్రీకి విద్య పాపం కాదు, అవసరమని గుర్తించి కులాలకు, మతాలకు లింగ భేదాలకు అతీతంగా పాఠశాలలు స్థాపించి విద్య వ్యాప్తికి కృషి చేశారన్నారు. అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఆదర్శ పురుషుల్లో మహాత్మా పూలే, ఆదర్శ స్త్రీలలో సావిత్రిబాయి పూలే ముందు వరుసలో ఉన్నారన్నారు. అనంతరం ఆమె సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మెలుగు అప్పారావు, కాటపల్లి శ్రీను, ఉల్లి మహేష్, కాటపల్లి అప్పారావు (ఐకేపీ), కాటపల్లి సన్యాసిరావు, పోటేల చంటి, సబ్బవరపు అర్జున్, రంధి సన్యాసిరావు,కంకడాల సన్నిబాబు, కాటపల్లి రవి, సబ్బవరపు కొండలరావు, కాటపల్లి చిన్నారావు,కాటపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఇసుక రీచ్ కమిటీ సమావేశం

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు)మనసులో మాట మర్చి 10:** జిల్లాలో నిర్మాణ పనులు వేగవంతం చేయడం, ఇసుక లభ్యతను క్రమబద్ధీకరించడంపై సంబంధిత మైన్స్, సీలేరు పవర్ హౌస్, జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన ఈరోజు ' అనకాపల్లి కలెక్టర్స్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా స్థాయి సాండ్ కమిటీ' (ఐూాజ) సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో పోలవరం, అల్లూరి ,జిల్లాలో కొనసాగుతున్న వివిధ సివిల్ పనులకు సంబంధించి పలు కీలక ఉత్తర్వులు జారీ చేశారు.

పద్మావతి ఇంజనీరింగ్ డిజైన్ అండ్ సొల్యూషన్స్ వారికి అప్పగించిన సివిల్ వర్క్స్ పనుల నిమిత్తం కమిటీ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా అప్పర్ మరియు లోయర్ సీలేర్ రెండింటికి కలిపి మొత్తం 115 మెగా యూనిట్ల నిర్మాణ పనులను చేపట్టేందుకు 10 వేల టన్నుల ఇసుక వినియోగించుకునేందుకుగాను కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

గుమ్మ కొత్తగూడెం నుండి ఇసుక సేకరణ ఈ భారీ నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను గుమ్మ కొత్తగూడెం ప్రాంతం నుండి సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇసుక తరలింపులో ఎటువంటి జాప్యం జరగకుండా, నిబంధనలకు లోబడి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

నిర్మాణ గడువు నాణ్యత తో కూడిన నిర్మాణ పనులను

నిర్ణీత గడువులోగా ూూ +జుచీజూ కు సంబంధించిన 115 మెగా యూనిట్ల సామర్థ్యం గల 2 యూనిట్లు నిర్మాణంనకు పనులను పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక సేకరణ మరియు రవాణాపై నిరంతర నిఘా ఉంచాలని మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.

పాడేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ వృత్తి విద్యా పాఠశాలల్లో 7-9 తరగతుల 3వేల రెండు వందల మంది విద్యార్థులకు కెరీర్ విద్య కార్యక్రమం అమలు కోసం, అరకు నియోజకవర్గంలోని ప్రభుత్వ వృత్తి విద్యా పాఠశాలల్లో 7-9 తరగతుల 3 వేల 2 వందల మంది విద్యార్థులకు కెరీర్ విద్య కార్యక్రమం అమలు కోసం ఆర్థిక ప్రతిపాదనలు చేర్చించి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమాని శ్రీ పూజ, చింతూరు ఇన్చార్జి పీవో శుభం నొక్వాల్, ఇంచార్జ్ డిఆర్వో పి.అంబేద్కర్, ఏడి మైన్స్ జి. కృష్ణ మూర్తి, జిల్లా భూగర్భ మరియు గనుల శాఖ అధికారి ఎమ్.ఆనంద్ , గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికే పరిమళ, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వి.జయరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ బి ఎస్ నంద్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ టి. ఇంజనీర్ కొండయ్య పడాల్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజు , ఆర్ డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.బి.వి. నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కె, రామకృష్ణారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్. వి.రమణారావు,



## శ్రీ శ్రీ శ్రీ పోలిపల్లి పైడిపల్లి అమ్మవారు 145 వ జాతర మహోత్సవం

**విజయనగరం (మనసులోమాట జిల్లా ప్రతినిధి)మార్చ్ 10:** నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం, పోలిపల్లి గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి 145 వ వార్షికోత్సవ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు నెల్లిమర్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బడ్డు కొండ అప్పలనాయుడు సతీమణి పద్మావతి రెండవ కుమారుడు నెల్లిమర్ల నియోజకవర్గం వైస్సార్ సీపియువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, కోడలు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మలి మంగళవారం ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ, స్థానిక ముఖ్య నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించి, పట్టు వస్త్రంలను సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామ మాల దీక్ష కు సిద్ధంకండి



**విజయనగరం (మనసులోమాట జిల్లాప్రతినిధి )మార్చ్ 10:** శ్రీరామ మాల దీక్ష ను హిందూ భక్తులంతా ఆచరించాలని పూజ శ్రీ అతిథి మహారాజ్ పిలుపునిచ్చారు. పూలబాగ్ లో ఉన్న బాలక్ రామ్ మందిరంలో ఆలయ ధర్మకర్త కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అతిథి మహారాజ్ మాట్లాడుతూ ఈనెల 19న ఉగాది రోజున దేశవ్యాప్తంగా శ్రీరామ మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలియజేశారు. హిందూ సనాతన ధర్మం ఫరిడవిల్లేలా చేపడుతున్న ఈ దీక్ష కు సమర్థ రామదాసు మఠం నుంచి శ్రీరాముని మాలలు ప్రతి ఒక్కరికి అందించబడతాయని, ఏప్రిల్ 9న ఈ మాల దీక్ష విరమణ జరుగుతుందని తెలిపారు. శ్రీరామ మాల దీక్ష విరమణకు అయోధ్యకు, భద్రాచలం కు వెళ్లేవారు ముందుగా తెలియజేసినట్లయితే తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, విజయనగరం జిల్లాకు సంబంధించి రామతీర్థంలో మాల దీక్ష విరమణ చేయవచ్చని తెలిపారు. హిందూ ధర్మ రక్షణ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శ్రీరామ మాలధారణ కార్యక్రమంలో హిందూ భక్తులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లాకు సంబంధించి కుసుమంచి సుబ్బారావు 9346 111 59, తణుకు జోగిరాజు 8 9 7 7 7 6 7 7 89, పువ్వాడ శ్రీహరి 80 199 55 995 నంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎనమంద్ర సుబ్రహ్మణ్య శర్మ, విజయానంద సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ సభ్యత్వమంటే

## నమ్మకం, ధైర్యం, బరోసా

**- జనసేన నాయకురాలు డాక్టర్ అవనాపు భావన**




విజయనగరం (మనసులోమాట జిల్లాప్రతినిధి )మార్చ్ 10::జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకుని ఉద్యమిగా సమాజంలోని సమస్యలపై పోరాటానికి సిద్దమవుతున్న యువతకు చక్కటి భవిష్యత్ ఉంటుందని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. విజయనగరం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 43వ డివిజన్ లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ అవనాపు భావన దంపతులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఉద్యమిలు చేరేందుకు యువత, ముఖ్యంగా మహిళలు ఆశక్తి చూపడం శుభ పరిణామమని అన్నారు. జనసేన పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ అన్నారు. జనసేన పార్టీ పురుషులతో సమానంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తుందని, రానున్న కమిటీల్లో గాని, స్థానిక సంస్థల్లో గాని మహిళలకు మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసే వారే జనసేన ఉద్యమిలని అన్నారు. డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వమంటే నమ్మకం.. ధైర్యం.. బరోసా అన్నారు. విలువలతో కూడిన నాయకత్వం జనసేన పార్టీ సొంతమని ఉద్ఘాటించారు. ఉద్యమి ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక జనసేన నాయకులతో కలిసి, ఇంటింటికీ వెళ్లి ఉద్యమి యొక్క విధి విధానాలు, సభ్యత్వం తీసుకోవడం వలన కలిగే లాభాలను విక్రమ్, భావన దంపతులు వివరించారు. కార్యక్రమంలో 43వ డివిజన్ నాయకులు రాయన సత్యవతి, రాయన అప్పలనాయుడు, పి. వి.రమణ మూర్తి, ఎ. ముకేశ్, పి.రవి కుమార్, పి.హరిణి, స్వర్ణ, శ్రీధర్, టి.అప్పలనాయుడు, , ఎల్.అనూష, ఎల్.నాగమణి, మంగ, సావిత్రి, పూర్ణిమ, శ్రీదేవి మరియు సాథక్ లు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ వరప్రసాద్

దేవరాపల్లి, మార్చి 10, (మనసులో మాట) : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవోగా ఎస్. కిరణ్ వరప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ఎంపీడీవో ఎం.వి.సువర్ణరాజు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గా పదోన్నతపై వెళ్లినట్లు తెలిపారు. ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ వరప్రసాద్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. ఇదే కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపడుతూ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టడంతో కిరణ్ వరప్రసాద్ కు వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## సామాజిక తనిఖీలు పై సమీక్ష



దేవరాపల్లి, మార్చి10, (మనసులో మాట) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించి 2024-25 కు సంబంధించి సామాజిక తనిఖీల పై మంగళవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. కిరణ్ వరప్రసాద్ మాట్లాడుతూ.. ఈ ఏడాదికి సంబంధించి అన్ని పనుల నివేదికలు ఈ సామాజిక తనిఖీల్లో రికార్డులు సమర్పించాలని, ఆడిట్ సిబ్బందికి విధిగా సహకరించి, ఆడిట్ ను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి దాస్, డిఆర్పి అశోక్, క్లస్టర్ ఏపీడి. శ్రీనివాసరావు, ఏపీవో ఎస్. రుక్మిణిదేవి, పిఆర్ జె. సుమతి, ఈసీ వెంకటేష్, హౌసింగ్ ఏఈ తేజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ



**నాతవరం, మార్చి 11,( మనసులో మాట)..** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల జీవితంలో పదో తరగతి ఒక ముఖ్యమైన మలుపు అని తెలిపారు. ఈ దశలో క్రమశిక్షణతో చదువుకుంటూ సమయపాలన పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని, ఆత్మవిశ్వాసంతో రాస్తే తప్పకుండా ఉత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు.

అలాగే మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్య ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల జనసేన అధ్యక్షుడు వెలగల వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు సూరిశేఖర్, నాతవరం నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, బొడ్డు పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అడ్డురోడ్డు జంక్షన్లో హనుమాన్ తిరువీధి ఊరేగింపు

### జై శ్రీరామ్ నినాదాలుతో హోరెత్తిన పురవీధులు - ఆంజనేయ స్వామి ఆలయంవద్ద సామూహిక సింధూర పూజలు



**ఎస్. రాయవరం, మార్చి 10, (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డుజంక్షన్ లోని అభయాంజనేయస్వామి 30 వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో ఆంజనేయ స్వామి శోభాయాత్ర నిర్వహించారు. తిమ్మాపురం, పెద్దగుమ్మూలూరు ప్రధాన రహదారుల్లో వందలాదిమందిభక్తులు జైశ్రీరామ్ నినాదాలుతో ఈ యాత్ర కన్నులపండువుగా నిర్వహించారు. శోభాయాత్ర తో గ్రామంలో పూర్తిగా అధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మంగళవారం తెల్లవారుజాము నుండి సమీప గ్రామాలుకు చెందిన భక్తులుపెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద మహిళలుచే సామూహిక సింధూర పూజలు, తమలపాకులుపూజలు తో పాటు హోమం నిర్వహించారు. అనంతరం వేలాదిమందికి అన్న సమారాధన చేపట్టారు.. ఈ కార్యక్రమం లోభాగంగా ప్రధర్శించించిన సాంఘిక నాటకం పలువురును ఆకట్టుకుంది. వివిధ గ్రామాల నుండి వచ్చినకోలాటబృందాలు కోలాటంప్రదర్శించారు. అనంతరం ఆలయం వద్ద సామూహిక హనుమాన్ ఛాలిసా పారాయణం నిర్వహించారు. పలువురుస్వామివారిని దర్శించుకుని పూజలునిర్వహించారు. స్థానికవర్తకులు అధ్వర్యంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరంలో పరిశుభ్రత కార్యక్రమాలు..



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మనసులో మాట మార్చి 10: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్× ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం రెండవ రోజు కార్యక్రమాలు మంగళవారం గ్రామంలో ఉత్సాహంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టి చెత్తను తొలగించారు. అలాగే వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్వహణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను వేర్వేరుగా వర్గీకరించి నిర్వహించాలని వాలంటీర్లు సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించేందుకు అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కూడా పాల్గొని వాలంటీర్లకు సహకరించారు.

ఈ కార్యక్రమాలకు ఎన్ఎస్ఎస్ యూనిట్× ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి. జనకిరావు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు జి. దామోదరరావు , జి. గౌరీశంకర్ (ఎన్ఎస్ఎస్ యూనిట్×× ప్రోగ్రామ్ ఆఫీసర్), ప్రసాద్ నాయుడు, మూర్తి , మణికుమార్ పాల్గొని వాలంటీర్లను ప్రోత్సహించారు.

ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా గ్రామంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మంచి అవగాహన పెరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

## గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు

**విజయనగరం మార్చ్ 10 ( మనసులో మాట)..** ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు మంగళవారం నగరం లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా సుఖీభవ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పిఎస్వి రామారావు మాట్లాడుతూ గడిచిన 20 సంవత్సరాలుగా విజయనగర ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించమని, ప్రస్తుతం నూతన సుఖీభవ ద్వారా నెంబర్ ఆఫ్ డాక్టర్స్ తో సేవలు అందించేందుకు ముందుకు వచ్చామని అన్నారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్ కుమార్ పాత్ర మాట్లాడుతూ చాతి నొప్పి, చెమటలు పట్టడం, ఎడమ వైపు భుజం నొప్పి రావడం అంటే లక్షణాలు ఉంటే గోల్డెన్ అవర్లో గంటలోపు అత్యవసర వైద్య సేవలు పంపిస్తే హార్ట్ ఎటాక్ నుంచి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. జ్వరం ఐదు రోజులు మించి ఉంటే తప్పకుండా జనరల్ ఫిజీషియన్ సలహాలు తీసుకొని ప్రాథమిక పరీక్షలు చేసినట్లయితే ప్రమాదకరమైన విష జ్వరాలనుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని జనరల్ మెడిసిన్ డాక్టర్ పి.వి శివరాం పేర్కొన్నారు. రాష్ట్ర అనుభవ వైద్యుల సంఘాల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కంబాల బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామీణ వైద్యుల గుర్తింపుపై కమిటీ వేయడం అభినందనీయమన్నారు. ప్రతి గ్రామీణ వైద్యులు పరిధిలో దాటి వైద్యం చేయవద్దని, ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ రెడ్డి శంకర్రావు ప్లాస్టిక్ అండ్ కాస్మోటిక్ సర్జన్ ముద్దాడ శ్రావణి, న్యూరాలజిస్ట్ డాక్టర్ జే. శ్రీకాంత్ పలు వ్యాధులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫెడరేషన్ సహాయ కార్యదర్శి బి నాగేశ్వరరావు (కోనసీమ) జోనల్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి జోనల్ ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోట్ల పైడిరాజు కర్రి సత్యనారాయణ కోశాధికారి గుప్తా జోనల్ ఉపాధ్యక్షులు అల్లాడ త్రినాధరావు, మక్కువ రమణ భవాని ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం చేయలేని పీజీఆర్ఎస్ ఎందుకు కలెక్టర్ గారికి సూటి ప్రశ్న



**వి మాడుగుల మార్చి 10 (మనసులో మాట)..** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాయాన అమరావతిలో జరిగిన అనకాపల్లి జిల్లా అభివృద్ధి సమిక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్కు స్పష్టంగా తెలియ జేసిన. అయిన 1 శాతం సమస్యలకు అయిన పరిష్కారం చూపించని పీజీఆర్ఎస్ లు ఎందుకు, నిర్వ హిస్తున్నారో జిల్లా కలెక్టర్ చెక్ చేసు కోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు, మంగళవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు, రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వానికి ఐ.వి.ఆర్.ఎస్ తదితర మార్గాల ద్వారా ఫిర్యాదులు అందు తున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చి. పి జి ఆర్ ఎస్ ద్వారా సమర్పించిన అర్జీలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అనేక మంది ప్రజానీకం కలెక్టర్కు ఫిర్యాదు చేసినా ఫలితం లేక పోతోందని తెలిపారు గత ప్రభుత్వం హయంలో రైతులకు జరిగిన అన్యాయాలను సరి దిద్దుతామని, మిగతా రెవెన్యూ సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రెవెన్యూ మంత్రి పదే పదే చెప్తున్నందున ప్రతి సోమవారం అనకాపల్లి జిల్లా పీజీఆర్ఎస్ రైతులు పెద్ద సంఖ్యలో అర్జీలను పిజిఆర్ఎస్ లో సమర్పిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ వారం వారం పిజిఆర్ఎస్ లో సమస్యలు పరిష్కారానికి పాటు పడు తున్నట్లు ప్రకటనలు ఇవ్వడం, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయాలని అర్జీలు పునరావృతం కారాదని, పేర్కొంటూ వారం వారం సూచనలు ఇవ్వడంతో రైతులు పీజిఆర్ఎస్ పై పూర్తిగా నమ్మకంతో ప్రతి వారం పెద్ద సంఖ్యలో కలెక్టర్ ను సందర్శించు కుంటున్నారని తెలిపారు. సమస్యల సత్వర పరిష్కారానికి కొత్తగా ఏర్పాటైన రివ్యూ క్లినిక్లు హాస్యాస్పదంగా తయారయ్యాయని తెలిపారు. తాసిల్దార్లు ఈ క్లినిక్ లకు హాజరై అక్కడి కక్కడే నిర్ణయాలు తీసుకుంటారని మొదట్లో చెప్పారని అన్నారు కానీ తాసిల్దార్లు ఈ క్లినిక్ లకు హాజరు కావడం లేదన్నారు. ఇద్దరు ఒక్కరు డిప్యూటీ తాసిల్దారులను హాజర పరిచి , పరిశీలించండి అంటూ వారి చేతికి రెవెన్యూ అధికారులు అర్జీలను ఇచ్చేస్తున్నారని తెలిపారు వారు వాటిని తీసుకుని తాసిల్దారులను కలవండని రైతులకు చెప్పిపంపే స్తున్నారని అన్నారు.. సోమవారం పీజీఆర్ఎస్ జరిగితే మంగళవారం తాసిల్దార్ లు క్షేత్ర పర్యటనకు వెళ్లి దరఖాస్తు దారులతో క్షేత్రస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం కను గొనాలని. కానీ తాసిల్దార్లు మండల కేంద్రాలకు పక్కనే ఉన్న ఒకటి అర గ్రామాలను సందర్శించి కలెక్టర్ తో కాన్ఫరెన్స్ ఉన్నందున తర్వాత కలియండి అని చెప్పి రైతులను పంపే స్తున్నారు. ఆర్డీవోకు, జేసీ కలెక్టర్లకు మాత్రం నివేది కలు టెన్షన్ గా పంపిస్తున్నారని తెలిపారు. ఏవో కొర్రిలు వేసి రైతులను అగచాట్లకు గురిచేస్తున్నారని తెలిపారు. ముడుపులు చెల్లించిన వారికి మాత్రమే పనులు చేసి పెడుతున్నారని అన్నారు. రెవిన్యూ క్లినికల్ లో వచ్చిన అర్జీలకు సైతం మూడు నెలలు నాలుగు నెలల సమయం గడువుగా ప్రకటించడం మరింత దారుణ మన్నారు అంశాల వారీగా వచ్చిన అర్జీలు ఎన్ని? వాటిలో ఎన్ని పరిష్కారం అవుతున్నాయి? ఎందుకు కొన్ని పరిష్కారం కాకుండా ఉండి పోతున్నాయి?? వాటి పై వచ్చిన కోర్రిలు వాస్తవ మైనా అని పరిశీలించే నాధుడే కలెక్టరేట్లో లేక పోవడం వల్ల ఈ కార్యక్రమం నానాటికి ప్రాధాన్యం కోల్పోతోంది తెలిపారు. కార్యక్రమాల్ని పెట్టామంటే పెట్టారె తప్ప రాష్ట్ర స్థాయిలో సరైన అజమాషి లేక పోవడం పెద్ద లోపంగా మారిందన్నారు కొంతమంది తాసిల్దారులు డబ్బులు ఇస్తేనే గాని పనులు చేయడం లేదనే భావనతో తాసిల్దార్ కార్యాలయాల్లో సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఇప్పటికే వెళ్లడం మానుకు న్నారని తెలిపారు కలెక్టరేట్లో జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమాల్లో తమ పనులు జరగక పోతే రైతులు అక్కడకు కూడా వెళ్లడం మానుకుంటారని తెలిపారు భూ సమస్యలపై ఎవరెన్నిసార్లు అర్జీలు అంద జేసినప్పటికీ రెవెన్యూ సిబ్బంది మాత్రం సరైన సమాధానం చెప్పకుండా దాట వేసే పద్ధతిలో వ్యవహరించడం విమర్శకు గురవుతోందని అన్నారు. తమ భూములు 22ఏ లో తప్పుగా నమోదయ్యాయని ప్రజలు ఇచ్చిన వినతుల జోలికి రెవెన్యూ అధికారులు వెళ్లడమే లేదన్నారు వెబ్ ల్యాండ్ లో సాంకేతిక సమస్యలు ఇతర కుంటి సాకులు చూపి భూ సమస్యలపై అందిన అర్జీలకు రెవెన్యూ సిబ్బంది పరిష్కారం చూప కుండా తాత్సారం చేస్తున్నారని దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేసి కలెక్టర్ ద్వారా సంబంధిత మండల తాసిల్దార్ల పరిశీలనకు పంపినా వాటి గతి ఏమైందో తెలుసు కొనే అధికారులు లేరని తెలిపారు 22ఎ నిషేధిత భూముల జాబితా లో చేరిన ప్రైవేటు జిరాయితీ భూముల సమస్యపై తాజాగా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను ఈ జిల్లాలో పక్కన పెట్టేశారు. తాసిల్దారులు తమ స్థాయిలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు వారసత్వంగా వచ్చిన భూముల వివరాలు, మ్యుటేషన్ లు, పట్టాదారు పాస్ పుస్తకం లో భూమి విస్తీర్ణం తప్పుగా నమోదు కావడం వాస్తవ భూమి యజమాని పేరుకు బదులు ఇతరుల పేర్లు నమోదు కావడం వంటి చిన్నపాటి సమస్యలకు తాసిల్దారులు పరిష్కారం చూపడం లేదన్నారు,



## పెరిగిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

### - సిపిఎం

వి మాడుగుల మార్చి 10 (మనసులో మాట)మాడుగుల మండలం. శంకరం పంచాయతీ బోడ్డరేవు గ్రామం లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు వాణిజ్య సిలిండర్ పై 115 పెంపును నిరసిస్తూ మంగళవారం బోడ్డరేవు గ్రామం లో ఖాళీ సిలిండర్ పెట్టి పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని నినాదాలు చేస్తూ నిరసన చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి. వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు కె. భవాని. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, ప్రజలు నడ్డి విరిచే విధంగా వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలకు తీవ్ర బారాలు వేసిందని ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ కలిపి చేస్తున్న యుద్ధం వలన ప్రజలపై భారం వేసిందని ఇరాన్ పై యుద్ధం వద్దని అమెరికా పై భారతదేశం ఒత్తిడి తేవాలని వంట గ్యాస్ ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి, చిల్లర వర్తకులు తీవ్ర అబ్బందులు పడతారని తక్షణమే వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ఒకరు కాదు ముగ్గరు పిల్లల కణాలని చంద్రబాబు ప్రచారం చేస్తున్నారని ఒకరిద్దరు పిల్లలతోనే కుటుంబం గడవక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు ఉపేత్తంగా పెరిగాయని కార్మికుల ఉద్యోగులు వేతనాలు మాత్రం పెంచడం లేదని వెంటనే ధరలు తగ్గించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దేవరాపల్లి. మండల. కార్యధర్శి. బి. టి. దోర. కోర్రా. దేవదాసు. బుసరి. మల్లుదోర. కోర్రా. నాగర్జున. మువ్వల. బాలకృష్ణ. బచ్చల. ఈశ్వరావు. దిప్పల. ఈశ్వరావు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవాలకు చీడ పారుడు వ్యాధి టీకాల కార్యక్రమం



**చీడికాడ, మార్చి 10, (మనసులో మాట)..** మండలంలో బైలపూడి సింగవరం గ్రామంలో గొర్రెలు మేకలకు జరుగుతున్న చీడ పారుడు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమశీ మంగళవారం జరిగింది. శ్రీకృష్ణ గొర్రెలు మేకల యువజన సంఘం ప్రెసిడెంట్ చొప్ప శ్రీను టీకాలు ప్రారంభించారు. అనంతరం పశుసంవర్ధక సహాయకులు మోర్తా శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఈ కార్యక్రమం ఈ నెల 13 వ తేదీ వరకు జరుగుతుంది అన్నారు గొర్రెలు మేకలకు జరుగుతున్న చీడ పారుడు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గురించి మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న గొర్రెలు, మేకల పెంపకం దారులకు అవగాహన కల్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోనెలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఊరీకుటి అప్పలకొండ, చొప్ప నారాయణరావు, గొకవాడ నల్లమారి,యు శ్రీను,చప్ప నాగలక్ష్మి,యు ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పర్యవేక్షించిన ఎంపీడీవో



**కోటవురట్ల (మనసులో మాట)** కోటవురట్ల మండలంలో చౌడువాడ, గుట్టువాడ గ్రామాల్లో మంగళవారం పర్యటించిన ఎంపీడీవో చంద్రశేఖర్ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పర్యవేక్షించారు. సర్వేలో ఎటువంటి పొరపాట్లు, తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడం కోసం ప్రభుత్వం ఆర్థిక సామాజిక విద్య ఉద్యోగాల వివరాలను ఈ సర్వే ద్వారా సేకరిస్తున్నట్లు తెలిపారు. ఆధార్,ఈకేవైసీతో డేటా సేకరించి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేస్తారని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలందరూ సర్వేకు సహకరించాలన్నారు.

## అక్షరాంధ్ర కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేద్దాం




దేవరాపల్లి, మార్చి 10, (మనసులో మాట) : అక్షరాంధ్ర కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మండలంలో నిరక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ఎస్. కిరణ్ వరప్రసాద్ సంబంధిత సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేశారు. మండలంలోని మొత్తం 3530 మంది అక్షరాంధ్ర సభ్యులకు ఈ నెల 15న పరీక్ష నిర్వహించనున్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ వర్కర్లు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వర్తించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మీనారాయణ, ఏపీఎం ప్రభాకర్, ఏపీఓ రుక్మిణిదేవి, సీసీలు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం హయాంలోని మోసయ్య పేట కాలవ డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం


**అచ్చుతాపురం మార్చి 10 మనసులో మాట.** అచ్చుతాపురం మండలంలో మోసయ్య పేట పంచాయితీ లో దశాబ్దాలుగా డ్రైనేజీ వ్యవస్థ సమస్యగా ఉంది స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ నాలుగు పర్యాలు మోసయ్యా పేట గ్రామంలో పర్యటించి కాలవ సమస్యకు పరిష్కారిస్తానని హామీ ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం డ్రైనేజీ కు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. కూటమి నియోజకవర్గం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాలుతో మోసయ్యాపేట పంచాయతీలో సుమారు 20 లక్షల రూపాయలు నిధులతో డ్రైనేజీ వ్యవస్థ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోసయ్య పేట ఉప సర్పంచ్ పుర్రె శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కర్రి రమణ, మాజీ సర్పంచ్ చొప్పరమణ , టిడిపి సీనియర్ నాయకులు ఎల్లపు వెంకటరావు, సీరం దాసబాబ్జి,టిడిపి యువ నాయకులు పుర్రె రవిచంద్ర, చొప్ప గోవిందరాజు, ఒడిసిల లోకేష్, మైచర్ల అప్పలరాజు, పుర్రె రాజు, పుర్రె గోపి, మైలపల్లి రాజు, జనసేన యువ నాయకులు సింగంపల్లి సాయి, కుటమి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను ప్రారంభిస్తున్న కర్రీ అప్పారావు.



**అచ్చుతాపురం మార్చి 10 మనసున్న మాట.** ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో ఉపాధి హామీ పనులు మొదలు పెట్టడాన్ని అభినందించారు ఇదే సందర్భంగా గ్రామం జనరల్ బాడీ లో తీర్మానించిన అన్ని పనులకు ఎస్టిమేట్ నేసి పనులు చేపట్టాలని తొలగించిన పేర్లు కూడా పునరుద్ధరణ చేయాలని కోరారు.

## నాతవరంలో రేపు ఉచిత హెచ్‌పీవీ టీకా పంపిణీ ప్రారంభం




**నాతవరం, మార్చి 11,( మనసులో మాట)..** గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హెచ్‌పీవీ (న్యూం) టీకా కార్యక్రమం మార్చి 11 ఉదయం 9.30 గంటలకు నాతవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు పది వేల రూపాయల వరకు ఖర్చయ్యే ఈ విలువైన 'గార్డసిల్-4' వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు నిండని బాలికలకు మాత్రమే ఈ టీకాను ఒకే డోసులో ఎడమ చేతికి ఇస్తారు. రాబోయే మూడు నెలల పాటు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ పంపిణీ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.
టీకా వేయించుకునే బాలికలు ఖాళీ కడుపుతో రాకూడదని, తప్పనిసరిగా అల్పాహారం తీసుకున్న తర్వాతే రావాలని వైద్యశాఖ సూచించింది. ఆధార్ లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఆభా) ద్వారా వివరాలను నమోదు చేసి, తల్లిదండ్రుల అనుమతితోనే ఈ టీకాను అందిస్తారు. ఇంజెక్షన్ వేసిన తర్వాత ప్రతి బాలికను 30 నిమిషాల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతారు. టీకా వేసిన చోట స్వల్ప నొప్పి లేదా జ్వరం వంటి సాధారణ లక్షణాలు ఉండవచ్చని, దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. గర్భిణీలు, తీవ్ర అనారోగ్యం లేదా అలెర్జీలు ఉన్నవారు ఈ టీకాకు అర్హులు కారు. ఈ సువర్ణ అవకాశాన్ని అర్హులైన బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు , అధికారులు పిలుపునిచ్చారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ నూకాలమ్మ అమ్మవారి
# ఆలయ పునఃప్రతిష్ట, కలశ స్థాపన మహోత్సవాలు



**నర్సీపట్నం, మార్చి 10 (మనసులో మాట)..** నర్సీపట్నంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయ పునఃప్రతిష్ట మరియు కలశ స్థాపన మహోత్సవాలు మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మార్చి 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి గౌరవ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి పూర్తి పర్యవేక్షణ, సహకారంతో అత్యంత శోభాయమానంగా సాగుతున్నాయి. మొదటి రోజు ఉదయం 9 గంటల నుండి యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, అఖండ దీపారాధన తదితర విశేష కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి కౌన్సిలర్ శ్రీమతి పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పెదపర్తికి చెందిన యాగ బ్రహ్మ, శైవాగమ కిషోర్, ఆగమ భాస్కర యాగకేసరి బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తి, శివాచార్య బృందం ఆధ్వర్యంలో ఈ మూడు రోజుల దీక్షా కార్యక్రమాలు జరుగుతున్నాయి.
ఉదయం జరిగిన పూజా కార్యక్రమాల అనంతరం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ విశేషాలను వివరించారు. నర్సీపట్నం ప్రజలందరి ఇలవేల్పు అయిన నూకాలమ్మ వారి ఆలయ నిర్మాణాన్ని ఆరు సంవత్సరాల క్రితమే ప్రారంభించామని, అప్పట్లో తాను పది లక్షల రూపాయలు డిపాజిట్ చేయగా ప్రభుత్వం 40 లక్షలు మంజూరు చేసిందని, మొత్తం 50 లక్షలతో పనులు మొదలుపెట్టామని తెలిపారు. అయితే గత ప్రభుత్వం ఆలయ నిర్మాణాన్ని అశాస్త్రీయంగా, ఇష్టానుసారంగా సగం చేసి వదిలేసిందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో గుడి నిర్మాణం ఆగిపోయిందని చెప్పి సీఎంఆర్ షాపింగ్ మాల్ వారి వద్ద నుంచి పది లక్షల రూపాయలు తీసుకున్నారని, కానీ ఆ డబ్బులు ఆలయ అకౌంట్‌లో జమ చేయకుండా పక్కదారి పట్టించారని ఆరోపించారు. అమ్మవారి సొమ్ము తిన్నవారు బాగుపడరని ఆయన హెచ్చరించారు. తిరిగి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేవాదాయ శాఖ మంత్రిగారితో మాట్లాడి మరో 10 లక్షలు డిపాజిట్ చేసి 40 లక్షలు నిధులు తెచ్చామని స్పష్టం చేశారు. అలాగే ఆలయంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి అదనంగా మరో 25 లక్షల రూపాయలు అవసరమవుతాయని, అందుకోసం ఐదు లక్షలు మళ్లీ డిపాజిట్ చేస్తున్నామని వెల్లడించారు. పది కాలాల పాటు నిలిచిపోయేలా శాస్త్రోక్తంగా అమ్మవారి ప్రతిష్టా కార్యక్రమాలు జరిపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.
ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 9.14 నిమిషాలకు యంత్ర విగ్రహ ప్రతిష్టలు, శిఖరం నుండి బూరెలు పోయుట, అన్నదానం తదితర కార్యక్రమాలు జరగనున్నాయని అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం 5 గంటలకు నర్సీపట్నంలోని మొత్తం 20 వార్డుల నుంచి పెద్ద ఎత్తున మహిళలు పసుపు నీళ్లు, బిందెలతో తరలివచ్చి అమ్మవారికి అభిషేకం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మార్చి 12 నుంచి 18వ తేదీ వరకు కొత్త అమావాస్య జాతర మహోత్సవాలు జరుగుతాయని, ఏప్రిల్ 1వ తేదీన మర్రిడమ్మ పండుగను కూడా ఎంతో వైభవంగా నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఈ మూడు రోజుల పాటు జరిగే అమ్మవారి పునఃప్రతిష్టా మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొరకు శ్రీనివాస్, టిడిపి కౌన్సిలర్లు ముఖ్య నేతలు, భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాకర వలసలో త్రాగునీరు, సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలి

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమ్మిడి సింహాచలం...



**డుంబ్రిగుడ, మార్చి 10, (మనసులో మాట):** మండలంలోని లై గండా పంచాయితీ జాకర వలస గ్రామంలో త్రాగునీరు, సిసి రోడ్డు సౌకర్యం తక్షణమే కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె సింహాచలం డిమాండ్ చేశారు. మంగళవారం ఆ గ్రామంలో ఆయన సందర్శించి గ్రామాన్ని పరిశీలించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీటి సౌకర్యం లేక గడ్డవాగుల నుంచి తాగునీటి సేకరిస్తూ పలు రోగుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం కావడంతో త్రాగునీటి కోసం మరింత తీవ్రమైన ఇబ్బందులు పడే అవకాశం ఉందని, ఈ విషయంపై అధికారులు దృష్టి పెట్టి తక్షణమే తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో సిసి రోడ్డు నిర్మించకపోవడం వల్ల వర్షాకాలంలో బురదమయంగా మారి గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని చెప్పారు. దీనిపై కూడా మండల అధికారులు దృష్టి పెట్టి గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారులు పవన్ కుమార్ కోసం గాలింపు చర్యలు



**దేవరాపల్లి, మార్చి 10, (మనసులో మాట) :** ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అనంతరం కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు వీరవల్లి పవన్‌కుమార్(19) కోసం ఎక్సైజ్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. విజయనగరం జిల్లా కొత్తవలస ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మంగళవారం నిందితుడి స్వగ్రామమైన దేవరాపల్లి గ్రామంలోని రెల్లి వీధి సమీపంలోని చిన్నంనాయుడు కాలనీతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. విజయనగరం జిల్లా ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న నేపథ్యంలో అధికారులు గాలింపును ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ నరసింహరాజు మాట్లాడుతూ.. నిందితుడి ఆచూకీ తెలిసిన వారు సమీప సచివాలయ సిబ్బంది, పోలీసులకు, కొత్తవలస ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారులకు 9440902369 నంబరుకు సమాచారం అందించాలని కోరారు.

## నర్సీపట్నంలో ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# భారీగా సభ్యత్వాలు

### నర్సీపట్నం నియోజకవర్గ ట్రస్ట్ ఇంచార్జ్ గంటా సూరిబాబు - రాజేష్ బాబుపై పూలవర్షంతో స్వాగతం పలికిన స్థానికులు



అనకాపల్లి రూరల్, మార్చ్ 10 (మనసులో మాట): ఉత్తరాంధ్రలో పేరుందిన, ప్రముఖ సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ (ఎం.వి.ఆర్) ఆధ్వర్యంలో నర్సీపట్నంలో ట్రస్ట్ సభ్యత్వం కోసం ప్రజలు. మంగళవారం ఎంవిఆర్ తనయుడు రాజేష్ బాబు నర్సీపట్నం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు స్వాగతం పలికి, పూలవర్షం కురిపించారు.
అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులైన నియోజకవర్గ వాసులు భారీగా ట్రస్ట్‌లో సభ్యులుగా చేరారు. నర్సీపట్నం నియోజకవర్గంలో శారదనగర్ లో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి రాష్ట్రంలో పేరొందిన సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు, ట్రస్ట్ ప్రతినిధి ముత్యాల రాజేష్ బాబుకు నర్సీపట్నం ప్రజలు ఎక్కడికి అక్కడే నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రజలను ఉద్దేశించి రాజేష్ బాబు మాట్లాడుతూ ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న అనేక రకాల సేవా కార్యక్రమాలు ఎంతో ప్రభావితంచేశాయన్నారు. జిల్లా వాసుల శ్రేయస్సు కోసం ట్రస్ట్ చేపట్టిన సేవా కార్యక్రమాలతో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, విద్యా ప్రోత్సాహంతో వేల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరిందన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయమైన మన ప్రాంతంలో నూతన ఆలయాలు నిర్మాణం, ఉత్సవాలు, జాతరలు, పండుగలు ఇలా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి కోట్లాది రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్టు ఆయన గుర్తు చేశారు. అలాగే ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు అత్యవసర సమయంలో ఆర్థిక సాయం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చులకు సహాయం చేయడంతో వందలాది జీవిత కుటుంబాలలో వెలుగును నింపామన్నారు. పట్టణాలు, గ్రామాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, తీర్థయాత్రలకు భక్తుల కోసం బస్సుల సౌకర్యం కల్పించి ఆయా దేవస్థానాలు ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించే అవకాశం పేదలకు కల్పించమన్నారు.పండుగల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు విరవిగా నిర్వహించడం, యువతకు ప్రోత్సాహకంగా క్రీడా మరియు సామాజిక కార్యక్రమాలకు సహకారం,విపత్తుల సమయంలో బాధితులకు అండగా సహాయక చర్యలు వంటి కార్య క్రమాలను చేపట్టడం వలన మేమంతా ఎంతో ప్రేరణపొందామన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై తమంతట తాముగా ట్రస్టులో ఆనందంగా ఉందన్నారు. ఎంవిఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మేమంతా కట్టుబడి పనిచేస్తామని నర్సీపట్నం వాసులు రాజేష్ బాబుతో ముచ్చటించారు. ట్రస్ట్ సభ్యులుగా చేరే అవకాశం కల్పించినందుకు రాజేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ట్రస్ట్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తాము అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడతపల్లి జానకిరామ్, పెట్ల రవణమ్మ, రావి లత, గంట ఈశ్వరరావు, సిరిగిరిశెట్టి నానాజీ, మూర్తి, అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గైపూరి రాజు, చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ కడిమి వెంకట్ లతోపాటు స్థానికులు, ఎం వి ఆర్ అభిమానులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## బోడ కొండమ్మ శాంభరి దేవి
# ఉత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

**గూడెం /సీలేరు మార్చి 10(మనసు లో మాట)..** అల్లూరి జిల్లా గూడెం గూడెం కొత్తవీధి మండలం భక్తుల ఆరాధ్య దైవమైన గూడెం కాలనీ బోడ కొండమ్మ శాంభరి దేవి ఉత్సవాలను ఈనెల 15 నుండి 17 వరకు ఘనంగా నిర్వహిస్తామని ఉత్సవ నిర్వహకులు పసుపులేటి వినాయకరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయం వద్ద గ్రామ పెద్దలు మహిళల సమక్షంలో ఉత్సవ గోడ పత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో సాంస్కృతి కార్యక్రమాలతో పాటు భజన, కోలాటం,దింసా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ప్రతి ఏటలాగే అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఉత్సవం చివరి రోజున పసుపులేటి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కలి కామేశ్వరరావు,దొండ కాళేశ్వరరావు పసుపులేటి రామకృష్ణ,కొర్ర మల్లేశ్వరరావు,పసుపులేటి రామ్మూర్తి,పసుపులేటి సూర్యనారాయణ,కొక్కుల విశ్వనాథం,సేవ ప్రేమ్ కుమార్,కొక్కుల మహేష్, పసుపులేటి చైతన్య వర్మ,మడపల గోపాలకృష్ణ,మహిళలు మరియు పసుపులేటి కిషోర్ చంద్ర, కొక్కుల లావణ్య గీత, కుమారి, పసుపులేటి పెద్దమ్మ, కంట భవాని, సేవా అమ్మాజీ, పసుపులేటి దేవుడమ్మ జి కే వీరి 2 ఎంపిటీసీ రాజులమ్మ పేర్లను కూడా కలిపి రాయగలరు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి ప్రభుత్వ బడులు మూల స్తంభాలు




**డుంబ్రిగుడ, మార్చి 10, (మనసులో మాట):** దేశ అభివృద్ధికి ప్రభుత్వ బడులు మూల స్తంభాలు లాంటివని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రఘునాథ్ ఎస్ కన్నయ్య చెప్పారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని లక్క వారపు సంతలో ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం.. ప్రభుత్వ బడులను కాపాడుకుందాం అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదువుకున్న అనేకమంది ఐఏఎస్ ,ఐపీఎస్ గ్రూప్ 1, గ్రూప్ 2 వంటి ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం అనేకమంది విద్యార్థులు మధ్యలో బడులు మానేసి బాల్య వివాహాలు చేసుకుంటున్నారని అటువంటి జోలికి వెళ్లకుండా బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు. విద్యార్థులు గంజాయి డ్రగ్స్ వంటి వ్యసనాలకు వెళ్లకుండా బాగా చదువుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ బాలకృష్ణ కె రాజారావు, కోశాధికారి దుక్కు, ఎంటిఎస్ విభాగ నాయకులు ఏం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ పై అవగాహన



**డుంబ్రిగుడ, మార్చి 10, (మనసులో మాట):** స్థానిక మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా! లేదా అనే దానిపై ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ పై ఏ విధంగా స్పందించాలనే దానిపై మంగళవారం కొల్లాపూటు, కోర్రాయి పంచాయితీలో గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ త్రివేణి మాట్లాడుతూ రెవెన్యూ శాఖతోపాటు మండల స్థాయి అధికారులు రికార్డు ఆఫ్ రైట్, సర్వే నివేదికలు, పబ్లిక్ గ్రీవెన్స్, సివిల్ సప్లయ్, పెన్షన్, అంగన్వాడీ టేక్ హోమ్ రేషన్ వంటి పథకాలు అందుతున్నాయా లేదా అందినప్పుడు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా! మీకు అవి అందినప్పుడు అధికారులు ప్రవర్తన ఏ విధంగా ఉన్నది అని వారితో చర్చించి, ప్రభుత్వం నుండి వచ్చిన ఫోన్ కాల్ కి ఎలా రెస్పాండ్ అవ్వాలి అని దానిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, విఆర్ఓ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# గ్లూకోమా వారోత్సవ ర్యాలీ



**డుంబ్రిగుడ, మార్చి 10, (మనసులో మాట):** స్థానిక మండల కేంద్రంలో డుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పి రాంబాబు, అంబిక ఆధ్వర్యంలో గ్లూకోమా వారోత్సవ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి రాంబాబు మాట్లాడుతూ 35దేళ్లు దాటిన ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకుంటూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్ స్వామి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ పసి గువ్వలను స్వేచ్ఛగా ఎగరనివ్వండి

## (ఆటిజం సమస్యపై ప్రత్యేక వ్యాసం) - రచన: ఎం.విజయ భాస్కర్



**విజయనగరం (మనసులోమాట.. జిల్లా ప్రతినిధి )**అక్కడ బాల్యం చిదిమిన పువ్వులా మారింది. ఏమీ ఎరుగని వయసులోనే వాన వస్తే..ముబ్బు మెరిస్తే....ఒక భయం...ఆకాశంలో చుక్కలు చూసిన తెలియని వికారం. సముద్రపు అలలంటే ఎదో అనుకుని..జడుపు...నిప్పుఅంటే ఆడుకునే బొమ్మలా...కాలం నెట్టేస్తున్నా.. ఆది ప్రారబ్ధమనో... లేదా...వారసత్వపు పోకడనో ఆ బాల్యం తుడిమేస్తున్నారు. ఇంతకీ ఈ వింత పోకడల వెనుక..వారి మాటరాని మౌనం వెనుక ఏతుఫాన్లు ఉన్నాయో ఊహించలేరు. ఇది భయం కోసమో..లేదా ఎగతాళికోసమో చెబుతున్నది కాదు.పసి మనసులని స్వేచ్ఛగా ఎగరనివ్వండి. వారి భవితకు సరైన మార్గం చూపండి.అది ఒక తెలియని వింత ధోరణి అని దానికి ఒక థెరఫీ ఉందని గమనించండి. లేదా అది ముమ్మాటికీ తల్లిదండ్రులలేదా వారి ఆలనాపాలనా చూసే వారి నిలువెత్తు నిర్లక్ష్యమని గ్రహించేలోపే ..ఆ పసిగువ్వలను కోల్పోతారు.

ఆటిజం సమస్య ఇటీవలి కాలంలో ఎదుగుతున్న చిన్నారులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. మెదడు పనితీరులో లోపం కారణంగా ప్రధానంగా ఈ ఆటిజం సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇదొక వ్యాధి కాక పోయినప్పటికీ దీని వల్ల చిన్నారులు, వారి తల్లి దండ్రులు పడే మానసిక వేదన అంతా ఇంతా కాదు. ఇటీ వలి కాలంలో మన దేశంలో ఆటిజం కేసులు పెరిగి పోయాయి. మానసిక వైద్యుల వద్దకు ఆటిజం లక్షణాలతో వస్తున్నచిన్నారుల సంఖ్య అధికంగాఉన్నట్లు అధ్యయనాలు చెబు తున్నాయి.తమ చిన్నారులు ఆటిజం సమస్యతో బాధపడుతున్నట్లు చాలా మంది తల్లిదండ్రులు గుర్తుపట్టలేరు. వినికిడి వీరిలో సాధారణంగానే ఉంటుంది. అయితే పిలిచినా పలికే పరిస్థితి ఉండదు. ఆటిజంలో ప్రధానమైన లక్షణం పిలిస్తే పలకపోవటమే. నేరుగా కళ్ళల్లోకి చూడలేరు. ఎదుటివారిని చూస్తూ మాట్లాడలేక పోవటం, ఇతరులతో కలవకుండా ఒంటరిగానే ఉండేందుకు ఇష్టపడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేస్తుండడం, తమకి ఏం కావాలో చెప్పలేకపోవటం, మాటలు కూడా సరిగా రాకపోవడం ,ఎక్కువగా ఏడుస్తుండడం, ఎలాంటి ఫీలింగ్‌ని కూడా ఎక్స్‌ప్రెస్ చేయలేకపోవడం ,దెబ్బలు తగిలినా తెలుసుకోలేకపోవడం. చెవులుగట్టిగా మూసుకోకపోవడం, పిలిచినా పలకకపోవటం వంటి మరికొన్ని లక్షణాలను ఆటిజంతో బాధపడే పిల్లలో కనిపిస్తుంటాయి. వీటిని గుర్తించి ముందునుంచే జాగ్రత్త పడడం మంచిది. మరీ ముఖ్యంగా పిల్లలతో మనం ఎక్కువగా కాలం గడుపుతూ వారితో మాట్లాడుతుంటే ఆటిజం సమస్య నుండి వారిని సులభంగా బయటపడవేయవచ్చు. ఆటిజం సమస్య గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చిన్నారులతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోని చిన్నారుల్లోనే అధికంగా ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఏది ఏమైన ఆటిజం సమస్యను త్వరితగతిన గుర్తించటం ద్వారా ఆటిజం సమస్య నుండి పిల్లలను త్వరితగతిన బయపడేసేందుకు వీలుంటుంది. వైద్యుడి సలహాల మేరకు చికిత్స తీసుకుంటూ మరిన్ని జాగ్రత్తలు పాటిస్తే సమస్య తగ్గుతుంది.బిడ్డ పుట్టినప్పట్నుంచీ ప్రతీరోజూ ఏదో ఓ కొత్త విషయం నేర్చుకుంటారు. పాకడం, నిలబడడం, బోర్లా పడడం ఇలా ప్రతీది

తల్లిదండ్రులకి ముచ్చటే. కానీ, కొంతమందిలో అలాంటి లక్షణాలు కనిపించవు.. అందరి పిల్లల్లా వారు యాక్టివ్‌గా ఉండరు. ఓ మూలన ఉంటారు. బాధపడుతుంటారు. దీనికి కారణం ఆటిజమ్ అయి ఉంటుంది. ఈ వ్యాధి లక్షణాలు ఏడాది లోపు నుంచే కనబడినా నాలుగేళ్ల వరకూ మనం గుర్తించలేం . ఈ సమయంలో వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. అలా కాకుండా ఉండాలంటే చిన్నవయసులోనే చిన్నా రులను కాటేస్తున్న ఈ వ్యాధిని కొన్ని లక్షణాల గుర్తించండి..నేరుగా కళ్ళల్లోకి చూడలేరు. మనల్ని చూస్తూ మాట్లాడ లేరు. ఇతరులతో కలవలేరు.. ఒంటరి గానే ఉండేందుకు ఇష్టపడతారు. తమకి ఏంకావాలో.. వంటివిషయాలను చెప్ప లేరు. మాటలుకూడా సరిగారాకపోవడం. చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేస్తుండడం. ఎక్కువగా

ప్రవర్తనలో చాలా అడ్డంకులు ఉన్నప్పుడు ఇది తరచుగాకనిపిస్తుంది. ఈ రుగ్మత వంశపారంపర్యంగా 2సంవత్సరాల కంటే తక్కువ వయస్సుఉన్న పిల్లలలో సర్వసాధారణం. ఇటీవల విడుదల చేసిన కొత్త వేరియంట్‌లో కూడా



ఇలాంటి కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. దీనిని వర్చువల్ ఆటిజం అని కూడా పిలుస్తారు. వర్చువల్ ఆటిజం ప్రధానంగా 4,5 సంవత్సరాల మధ్య పిల్లలలో కనిపిస్తుంది. ఇదితరచుగా మొబైల్ ఫోన్‌లు, లేదా కంప్యూటర్‌ల వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లకు బానిసకావడంవల్ల వస్తుంది.స్మార్ట్‌ఫోన్‌ల మితిమీరిన వినియోగం, ల్యాప్ టాప్‌లు,టీవీలలో చిత్రాలను ఎక్కువగా చూడటంవంటి సమస్యలు సమాజంలోని ఇతరులతోమాట్లాడటం, కమ్యూనికేట్ చేయడం పిల్లలకుకష్టతరం చేస్తాయి.

పిల్లలు మొబైల్ ఫోన్ కంప్యూటర్ లేదా గేమ్స్ ఆడుతున్నప్పుడు.. సినిమాలు చూస్తున్న ప్పుడు. ఈ లక్షణాలను విస్మరించినట్ల యితే తర్వాత మీ బిడ్డ ఈ ఆలోచనతో ఎదుగుతుంది. శిశువు చిన్నది.. వారి లక్షణాలు కనిపించడం ప్రారంభించినందున మీకుఎక్కువ సమయం ఉంది. మీరు మీ బిడ్డను ముందుగానే ఆపవచ్చు.. ఇది వారి మానసిక సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది.3-5 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ఈ పరి స్థితికి ఎక్కువ అవకాశం ఉన్నట్లు భావి స్తారు. ఈదిశలో మరిన్ని అధ్యయ నాలు అవసరం. ఆటిజం అనేది నాడీ సంబం ధిత అభివృద్ధి రుగ్మత అయితే వర్చువల్ ఆటిజం అనేది మానసిక వికాస రుగ్మత, దీనిని పూర్తిగా నివా రించవచ్చు.. చికిత్స చేయవచ్చు. కోవిడ్ మహమ్మారి మనల్ని డిజిటల్ యుగంలోకి నెట్టివేసింది. కాబట్టి సైబర్ క్రైమ్ వంటి నేరాలు కూడా చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. మీ పిల్లల మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్ కంప్యూటర్లలో గడిపే సమయాన్ని నియంత్రిం చాల్సిన బాధ్యత తల్లిదండ్రులందరిపైనే ఉంది. తల్లి దండ్రులు తమ పిల్లలతో గరిష్ట సమ యం గడపాలి.కార్టూన్, ఇతర సామాజిక ప్లాట్‌ఫారమ్‌లకు దూరంగా ఉండాలని వారికి చెప్పాలి.ఇదే విషయం విజయనగరం దాసన్నపేట రింగ్‌రోడ్‌లో నూతనంగా స్థాపించిన "ఏ-కిడ్స్‌కేర" నిర్వాహ కులు నందిగాం పవన్‌కుమాన్, పర్య వేక్షకులుని ప్రశ్నించగా...ప్రత్యేకమైన థెరఫీ ద్వారా ఈ రకమైన లక్షనాలున్న పిల్లలను తనిఖీ చేసి నయం చేయ వచ్చని, ఆది వ్యాధికానీ, రోగంకానీ కాదని స్పష్టం చేశారు. 12 నెలల వయసు వచ్చిన పిల్లలు తల్లి దండ్రులు పిలిస్తే పలకక పోవడం, 16 నెలలు వచ్చినా మాట్లాడకపోవడం, ఆ ఈడు పిల్లల్లలతో కలిసిఉండ లేక పోవడం ఈ లక్షణాలుంటే తల్లి దండ్రులు వెంటనే వైద్యులను సంప్ర దించాలని..చాలామంది మా పూర్వీ కుల పిల్లలుకూడా ఇలాగే ఉండే వారని వయసు పెరిగితే సర్ధుకు పోతా యని మూర్ఖత్వానికి పోతుంటారు. అది సరికాదు ఇది ఒక న్యూరోడిజార్డర్. ఆ లక్షణాలున్న పిల్లలని నలుగురుతో కలిసిఆడేలా ప్రోత్సహించాలి. ముఖ్యం గా తల్లిదండ్రులు తగిన శ్రద్ధవహించి వారిని ఒకకంటకని పెడుతూ వారిలో తగినభరోసా కల్పించే విధంగా ఉండా లి. అందుకేతల్లి దండ్రులకు ముందు అవగాహన కల్పించి పిల్లలను మా యూనిట్ ద్వారా తీసుకుని పేవా దృక్ప ధంతో వారిని చేరదీస్తాం.వారికి రంగులు పోల్చటం, ఆటలు ఆడించడం.. తగిన జాగ్రత్తలతో ఏదిమంచో.. చెడో చెబుతూ వారిని ప్రేమతో, వాత్స్య లంతో.. తీర్చి దిద్ది,వారిలో ఆ లక్షణాలు దూరం చేస్తాం. అనుభజ్ఞులైన వైద్యుల సల హాలతో..వారి వయస్సు కు తగ్గట్టుగా థెరఫీ ఇస్తాం. ఇటీవల ఈ రకమైన లక్షణాలు ప్రతీ ఏటా 17 శాతం పెరుగు తున్నాయని దానికి కారణం తల్లి దండ్రుల అశ్రద్ధ వారికి మొబైల్‌ఫోన్లు ఇచ్చి విడిచి పెట్టడం... జరుగుతు న్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజం, ఏడిహెచ్‌డి, స్పీచ్ ఎరఫీలు ఒకే చోటకల్పించివారికిసోషల్ స్కిల్స్, స్పీచ్, ప్రవర్తన తదితర అంశాల పై తర్ఫీదు ఇస్తాం. అన్నారు. రోజుకు ఒక గంట చాలు! పిల్లలను చూడడానికి.. తల్లిదండ్రులువారి బాధ్యతగా స్వీకరిస్తే మిగతా పిల్లల్లాగే వారి ఎదుగుదల గమనించవచ్చు.



ఏడున్నండడం, అడిగింది ఇవ్వకపోతే గీపెట్టడం. ఏదైనా వస్తువుపై ప్రేమ పెంచుకుని దానితోనే కాలం గడపడం.ఎలాంటి ఫీలింగ్‌ని కూడా ఎక్స్ ప్రెస్ చేయలేక పోవడం. వచ్చే ప్రమా దాల గురించి తెలుసుకోకపోవడం. దెబ్బలు తగిలినా తెలుసుకోలేకపోవడం. పిలిస్తే పలకకపోవడం.శబ్ధాలను పట్టిం చుకోకపోవడం లేదా చెవులుగట్టిగా మూసుకోక పోవడం.ఎవర్నీ చూసినా పట్టించుకోకపోవడం. పిలిచినా పలకకపోవడం. ఇలాంటి సమస్యలే కాకుండా మరికొన్ని సమస్యలు కూడా ఆటిజం సోకిన పిల్లల్లో కనబడ తుంటాయి. వీటిని గుర్తించి ముందు నుంచే జాగ్రత్త పడడంచాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా పిల్లలతో మనం ఎక్కువగా కాలం గడుపుతూవారితో మాట్లాడుతుంటే పరిస్థితిలో మార్పు వస్తుంది. వైద్యుడి సలహాల మేరకు చికిత్స తీసుకుంటూ మరిన్నిజాగ్రత్తలు పాటిస్తే సమస్య తగ్గుతుంది.

వర్చువల్ ఆటిజం :ఆటిజంస్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ, నరాల వాపుతోకూడిన నాడీసంబంధిత అభివృద్ధి రుగ్మత. మనం సామాజికంగా ఒంటరిగాఉన్నప్పుడు లేదా ఎవరితోనైనా కమ్యూనికేట్ చేయడంలో ఇబ్బంది ఉన్నప్పుడు ఇది తరచుగా జరుగుతుంది. మీ

వర్చువల్ ఆటిజం..మొబైల్ ఫోన్లు, టీవీలలో కార్టూన్లు, పిల్లల కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలను చూడటం పిల్లల జ్ఞాపకశక్తిని ప్రభావితం చేస్తుంది. అంతేకాదు, టీవీలో చూసిన వాటిని పునరావృతం చేసే పిల్లలు దాని అర్థం ఏమిటో తెలియక వారి మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తారు. అందువల్ల, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్లే గ్రౌండ్‌లో ఆడుకోవడం, యోగా,వ్యాయామం (శారీరక శ్రమ)లో పాల్గొనమని.. రోజుకు కనీసం 45 నిమిషాలు మొబైల్ ఉపయోగించమని చెప్పండి. ముఖ్యంగా కోవిడ్ వ్యాప్తి సమయంలో మొబైల్ స్క్రీన్ వ్యసనం చాలా సాధా రణమైంది. దానిని నియంత్రిం చాల్సిన అవసరం ఉంది. ఆటిజం నయంకాదు కానీ తల్లిదండ్రులు వర్చు వల్ ఆటి జం ను సకాలంలో అభివృద్ధి చేయకుండా నిరోధించగలరు. కానీ దాని కోసం వారు సమయానికి జోక్యం చేసు కోవాలి. వారు తమ పిల్లలను సామాజి కంగా నిమగ్నం చేయాలి. సామాజిక కార్యక్రమాలలో వారిని భాగస్వామ్యం చేయాలి. ఇది కాకుండా బయట ఆడు కోవడానికి అనుమతించాలి.-పిల్లల్లో లక్షణాలను, ప్రారంభ లక్షణాలను ఎలా గుర్తించాలి. పిల్లలలో లక్షణాలను కనుగొన దానికి తల్లి దండ్రులు పిల్లల ప్రతి కార్యా చరణపై శ్రద్ధవహించాలి, ముఖ్యంగా



## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

**బుచ్చియ్యపేట, మార్చి 10 (మనసు లో మాట):** మండలంలోని విజయరామరాజుపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది . స్థానిక రామాలయంలో న్యాయవాది వేగి మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో విశాఖపట్నం ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు, సిబ్బంది పాల్గొని రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు . ఈ శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 50 మందికి కళ్లజోళ్లు , 20 మందికి కంటి ఆపరేషన్లు ఆవరమవుతాయని నిర్ధారించారు. వీరికి ఉచితముగా కళ్ళజోల్లు, ఆపరేషన్లు చేయటానికి ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ముందుకొచ్చింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యనిపుణులు డాక్టర్ సీతారాం, డాక్టర్ జయకృష్ణ , డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ శిలార్చి, డాక్టర్ శివతో ఫీల్డ్ అస్సిస్టెంట్లు భూపతి ,సంతోషి కో-ఆర్డినేటర్ శివ కుమార్ పాల్గొన్నారు.

## బాలోత్సవ పోటీలలో కేంబ్రిడ్జ్ విద్యార్థుల హవా



**కశింకోట, మార్చ్ 11మనసులో మాట..** శ్రీ బాలానంద కమిటీ వారు నిర్వహించిన అనకాపల్లి బాలోత్సవాలు పిల్లల పండుగలో పాల్గొన్న కసింకోట కేంబ్రిడ్జ్ స్పేస్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం పాల్గొన్న ప్రతి పోటీలో విజేతలుగా నిలిచారు క్విజ్ కాంపిటీషన్లో జూనియర్ విభాగంలో ఓ మహేంద్ర భార్గవ్ ప్రథమ బహుమతి వ్యాసరచన తెలుగు సీనియర్ విభాగంలో ఎన్ లహరి తృతీయ బహుమతి జూనియర్ విభాగంలో ఎస్ నవ్య ప్రథమ బహుమతి వ్యాసరచన ఇంగ్లీషులో ద్వితీయ బహుమతి ఎం భావ్యష్ దేశభక్తి గీతాలాపనలో తృతీయ బహుమతి టీవిడి భవాని ఫోక్ సాంగ్ జూనియర్ విభాగంలో కె అర్చన ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో డి అక్షర తృతీయ బహుమతి ఫోక్ డాన్స్ గ్రూప్ సీనియర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన చిన్నారులు నిఖిల మోక్షిత ప్రసన్న అస్మిత నవ్య మధుప్రియ ఫోక్ డాన్స్ సీనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించిన చిన్నారులు చరిష్మా వైష్ణవి పావని చాతుర్య సింధు అనూష దేశభక్తి గీతాలాపన గ్రూప్ ద్వితీయ బహుమతి సిరి అపర్ణ మోక్షిత నిఖిల ప్రసన్న భవ్య ఇంకా కన్సోలేషన్ బహుమతులు సాధించిన చిన్నారులు జయశ్రీ హేమలత మౌళి గౌతమ్ సాయి దినేష్ శశిధర్ లాస్య వెంకట్ అపర్ణ శ్రవణ్ ప్రవల్లిక మొదలైన చిన్నారులందరికీ అభినందనలు తెలియజేసిన కేంబ్రిడ్జ్ స్పేస్ స్కూల్ కరస్పాండెంట్ విలాసను మాట్లాడుతూ శ్రీ బాలానంద కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరము జరిగేలా చూడమని కమిటీ వారికి విజ్ఞప్తి చేశారు. పిల్లలకు చదువుతోపాటు ఆటపాటల్లో సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రావీణ్యత అవసరమని చెప్పారు పిల్లల్లోని దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని విలాసను అన్నారు.

## 12 ఏళ్ల బాలుడి మృతి కారణం అయిన నాటు తుపాకి

### - ఇద్దరు నిందితుల అరెస్ట్



**యలమంచిలి మార్చి 11 మనసులో మాట..** మండలంలోని ఏటికొప్పాక గ్రామ శివారులో జరిగిన నాటు తుపాకీ ప్రమాదంపై ఇన్చార్జ్ డిఎస్పి మోహన్ రావు ఆధ్వర్యంలో పోలీసులు సమగ్ర విచారణ జరిపి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఈ నెల 8వ తేదీ ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఏటికొప్పాకకు చెందిన ఆడారి వెంకట కౌశిక్ (12) మరియు మరికొందరు పిల్లలు ఆడుకోవడానికి వరాహ నది ఒడ్డున ఉన్న కసింకోట సూరిబాబు ఇంటి వద్దకు వెళ్లారు. అక్కడ సూరిబాబు కుమారుడు తన ఇంట్లో ఉన్న నాటు తుపాకులను చూపిస్తూ అవి ఎలా పనిచేస్తాయో వివరిస్తున్న క్రమంలో, ఒక తుపాకీ ప్రమాదవశాత్తు ఫైర్ అయ్యి పక్కనే ఉన్న వెంకట కౌశిక్‌కు తగిలింది. ఈ ప్రమాదంలో బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భయపడిన సూరిబాబు బాలుడి శవాన్ని సమీపంలోని తుప్పల్లో పడవేసి తన కుమారుడితో కలిసి పరారయ్యాడు. లైసెన్స్ లేకుండా అక్రమంగా నాటు తుపాకులు కలిగి ఉండి, వాటిలో మందుగుండు నింపి అత్యంత నిర్లక్ష్యంగా పిల్లలకు అందుబాటులో ఉంచడం వల్లే ఈ ఘోర కలి జరిగిందని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై ఇన్చార్జ్ డిఎస్పి మోహన్ రావు నేతృత్వంలో కేసు నమోదు చేసిన పోలీసులు, సోమవారం మల్లవరం వద్ద ప్రధాన నిందితుడు కసింకోట సూరిబాబుతో పాటు అతనికి గన్ పౌడర్ సరఫరా చేసిన ముత్యాల అప్పల రమణను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రెండు నాటు తుపాకులు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సెక్షన్ 106(1), 238 బిఎన్ఎస్ తో పాటు ఆర్మ్స్ యాక్ట్ మరియు ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ కింద కఠినమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ఆయుధాలు కలిగివుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా డీఎస్పీ హెచ్చరించారు.



## పరీక్షలు చేసిన తర్వాతే పాలు తీసుకోవాలి

### - ఏడి పుష్ప

రావికమతం మార్చి 10 (మనసులో మాట): పాల శీతలికరణ కేంద్రాలు, పాల సేకరణ కేంద్రాలకు వచ్చే పాల ను కల్తీ పరీక్ష చేసిన తర్వాతే తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ ఏడి పుష్ప తెలిపారు. మండలంలో మరుపాక హెరిటేజ్ పాల శీతలికరణ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శీతలీకరణం కేంద్రానికి వచ్చే పాలలో యూరియా, డిటర్జెంట్ పౌడర్, ఉప్పు, గెంజి పౌడర్ లు కలిపే అవకాశం ఉందన్నారు. వీటికీ సంబంధించిన పరీక్షలు చేసిన తర్వాతే కల్తీ లేదని నిర్ధారించుకొని కేంద్రానికి వచ్చిన పాలును తీసుకోవాలని సూచించారు. ఈ విషయమై అన్ని పాల కేంద్రాలకు కూడా ఆదేశాలు జారీ చేసేయమన్నారు ఈ తనిఖీలో డాక్టర్ లోకేష్ భాల తేజ తదితరులు పాల్గొన్నారు.

# కెవికె శాస్త్రీయ సలహా సమావేశం

**రాంబిల్లి, మార్చి 10 (మనస్సులో మాట)..** నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడానికి మరింత కృషి చేయవలసి ఉందని బిసిటీ కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్ భాగవతల శ్రీరామమూర్తి అన్నారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన 26వ శాస్త్రీయ సలహా సంఘం సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సరళిలో కూడా కొద్దిపాటు మార్పులు చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధనా సహ సంచాలకులు డాక్టర్ సిహెచ్. ముకుందరావు సూచించారు.

సహాయ విస్తరణ సంచాలకులు డాక్టర్ వి. విశాలాక్షి మాట్లాడుతూ సేంద్రీయ ప్రకృతి వ్యవసాయ విధానాలను మరింత




ప్రోత్సహించవలసిన అవసరాన్ని వివరించారు. జీవన ఎరువులు మరియు లింగాకర్షక ఎరలు వంటి ఖర్చు తగ్గించే నేల సారాన్ని పెంచే వనరులు కెవికెలో అందుబాటులో ఉండాలని అన్నారు.

చింతపల్లి పరిశోధనా స్థానం సహసంచాలకులు డాక్టర్ ఏ. అప్పలస్వామి, జిల్లాలోని వ్యవసాయ మరియు అనుబంధ రంగాల నుంచి ఝాన్సీ లక్ష్మి, ఉమా ప్రసాద్, విజేత, తులసీమణి, శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కుమారి, డాక్టర్ రాజ్ కుమార్, ఆకాశవాణి నుంచి సుధాకర్ రెడ్డి , అభ్యుదయ రైతులు కన్నమ నాయుడు, తోట గణేష్, రాజు, గంట ముని, లక్ష్మణ్, శ్రీను, పాము భూషణం తదితరులు పాల్గొని జిల్లాలోని పంటల సరళి మరియు పంటలలో సమస్యల గురించి చర్చించారు. శాస్త్రవేత్తలు గత సంవత్సరం కె వి కే ద్వారా చేసిన కార్యక్రమాలను మరియు వచ్చే సంవత్సరానికి చేపట్టబోయే ప్రణాళిక కార్యక్రమాలను వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, జిల్లాలోని వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
బుధవారం 11 మార్చి 2026





వార్త 11 లో



బాణాసంచా తయారీ, విక్రయ కేంద్రాలపై

కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

# ఆకస్మిక తనిఖీలు

**కాకినాడ (మనసులో మాట) మార్చి 10..** కాకినాడ జిల్లాలో బాణాసంచా తయారీ మరియు విక్రయ కేంద్రాలలో భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించేందుకు జిల్లా ఎస్ పి జి. బిందు మాధవ్ ఈరోజు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా కరప పోలీస్ స్టేషన్ పరిధిలోని వేలంగి, నడకుదురు గ్రామాల్లోని కేంద్రాలతో పాటు, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగనాపల్లి, కొవ్వూరు గ్రామాల్లో గల తయారీ మరియు అమ్మకపు కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా లైసెన్స్ దారులు ప్రభుత్వ నిబంధనలను ఎంతవరకు పాటిస్తున్నారు, నిల్వ కేంద్రాల్లో తగిన అగ్నిమాపక భద్రతా చర్యలు ఉన్నాయా లేదా అనే అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను లైసెన్స్ అథారిటీకి నివేదించి, తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ తో పాటు కాకినాడ రూరల్ ఇన్చార్జి సిఐ (సర్పవరం సీఐ) బి. పెద్దిరాజు, స్థానిక ఎస్సైలు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పీఎం అవడం ఖాయం

## అప్పుల్లో ఆంధ్ర రెండవ స్థానం - ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

**అమలాపురం (మనసులోమాట) మార్చి 10:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణలో భాగంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని బ్రతికించాలని, పేదలకు పనులు లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ వేతనాలు 400 రూపాయలకు పెంచుతామని, 150 రోజులు అదేవిధంగా పార్లమెంట్ నివేదిక ప్రకారం ఆంధ్ర రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, దేశంలో అప్పులు 30 లక్షల కోట్లు అయితే, ఆంధ్ర రాష్ట్రం అప్పులు మూడు లక్షల కోట్ల 75 లక్షలు ఉన్నాయని అన్నారు, సీఎం చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడతారని రైతును అప్పుల్లో ముంచిన ప్రభుత్వం ,కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి జెడి సేలం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిడుగు రుద్రరాజు, జిల్లా కాంగ్రెస్ పలువురు నియోజకవర్గ, మండల కాంగ్రెస్ ఇంచార్జీలు





స్వామిత్వ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ లో

## 13,321 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి

- పంపిణీకి సిద్ధంగా 5.3 లక్షల ప్రాపర్టీ కార్డులు
- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం

**కాకినాడ (మనసులో మాట ) మార్చి 10..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వామిత్వ పథకం ద్వారా గుర్తించిన 13,321 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తయిందని, 1, 067 గ్రామాలకు సంబంధించి 5.3 లక్షల ప్రాపర్టీ కార్డులు పంపిణీ చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ వెల్లడించారు. పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో భాగంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ లో స్వామిత్వ పథకం అమలు, కేటాయించిన నిధులపై కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రాష్ట్రంలో స్వామిత్వ పథక రాష్ట్ర ప్రోగ్రాం మేనేజ్మెంట్ యూనిట్( ఎస్పిఎం యు) తోపాటు సమాచార, కమ్యూనికేషన్ కార్యక్రమాల కోసం నిధులు కోరగా, కేంద్రం నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే స్వామిత్వ పథకం ద్వారా పెద్ద స్థాయి మ్యాపింగ్ కోసం సర్వే ఆఫ్ ఇండియా ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రూ.85.80 లక్షలు అందించామని తెలిపారు. స్వామిత్వ పథకం అమలు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పటికే తన సొంత వనరులతో 26 జిల్లాల్లో 70 నిరంతర ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్ లు ఏర్పాటు చేయగా ఇందులో కాకినాడ జిల్లాలో 3 స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఏపీలో గత ప్రభుత్వం ప్రాపర్టీ కార్డులు ముద్రణలో చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం సరిదిద్ది నూతన కార్డులు అందించేందుకు కసరత్తు చేస్తుందని కేంద్రమంత్రి వివరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# గతంలోనే మాట ఇచ్చాం... నిలబెట్టుకుంటాం

## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - బిలాల్ మసీదులో ఇఫ్తార్ విందుకు హాజరు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 10:** మసీదు నిర్మాణం కోసం గతంలోనే తాము మాట ఇవ్వడం జరిగిందని, ఖచ్చితంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని బిలాల్ మసీదులో తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీ వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం మైనారిటీలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి



శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ బిలాల్ మసీదు పున నిర్మాణం కోసం తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున రూ. లక్ష ఆర్థిక సహకారం అందిస్తామని గత ఏడాది హామీ ఇచ్చామని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని ఖచ్చితంగా నిలబెట్టుకుంటామన్నారు. తమతో పాటు నక్కా దేవీవరప్రసాద్ రూ. 50 వేలు, మరొకరు మరో రూ. 50 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, నిర్మాణం పనులు ప్రారంభించిన వెంటనే సదరు మొత్తాన్ని అందిస్తామన్నారు. అలాగే నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు ఇప్పిస్తామన్నారు. కాగా నగరంలోని మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున అందించిన ఆర్థిక సహకారాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం మైనారిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఏకీకృత కుటుంబ నమోదును

# నూరు శాతం పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, (మనసులో మాట) మార్చి 10 :** జిల్లాలో ఇంకను పెండింగ్ లో ఉన్న ఏకీకృత కుటుంబాల నమోదు కార్యక్రమమును వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, ఎంఎస్ఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న 27,865 ఏకీకృత కుటుంబాల నమోదును వేగవంతంగా పూర్తి చేయాలని స్వర్ణ గ్రామ సిబ్బంది మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ఏకీకృత కుటుంబాల నమోదు సమగ్రంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రస్తుతం ఇంకా పెండింగ్లో ఉన్న ఏకీకృత కుటుంబాల వివరాలను త్వరితగతిన పరిశీలించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధికోసం విదేశాలు వెళ్ళే వలస కూలీలు నకిలీ ఏజెంట్లు నుండి

# రక్షణ కోసమే కెసీఎం మార్గ్ ఏర్పాటు


## - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




**అమలాపురం (మనసులోమాట) మార్చి 10:** కోనసీమ ప్రాంత వాసులు స్థానికంగా సరైన ఉపాధి దొరకక విదేశాలకు వెళ్లి ఉపాధి పొంది కుటుంబాలను పోషించు కోదలచిన వలస దారులకు ఉద్యోగ అవకాశాలు కల్పన పై సమాచారం అందించి నమ్మ దగిన విదేశీ యజమానులు రిక్రూటింగ్ ఏజెన్సీల ద్వారా ఉద్యోగాలు కల్పన తో పాటుగా పాస్పోర్ట్, వీసా, మెడికల్ పరీక్షలు, ఇమిగ్రేషన్ క్లియరెన్స్ వంటి అంశాలపై మార్గనిర్దేశం చేసి వలస కార్మికుల హక్కుల పరిరక్షణ కల్పిస్తూ నకిలీ ఏజెంట్ల నుండి రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కేసీఎం మార్గ నిర్దేశం చేస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ వలసదారుల కేంద్రం స్థాపించి ఏడాది గడిచిన సందర్భంగా విదేశాలలో నకిలీ ఏజెంట్లు చేతిలో మోసపోయి ఇబ్బందులు ఎదుర్కొన్న వలసదారులతో విజయోత్సవ సభను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా విదేశాలలో నకిలీ ఏజెంట్ల చేతిలో ఏ విధంగా మోసపోయినది జిల్లా కలెక్ట ర్ తిరిగి వచ్చిన బాధితు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు జీవనోపాధి కోసం విదేశాలకు పెద్ద సంఖ్యలో వలస వెళ్లిన తర్వాత అక్కడ పద్ధతులు చట్టాల పట్ల అవగాహన లోపం వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ వలసదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ భవిష్యత్తులో వలస కార్మికులు ఎటువం టి ఇబ్బందులకు లోను కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంకల్పంతో 2025 మార్చి 11 న కోనసీమ వలసదా రుల జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ కేంద్రం స్థాపించబడిందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేకమైన టోల్ ఫ్రీ నెంబర్ (18004250498) తో.జిల్లా రెవెన్యూ అధికారి నోడల్ అధికారిగా 5గురు సిబ్బందితో స్థానిక కలెక్టరేట్ నందు పనిచేస్తుందన్నారు. రెండవది అక్రమ ఏజెంట్ల కార్యకలాపాలను అరికడుతూ విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికులను రక్షించి స్వదేశానికి తీసుకురావడం లో కీలక పాత్ర పోషిస్తుంద న్నారు.విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు సంపూర్ణ సహాయం అందించడం తోపాటు రక్షణ సేవలను అందిస్తూ ఈ కేంద్రం ఆప ద్బాంధవుడిగా నిలిచి భరోసాను కల్పిస్తుందన్నా రు.నకిలీ వీసాలు, అక్రమ నియామకాలు, కఠినమైన పరిస్థితులు, జీతాలు చెల్లించకపోవడం, పాస్పోర్ట్ స్వాధీనం చేసుకోవడం. సరైన పని కల్పించక పోవడం వంటి సమస్యలు ఎక్కువగా చోటు చేసుకుం టున్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన ఆహారం అందకపోవడం, ఆరోగ్య సమస్యలు ఎదురుకోవడం అనివార్య కారణాలతో విదేశాల్లో మరణాలు కూడా జరుగుతున్నా యని అటువంటి సందర్భంలో ఆ యొక్క మృత దేహాలను స్వదేశానికి రప్పించడంలో ఈ కేంద్రం కీలకంగా భూమి క పోషిస్తుందన్నారు. సిబ్బందికి విదేశీ వ్యవహారాలపై అవగాహన, కార్యాలయ నిర్వహణ విధానం, విదేశీ సంస్థలతో సమన్వయం ఎలా చేసుకోవాలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. విదేశాల్లో మరణించిన 7 మంది వలస కార్మికులను స్వదేశానికి తీసుకుని వచ్చి వారి బంధువులకు అప్పగించడంలో ఈ కేంద్రం కీలక భూమిక పోషించిం దన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వరరావు కేసిఎం సమన్వయ అధికారి జి రమేష్ సిబ్బంది కె సత్తిబాబు, ఎం ఎం సఫియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 10:** ప్రయాణికుల సౌకర్యం కోసం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో భవానీ ఛారిటబుల్ ట్రస్టు, పరమేశు బయో టెక్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.6 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఒక ముఖ్య ట్రాన్స్‌పోర్ట్ హబ్ అని, దూర ప్రాంతాల నుంచి విద్య కోసం విద్యార్థులు, వైద్యం ఇతర అవసరాల నిమిత్తం ప్రజలు ఇక్కడి వస్తుంటారని అన్నారు. కాంప్లెక్స్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారు.. ఆ శాఖ అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అభినందించారు. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు, స్థానిక ఆర్టీసీ అధికారుల సహకారంతో తాగునీటి సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారన్నారు. నగరంలో సుమారు రూ.50 లక్షలతో 8 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అల్లు రామలింగయ్య హోమియో కాలేజీ, గవర్నమెంట్ హాస్పిటల్, ఆర్టీసీ కాంప్లెక్స్ వంటి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆయన కాంప్లెక్స్‌లోని బస్సుల వద్దకు వెళ్లి ఉచిత బస్సు ప్రయాణం గురించి విద్యార్థినులు, మహిళలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి ఇబ్బందులు, ఇంకా ఏమైనా సౌకర్యాలు కల్పించాలా అనే విషయాలను వారిని అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విశ్వసనీయతకు మరోపేరుగా మనసులో మాట

## అక్షరమే విలేఖరికి ఆత్మబలం

## నీతి నిబద్ధత జర్నలిస్టుకు గుర్తింపు

-'మనసులో మాట' కోస్తాంధ్రా ఆత్మీయ సమావేశంలో కంచర్ల మీడియా గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావు







**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 10:** 'మనసులో మాట' దిన పత్రిక పాఠకుల హృదయాలలో పది కాలాల పాటు నిలవాలనేదే తన ఆకాంక్ష అని కంచర్ల గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, మనసులో మాట సంపాదకుడు కంచర్ల అచ్యుతరావు అన్నారు. మంగళవారం స్థానిక గోదావరి గట్టున గల రివర్ బే 'ఆహ్వానం' ఫంక్షన్ హాలులో నిర్వహించిన 'మనసులో మాట' కోస్తాంధ్ర విలేకరుల ఆత్మీయ సమావేశం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఓ సమావేశానికి ముఖ్య అతిథిగా కంచర్ల అచ్యుతరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకనాటి పత్రిక వ్యవస్థకు, నేటి పత్రికా వ్యవస్థకు అంతరాల వ్యత్యాసం ఉందన్నారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న లోటుపాట్లను, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను పత్రికలు నిష్పక్షపాతంగా, రాజకీయాలకు అతీతంగా ఆ నాటి పాత్రికేయులు తమ పదునైన కలంతో ఎత్తిచూపేవారన్నారు. కాల క్రమంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుని విలువలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజానికి గత వైభవం రావాలని, అందుకు పాత్రికేయులలో నిబద్ధత అవసరమన్నారు. రాజీ పడకుండా విలేకరి వాస్తవాలను వార్తగా సమాజానికి చేరవేసిన నాడే..ప్రజల్లో ఆ పేపరుపైన, ఆ విలేకరిపైనా విశ్వాసం, గౌరవం పెరుగుతుందన్నారు. ఏ పార్టీకీ, ఏ వ్యక్తికీ అనుకూలంగా కాకుండా ఉన్నది ఉన్నట్టు వార్తలు రాసినప్పుడే ఆ పత్రికకు పాఠకుల ఆదరణ ఉంటుందని కంచర్ల అచ్యుతరావు అన్నారు. ప్రస్తుతం విలేకరులు ఎటువంటి ఆదాయం లేకుండా తమ జీవితాలను అతి కష్టంగా ఈడుస్తున్నారన్నారు. వారి కుటుంబం కష్టాలలో ఉన్నా ఆయా పత్రికా యాజమాన్యాలు కనీస మాత్రంగా కూడా పట్టించుకోని దుర్భర పరిస్థితి అన్నారు. జీవితమంతా విలేకరిగా బతుకీడ్చినా చివరికి నయా పైసా మిగలదని, రోగాలు రొచ్చులతో ఎన్నో కష్టాలు పడే జర్నలిస్టులను తాను ఎంతో మందిని చూసిన తరువాత..హృదయం తల్లడిల్లిపోయిందన్నారు. ఏదో చేయాలనే మానవీయ కోణంలో ఆలోచించినప్పుడు..అంకురించినదే 'మనసులో మాట' పత్రిక రూపమన్నారు. 'మనసులో మాట' తన మానస పుత్రికగా చెప్పుకున్నారు. కంచర్ల మీడియా గ్రూపు కుటుంబ సభ్యులగా పాత్రికేయులకు తగిన వేతనాలు, వారి ఆరోగ్యానికి బీమా సదుపాయం, కుటుంబానికి ఒక భరోసా ఇవ్వాలన్నదే తన తలంపు అన్నారు పత్రికా రంగంలో సరికొత్త మలుపు, ఆరోగ్యకరమైన మార్పు వస్తే..జర్నలిజంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని కంచర్ల అచ్యుతరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

**కేటీవీ..మరో మానస పుత్రిక..**

ఒకవైపు ప్రింట్ మీడియా తో పాటు మరో వైపు కేటీవీ ఎలక్ట్రానిక్ మీడియా..ఈ రెండూ తనకు రెండు కళ్ళు అన్నారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న నేటి రోజులలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలనే ఆలోచనతో ఏర్పాటు చేసిందే కేటీవీ అన్నారు. కంచర్ల మీడియా గ్రూప్ 'మనసులో మాట', కేటీవీ..ఈ రెండింటినీ సమర్ధవంతంగా నిర్వహించి సరికొత్త సంచలనాలకు శ్రీకారం చుట్టబోతోందని కంచర్ల అచ్యురావు తెలిపారు. ఏ విషయంలో తాను రాజీ పడబోనని, అలాగే తన గ్రూపులో పనిచేసే పాత్రికేయులు ఏ విషయంలోనూ రాజీ పడకుండా విలువలతో కూడిన జర్నలిస్టుగా మంచి పేరు పొందాలన్నదే తన ఆకాంక్షగా చెప్పుకొచ్చారు. కంచర్ల మీడియా గ్రూపులో జర్నలిస్టులకు అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## త్వరలోనే ముద్రణకు..

**-సీఈఓ శంకర నాయుడు**



'మనసులో మాట' ప్రస్తుతం ట్రైల్ రన్ లో భాగంగా పీడీఎఫ్ రూపంలో పాఠకులకు పంపిస్తున్నామని, త్వరలోనే ముద్రణకు సిద్ధమవ్వబోతున్నట్టు సీఈఓ శంకర నాయుడు వెల్లడించారు. మంగళవారం స్థానిక రివర్ బే హోటల్ లో నిర్వహించిన 'మనసులో మాట' కోస్తాంధ్ర పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీడీఎఫ్ గా 'మనసులో మాట' మంచి గుర్తింపు పొందిందన్నారు. త్వరలోనే దిన పత్రికగా ప్రింట్ అయి పాఠకులకు మరింత చేరువ కాబోతోందని తెలిపారు. ఒక పత్రిక నడపాలంటే మాటలు కాదని, అనేక ఇబ్బందులు ఉంటాయన్నారు. ఆర్థికంగా కష్ట నష్టాలు ఉంటాయన్నారు. వీటన్నిటినీ తట్టుకుని ఎండీ కంచర్ల అచ్యుతరావు పట్టుదలగా పత్రికను తీసుకు రావాలనే సంకల్ప బలం ముందు ఆటుపోటులు తోక ముడిచాయన్నారు. విలేకర్లు కూడా నిస్వార్థంగా, నిజాయితీగా తమకు సహకరించటం వల్లే పత్రిక పీడీఎఫ్ కు విలువ పెరిగిందన్నారు.









## కంచర్లకు కోస్తాంధ్ర పాత్రికేయులు సత్కారం

కంచర్ల మీడియా గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావును కోస్తాంధ్ర 'మనసులో మాట' పాత్రికేయులు, కేటీవీ మీడియా ప్రతినిధులు పూలదండలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు. అలాగే వివిధ దేవాలయాల ప్రసాదాలను ఆయనకు అందజేశారు. దుశ్శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## పత్రికా ప్రపంచంలో సరికొత్త సంచలనం..

**- జీఎం మేడవరపు రంగనాయకులు**



'మనసులో మాట' పత్రికా ప్రపంచంలో సరికొత్త సంచలం కాబోతోందని జనరల్ మేనేజర్ మేడవరపు రంగనాయకులు అన్నారు. ఇప్పటికే ఎందరో పాఠకుల అభిమానం పొందిందంటే..చక్కని వార్తలు, నిబద్ధతతో పనిచేసే విలేకరుల వల్లనే ఇది సాధ్యమైందన్నారు. పీడీఎఫ్ గా ఇన్నాళ్ళూ పత్రికను ప్రజలకు పరిచయం చేశామన్నారు. కానీ ఇంత త్వరగా చేరువ అవుతుందని ఎవరూ ఊహించలేదన్నారు. మనసులో మాట పత్రిక త్వరలో ప్రింటింగ్ కు సిద్ధమయి దిన పత్రికగా వేకువ జామునే పాఠకులకు వార్తలను చేరవేసేందుకు సకల హంగులతో ముస్తాబు అవుతోందని చెప్పారు. అలాగే కేటీవీ మీడియా కూడా పెద్ద ఛానల్స్ కు దీటుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అందరికీ చేరువ కాబోతోందని జీఎం రంగనాయకులు తెలిపారు. వార్తల విషయంలో రాజీ పడకుండా..పార్టీ రహితంగా విలేకరులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తుండటం వల్లే..ఈ ఘనత సాధ్యమైందన్నారు. విలేకరులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

## మనసులో మాట.. అద్భుతమైన వేదిక

**- ఉమ్మడి గోదావరి జిల్లాల చీఫ్ బ్యూరో పీ రామమూర్తి**

మనసులో మాట అద్భుతమైన దిన పత్రికగా ప్రజల మనసులను తప్పక గెలుస్తుందని మనసులో మాట పత్రిక ఉమ్మడి గోదావరి జిల్లాల చీఫ్ బ్యూరో పొక్కులూరి రామమూర్తి అన్నారు. ఉన్నది ఉన్నట్టు ప్రజలకు సమాచారం చేరవేస్తే తప్పక ప్రజల అభిమానాన్ని పొందవచ్చు అనడానికి మనసులో మాట ఒక ఉదాహరణ అన్నారు. పేపర్ మేనేజ్‌మెంట్ ఎటువంటి స్వార్థం లేకుండా, వ్యాపార దృక్పథంతో చూడకుండా పత్రికను ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహించడం పట్ల అభినందనలు తెలియజేశారు. విలేకరుల కష్టాలు, కన్నీళ్ళు, వారి జీవితాన్ని చాలా దగ్గరనుండి అధ్యయనం చేసిన వ్యక్తి కంచర్ల అచ్యుతరావు అన్నారు. అందువల్లే ఎవరూ చేయని సాహసోపేత నిర్ణయం 'విలేకరులకు వేతనాలు' ఇవ్వడం అన్నారు.



ఇటువంటి ఆలోచన రావడం సాధారణ విషయం కాదన్నారు. స్వార్థంతో ఆలోచించే నేటి రోజుల్లో 'మీకు నేనున్నానని' భరోసా ఇస్తూ జర్నలిస్టు భుజం తట్టి ఆత్మీయ హస్తాన్ని, సహకారాన్ని అందిస్తూ ఎందరికో ఎండీ అచ్యుతరావు నిలిచారని కొనియాడారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## రాజ్యసభలో డెడికేటెడ్ కెమికల్ పార్కులపై ప్రశ్నించిన ఎంపీ సానా సతీష్ బాబు

**కాకినాడ మనసులో మాట మార్చి 10:** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కేంద్ర బడ్జెట్ 202627లో ప్రకటించిన డెడికేటెడ్ కెమికల్ పార్కుల పథకంపై రాజ్యసభలో ప్రశ్నించారు. ఈ పార్కులు ఎలా ఏర్పాటు చేయబడతాయి, రాష్ట్రాల ఎంపిక విధానం ఏమిటి మరియు ఆంధ్రప్రదేశ్‌కు లభించే అవకాశాలపై వివరాలు కోరారు.ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీమతి అనుప్రియా పటేల్ స్పందిస్తూ, డెడికేటెడ్ కెమికల్ పార్కుల స్థాపనకు సంబంధించిన పథకం ప్రస్తుతం రూపకల్పన దశలో ఉందని తెలిపారు.దేశంలో మూడు డెడికేటెడ్ కెమికల్ పార్కులను గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించ బడింది. ఈ పార్కుల్లో పరిశ్రమలకు అవసరమైన ప్లగ్-అండ్-ప్లే సదుపాయాలు, సాధారణ మౌలిక వసతులు మరియు ప్రాథమిక యుటిలిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.ఈ మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కొంత ఆర్థిక సహాయం అందించగా, మిగతా భాగాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చనున్నాయి. ఈ కెమికల్ పార్కుల ఏర్పాటు ద్వారా భారత రసాయన పరిశ్రమకు వ్యయ పోటీ సామర్థ్యం పెరగడం, పెట్టుబడి వ్యయం తగ్గడం, లాజిస్టిక్స్ సామర్థ్యం మెరుగుపడడం మరియు దేశీయ ఉత్పత్తి పెరగడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే సస్టైనబిలిటీ సర్క్యులర్ ఎకానమీకి కూడా ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు.ఈ పథకం చాలెంజ్ ఆధారిత విధానంలో అమలు చేయబడుతుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, అందులో ఆంధ్రప్రదేశ్ కూడా, కెమికల్ పార్కుల స్థాపనకు ప్రతిపాదనలుసమర్పించవచ్చని మంత్రి తెలిపారు. పథకం తుది మార్గదర్శకాలు సిద్ధమైన తర్వాత రాష్ట్రాల ప్రతిపాదన లను పరిశీలించి తగిన ప్రాజెక్టులను ఎంపిక చేస్తారని వెల్లడించారు.ఈ అంశాన్ని రాజ్యసభలో ప్రస్తావించిన సానా సతీష్ బాబు ఆంధ్రప్రదేశ్‌లో కెమికల్ పరిశ్రమ అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ పథకం ద్వారా మంచి అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## గ్యాస్ సరఫరా పై అపోహాలు వద్దు

**- జెసి టి నిశాంతి**



**అమలాపురం(మనసులో మాట) మార్చి 10:** ఇరాన్ఇజ్రాయిల్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సరఫరాపై కొన్ని అపోహలు సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్నాయని వాటిలో ఎంత మాత్రం వాస్తవం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాశీతి మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్యాస్ కొరత ఎలాంటి పరిస్థితు ల్లోనూ ఉండదన్నారు.గ్యాస్ కంపెనీల ద్వారా సరఫరా సాధారణంగానే కొనసాగు తుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు.కోనసీమ జిల్లాకు ఇరాన్ ఇజ్రాయి ల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ సరఫరా లో ఏ విధమైన కొరత లేదని యధావిధిగా సరఫరా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. గ్యాస్ కొరత వస్తుందని ఉద్దేశంతో వెంట వెంటనే ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని కేవలం 21 రోజులు గడువు లో మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వినియోగ దారులకు సూచించారు. ఆసుపత్రి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరా లో నిలుపుదల ఉండదని ఆమె స్పష్టం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యా హ్నబడి భోజనం, అంగ న్వాడి కేంద్రాలు సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ నిలుపుదల చేసి నట్లు ప్రసార మాధ్య మాలలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవ మని ఆమె వెల్లడించారు. మంగళవారం గ్యాస్ బుకింగ్ పోర్టల్ సాంకేతిక సమస్య లు ఉత్పన్నంకాబడి బు కింగ్లునిలిచిపోయాయని తదుపరి యధావిధిగా పని చేస్తోందన్నారు.అవసరానికి మించి గ్యాస్ సిలిండర్ల ను నిల్వ చేయడం లేదా కొను గోలు చేయడం చేయరాదన్నారు. ప్రభు త్వం , జిల్లా పరిపాలన పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నా యన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలన్నారు.

## మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు...



**కాకినాడ (మనసులో మాట) మార్చి 10..** కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎండి హలీమ్ నాయకత్వములో కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామము, ఏ డి బి రోడ్డు రాపాక గార్డెన్స్ సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ, ఆంధ్రప్రదేశ్ నేత్రుత్వములో నిర్వహించబడుతున్న గ్రీన్ ఫీల్డ్ అంధ బాల బాలికల ఆశ్రమ పాఠశాల లో చదువుచున్న 30 మంది విద్యార్థులకు చికెన్ బిర్యానీ తో మధ్యాహ్నం భోజన ముసు ఎంపీజే సంస్థ మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమానికి షేక్ బషీర్ బేగం తన దివంగత భర్త షేక్ అహమ్మద్ వలి జ్ఞాపకార్థము 3500 రూపాయలు లు ఆర్థిక సహాయం అందజేశారు. భోజనం అనంతరం విద్యార్థులకు బిస్కట్ ప్యాకెట్లు, కూలింగ్ డ్రింకులు అందజేశారు. విద్యార్థులు ఆనందాన్ని వ్యక్త పరిచి ఎంపీజే సభ్యులకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీజే కాకినాడ జిల్లా అధ్యక్షులు హలీమ్ 2 వేల రూపాయలు ఆర్థిక సహాయముతో హాస్టల్ విద్యార్థులకొరకు ఒక బియ్యం బస్తా, నూనె, ఇతర వంట పదార్థాలు హాస్టల్ వార్డెన్ ఎమ్ తిరుమల ప్రసాద్ గారికి అందజేశారు. వీటితో పాటు జిల్లా గౌరవధ్యక్షులు మన్సూర్ విద్యార్థులకు ఆపిల్ పండ్లను పంపిణీ చేశారు. అనంతరము విద్యార్థులను ఉద్దేశించి ఎంపీజే సభ్యులు మాట్లాడుతూ వారి అంతర్గత శక్తులను గుర్తు చేస్తూ ఆధైర్య పడరాదని, లక్ష్య సాధన తో కృషి చేయాలని, వారికి ఎన్నో ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హలీమ్ తో పాటు జనరల్ సెక్రటరీ ఉస్మాన్ షబ్బీర్, గౌరవాధ్యక్షులు మన్సూర్, గౌరవ సభ్యులు కలీమ్, దౌలానా బాషా, అబ్బాస్, పాల్గొన్నారు.

## వానపల్లిలో రూ.2.53 కోట్ల అభివృద్ధి పనులకు

# ఎమ్మెల్యే బండారు శ్రీకారం



**కొత్తపేట మనసులో మాట మార్చి 10 ..** గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మంగళవారం వానపల్లి, రావులపాలెం మండలం పొడగట్లపల్లి,లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వానపల్లి పళ్ళాలమ్మ అమ్మ ఆలయంలో సీజీఎఫ్ నిధులు రూ.18.67 లక్షలు, గ్రామస్తుల విరాళాలు రూ.9.33 లక్షలు కలిపి మొత్తం రూ.28 లక్షలతో నిర్మించనున్న ఆలయ ప్రాకార గోడకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీజీఎఫ్ నిధులు రూ.85 లక్షలతో నిర్మించిన ప్రాకార మండపాన్ని ప్రారంభించారు. అలాగే రావులపాలెం మండలం పొడగట్లపల్లి ఉప్పలపాటి జానకమ్మ అన్నదాన సత్రం నూతన భవనం రూ ఒక కోటి తో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను అభినందించారు. ఆలయం వద్ద రహదారి వెడల్పు, ఇన్ గేట్, ఔట్ గేట్ నిర్మాణ పనులను కూడా చేపడతామని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇక్కడకు వచ్చినప్పుడు ఆలయ అభివృద్ధికి ప్రహరీ గోడ, షెడ్లు, పార్కు నిర్మాణం చేయాలని సూచించారని చెప్పారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. పుష్కరాల నేపథ్యంలో నియోజకవర్గం లోని పుష్కర ఘాట్లు, దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.

తదనంతరం వానపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో చేపట్టిన రహదారి మరమ్మతు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**- యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం**




**తాళ్ళరేవు మనసులో మాట మార్చి 10:** మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంఈఓ లు ఏ. మంగాయమ్మ ఎం. ఉమా కోరారు. మంగళవారం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక సంతపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంవత్సరం రిటైర్ కాబోయే మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. యుటిఎఫ్ తాళ్ళరేవు మండల సహధ్యక్షురాలు నీరజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో .మంగాయమ్మ,ఉమ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, ఉపాధ్యాయులుగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సౌనీ మాట్లాడుతూ కాన్వెంట్లకు దీటుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి తల్లిదండ్రులు ను ఆకర్శించి పాఠశాలలో రోల్ పెంచుకోవాలన్నారు. రాష్ట్రకార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ ప్రతి యుటిఎఫ్ కార్యకర్త రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో పాల్గొని విద్యార్థులను పాఠశాలలో జాయిన్ చేసుకోవాలని తెలియజేశారు. తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్లు సునీత, సౌజన్య, శిరీష లు మాట్లాడుతూ 40 ఏళ్లు దాటి వయస్సు కలిగిన ఉపాధ్యాయులకు వచ్చే ఆరోగ్య సమస్యలు, నివారణ పద్ధతులు గురించి, పాఠశాలలో పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి తీసుకోవాల్సి జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమం లో జిల్లా సహాధ్యక్షురాలు బి.నాగమణి, మండల అధ్యక్షుడు ఎం.తాతారావు, ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వర్ రావు, మురళీకృష్ణ, వీరేంద్ర, డి.ఆర్.పార్వతి, సుల్తానా, ఎం.శ్రీదేవి, 80 మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం నిర్వీర్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు

**- వ్య.కా.స. ఏపీ ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ విమర్శ**



**ఉండి, (మనసులో మాట) 10 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయడానకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ విమర్శించారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు కలి శెట్టి వెంకట్రావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శేఖర్ మాట్లాడుతూ ఉపాధి పథకంలో గాంధీ పేరుని తొలగించి జి రామ్ జి తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. బడ్జెట్లో రూ నాలుగు లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా 90 వేల కోట్లు కేటాయించటం పథకం పట్ల ప్రభుత్వ లా చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కేంద్రం కార్మికుల నడ్డి విరుస్తుందని విమర్శించారు. సమ్మె, ధర్నా, నిరసన, చేయటానికి వీలు లేకుండా చేస్తున్నారని ఎద్దేవ చేశారు. నల్ల చట్టాలు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. టమాట, ఉల్లి, పత్తి, వంటి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఉండదన్నారు. బొక్సైట్ను ఆదాని, అంబానీలు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ తీసుకొచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ భూ సేకరణ చట్టం, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజలకు మేలు చేసే చట్టాలను మోడీ ప్రభుత్వం తుంగలోనికి తొక్కుతుందని విమర్శించారు. హిందుత్వం పేరుతో మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ రాష్ట్రంలో దరిద్రమైన రాజకీయా లు నడుస్తున్నాయని విమర్శించారు. తెదేపా, వైసిపి, జెఎస్పి, మోడీని ప్రశ్నించలేని స్థితిలో ఉన్నాయని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం మనదని గుర్తు చేశారు.

## 14 ఏళ్ళ బాలికలకు హెచ్పీవీ టీకా ను తప్పని సరిగా వేయించాలి

**- డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 10:** పద్నాలుగు ఏళ్ల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం హెచ్పీవీ వ్యాక్సిన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంటేశ్వరరావు అన్నారు. స్థానిక కంబాలపేట అర్బన్ హెల్త్ సెంటర్ లో మంగళవారం హెచ్పీవీ టీకాలను వేసే కార్యక్రమాన్ని డీఎం హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ నేడు భారతదేశంలో ఎంతో మంది ఇబ్బంది పడుతున్న గర్భాశయ క్యాన్సర్ ను నివారించుటకు కేంద్ర ప్రభుత్వం ద్వారా హెచ్పీవీ టీకాను ఉచితంగా వేయడం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ మీ బిడ్డలకు ఈ టీకాను వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంబాలపేట పేట యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుహ్య మల్లాది, యూపీహెచ్సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఏవీ శ్రీనివాస్, గౌతమి జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు, నాల్గవ వార్డు టీడీపీ ఇంచార్జ్ నక్కా చిట్టిబాబు,రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నక్కా దేవీప్రసాద్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి వెల్లంకి జయరామ్, బీజేపీ డైరెక్టర్ తంగెళ్ళ శ్రీనివాస్, బీజేపీ ఓబీసీ కార్యదర్శి డీకే శివశంకర్, జనసేన నాయకుడు దూడల శ్రీనివాస్, గౌతమి జీవకారుణ్య సంఘం డైరెక్టర్ గూటాల



## శానిటేషన్ విభాగంతో మేయర్ సమీక్ష

**డ్రైను కాలువల పూడికతీత పనులను మరింత మెరుగ్గా చేపట్టాలి**

**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి 10):** నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్ కార్యాలయంలోని మేయర్ చాంబర్లో 53, 54 డివిజన్లలో విధులు నిర్వహించే శానిటేషన్ విభాగంతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డ్రైను కాలువల పూడికతీత పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని, డ్రైను కాలువల అడుగు భాగం వరకు సిల్ట్ తొలగించాలని సూచించారు. రోడ్డుపై వేసిన సిల్ట్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అనంతరం ఆయా ప్రాంతాల్లో బ్లీచింగ్ చేయించాలని మేయర్ సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ సమయంలో తప్పనిసరిగా తడి పొడి వ్యర్థాలను విడిగా సేకరించ గలిగినప్పుడే రీసైక్లింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని తెలిపారు. డంపింగ్ యార్డులకు వ్యర్థాలను తరలించే సమయంలో వాహనాలపై పూర్తిస్థాయిలో పట్టాలను కప్పి వ్యర్థాలు రోడ్లపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను మరింత మెరుగ్గా నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలను తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజల నుంచి ఏలాంటి ఫిర్యాదులు రాకుండా మెరుగైన పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని మేయర్ తెలియజేశారు. ముఖ్యంగా దోమల నివారణకు అవసరమైన ఫాగింగ్, స్ప్రేయింగ్, ఆయిల్ బాల్స్ పిచికారీ తదితర అన్ని చర్యలను డివిజన్ల పరిధిలో క్రమం తప్పకుండా చేపట్టి, ప్రజలకు దోమల వల్ల అసౌకర్యం కలవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ సూపరింటెండెంట్ సులోచన, శానిటరీ సూపర్వైజర్ ఆశీర్వాదం, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాలకు పాముల బెడద

**- విద్యార్థులు ఆందోళన**



పెద్దాపురం, (మనసులో మాట) మార్చ్10; పెద్దాపురం మండలం రాజ భూపాలపట్నం జిల్లా పరిషత్ పాఠశాలకు పాముల బెడద అధికంగా ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలకు తరచూ పాములు రావటంతో ప్రమాదకర పరిస్థితులు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని విద్యార్థులు వివరించారు. మంగళవారం ఉదయం ఒక అతిపెద్ద త్రాచు పాము హల్చల్ చేయటంతో విద్యార్థులు పరుగులు తీశారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పరిసర పంట పొలాల నుండి పాములు తరచూ పాఠశాలకు వస్తున్నట్లు స్థానికులు తెలిపారు. పెద్ద పాము హల్చల్ చేయటంతో ఉపాధ్యాయుల కోరికపై స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని, పామును చంపారు. త్రాచు పాము విద్యార్థులపై దాడికి ప్రయత్నించటంతో చంపక తప్పలేదని గ్రామస్తులు తెలిపారు. పాముల బెడద నుండి రక్షించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలని పాఠశాలకు ప్రహరి గోడ నిర్మించాలని ఉపాధ్యాయులు విద్యార్థులు కోరుతున్నారు.

## ఆపదలో ఉన్నవారికి జనసేన పార్టీ అండ

**బాధిత కుటుంబానికి రూ 5 లక్షల జనసేన బీమాను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు**




**భీమవరం, (మనసులో మాట) మార్చ్ 10 :** జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఉన్న వారికి ఏ కారణం చేతనైనా ప్రమాదం సంభవించి మృతి చెందితే వారికి రూ 5 లక్షలు అందిస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం కొణితివాడ గ్రామానికి చెందిన తాడిపత్తి మావుళ్ళమ్మ అనే వృద్ధురాలు కొబ్బరి బొండాలు వలుస్తుండగా కరెంటు షాక్ తగిలి మృతి చెందారు. క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ యరకరాజు హరిహరరాజు నేతృత్వంలో బాధితురాల కుటుంబ సభ్యులకు జనసేన భీమా రూ 5 లక్షల నగదును ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ప్రమాదాలు అనేవి చెప్పి రావని, జాగ్రత్తలు అవసరమని, సభ్యత్వం అనేది ఎంతో ముఖ్యమన్నారు. రూ 400 లతో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు చేసుకోవాలని, సభ్యత్వం చేయించుకోవడం వల్ల రూ 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి

**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 10:** సావిత్రి భాయి పూలే వర్ధంతి కార్యక్రమం మంగళవారం కోరంగి పంచాయతీ సీతారామపురంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కే. ఈశ్వరిబాయి టీ. ఈశ్వరరావు ఏ. బాబురావు తదితరులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆ రోజులలో అనేక అవమానాలను భరించి బాలికలు స్త్రీలకు విద్యను నేర్పించిందని, స్త్రీలు బయటకు రాకూడదు, చదువుకోకూడదు మహిళలకు హక్కులు లేని రోజులలో అప్పుడున్నటువంటి వ్యవస్థను ఎదిరించి ఆమె భర్త ఆమె ఎన్నో ఒడిదుడుకులను కష్టనష్టాలను ఎదుర్కొని బలహీన వర్గాల మహిళలకు చదువు నేర్పించడంలో ముందున్నారని అన్నారు. ఆమె యొక్క త్యాగాలను మనం గుర్తించుకుని ఈ సమాజంలో మహిళలు ఎదుగుదలకు బలహీనవర్గాల ఎదుగుదలకు అందరూ కృషి చేయాలని కోరారు.

## నిరుపేద వంటరి మహిళ కు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ





**అనపర్తి (మనసులో మాట) మార్చి 10:** కర్రి రమేష్ రెడ్డి, కర్రి మధులత దంపతుల కుమార్తె కర్రి రేణుశ్రీ సర్వాణిక తిధి ప్రకారంగా, మంగళవారం పుట్టిన రోజు సందర్భంగా, రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బలభద్రపురం గ్రామంలో, ఉన్న నిరుపేద ఒంటరి మహిళ కు 25 కేజీల బియ్యం , నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడే కాకినాడ లో జరుగుతున్న సమావేశాన్ని జయప్రదం చేయండి..

### జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రాచర్ల రమేష్..



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 10..** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, జిల్లా అధ్యక్షులు సిట్టిబత్తుల కుమార్ రాజా లా ఆధ్వర్యంలో 11వ తేదీ కాకినాడ సూర్య కళామందిర్ లో నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, రాచర్ల రమేష్, పిలుపు నిచ్చారు, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు జరిగే సమావేశానికి వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని అన్నారు.

### బకాయిలు చెల్లించకుండా... ప్యాకేజీలు పెంచకుండా...

# యూనివర్సల్ హెల్త్ స్కీంలో సేవలందించలేం

### - ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ (ఆషా)అల్టిమేటం

**కాకినాడ (మనసులో మాట) మార్చి 10..** ఎన్టీఆర్ వైద్య సేవ నెట్వర్క్ హాస్పటల్స్ బకాయిలు చెల్లించకుండా, ప్యాకేజిల రేట్లు పెంచకుండా యూనివర్సల్ హెల్త్ స్కీంలో భాగస్వామ్యమయ్యేందుకు, సంతకాలు చేయటానికి, సేవలందించేందుకు తాము సిద్ధంగా లేమని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ రాష్ట్రప్రభుత్వానికి అల్టిమేటం జారీచేసింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతూ, చాలా నెలలుగా వివిధ రూపాల్లో రాష్ట్రప్రభుత్వానికి తమ ఆవేదనను ఎన్టీఆర్ వైద్య సేవ నెట్ వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఆషా గొంతు నుండి వినిపిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆషా కార్యవర్గ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేసారు. మంగళవారం విజయవాడలోని డివి మేనర్ ఆషా రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో జరిగింది. ఈ సమావేశం లో తీసుకున్న నిర్ణయాలను జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆషా అధ్యక్షుడు డాక్టర్ కె విజయకుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు విలేఖర్లకు వివరించారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. అసలు పాత బకాయిలను ఎప్పుడు తీరుస్తారో, ఎలా తీరుస్తారో కూడా చెప్పకుండా యూనివర్సల్ హెల్త్ స్కీంను ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధమవుతోందని ఆషా తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. యూనివర్సల్ హెల్త్ స్కీంను ఎలా రూపొందించారో తమకు తెలియదని, అసలు తమను భాగస్వాములను చేయలేదని ఆషా ఆరోపించింది. యూనివర్సల్ హెల్త్ స్కీం రూపకల్పనలో శాస్త్రీయత లోపించిందని, ఆచరణకు సాధ్యంగాని విధానంలో యుహెచ్ సి రూపకల్పన జరిగిందని ఆషా అసంతృప్తిని వ్యక్తంచేసింది. యుహెచ్ సి రూపకల్పనలో తమను ఏ దశలోనూ సంప్రదించలేదని, ఇలాంటి ప్రతిష్టాత్మకమైన పథకాన్ని రూపొందించేటపుడు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలను రూపొందించాల్సి ఉంటుందని ఆషా అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ అభిప్రాయపడ్డారు.

కేవలం క్లినికల్ గా ఉన్న అనుభవం మాత్రమే యు హెచ్ సి వంటి పథక రూపకల్పనకు సరిపోదన్నారు. యు హెచ్ సి విధి విధానాలను రూపొందించటంలో కృషిచేసిన వారిలో దాదాపు అందరికీ క్లినికల్ గా అపారమైన అనుభవం, పరిపాలనాపరమైన అనుభవం మాత్రమే ఉన్నాయే తప్ప వాస్తవంగా నెట్వర్క్ ఆసుపత్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రత్యక్షంగా, పరోక్షంగా జరుగుతున్న ఖర్చుల విషయంలో అంతగా అవగాహన లేదన్నారు. అందుకే ఆషా సభ్యులను లేదా రాష్ట్రప్రభుత్వానికే నచ్చిన ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్య ప్రతినిధులను కమిటిలో నియమించి, వారి సలహా సూచనలతో యుహెచ్సికి రూపకల్పన జరిగి ఉంటే, ఆచరణ సాధ్యమైన విధానం రూపొందిఉండేదని ఆషా అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ అభిప్రాయపడ్డారు.

ఎంతసేపూ కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకంలో కన్నా మెరుగ్గా రాష్ట్రప్రభుత్వం ప్యాకేజీల రేట్లను అమలుచేస్తున్నట్టు చెబుతున్నారని, వాస్తవానికి ఇది సరికాదన్నారు. కేంద్రప్రభుత్వ పథకం కేవలం 20 శాతం నుండి 30శాతం ప్రజలకు మాత్రమే వర్తిస్తుందని, కానీ రాష్ట్రప్రభుత్వ పథకం ప్రస్తుత విధానంలో 100శాతం ప్రజలకు వర్తిస్తుందన్నారు. అలాంటపుడు సహజంగానే ప్యాకేజీల రేట్లు కొంత మెరుగ్గా ఉంటాయన్నారు. అయినా సరే కొన్ని సర్జరీల విషయంలో చేతి చమురు వదులుతోందని ఆషా సభ్యులు అసంతృప్తిని వ్యక్తంచేసారు. ఎన్టీఆర్ వైద్య సేవ లేదా ఆరోగ్యశ్రీ ఏ పేరు పెట్టినా గానీ, ఈ పథకాల్లో 25లక్షల వరకు వైద్య సహాయాన్ని పొందవచ్చని ప్రజలకు ప్రభుత్వాలు చెబుతున్నాయని, ఇది ప్రజలు నమ్మి ఆసుపత్రులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఒక సర్జరీలో ఇంప్లాంట్ ఖరీదే 60వేలు ఉంటే, సర్జరీ ప్యాకేజి అందుకు అనుగుణంగా ఉండకపోవటం చాలా కష్టంగా మారుతోందన్నా, పైకి మాత్రం 25లక్షల వరకు వైద్య సహాయం అని చెబుతున్నారన్నారు. అసలు ప్యాకేజిల రేట్లు ఎలా ఉండాలన్న అంశంలో శాస్త్రీయ విధానంలో, ప్రణాళికాబద్ధంగా రూపొందించిన పుస్తకాన్ని వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ గారికి , ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సిఇఓ గారికి అందించామన్నారు.

ఇంత ఆర్థిక ఇబ్బందులు, నష్టాల్లో ఓటిఎస్ కు ఎందుకు అంగీకరిస్తున్నారని చాలా మంది అడుగుతున్నారని, చచ్చినోడి పెళ్ళికి వచ్చిందే కట్నమన్న సామెతే ఈ ప్రశ్నకు సమాధానమని ఆషా తీవ్ర ఆవేదన వ్యక్తంచేసింది. ఇపుడు తాజాగా రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రతిపాదన ప్రకారం, నెట్వర్క్ ఆసుపత్రులు కొంత డిస్కౌంట్ ఇస్తే, 1000 కోట్లు విడుదలచేస్తామని చెబుతున్నారని, మిగిలింది భవిష్యత్తులో ఎప్పుడు కుదరితే అప్పుడు విడుదలచేస్తామని చెబుతున్నారన్నారు. వడ్డీల భారాన్ని మోయలేక, ఆసుపత్రులను నడపలేక, ఎంతిస్తే అంత తీసుకునే పరిస్థితికి రాష్ట్రప్రభుత్వం తమ నెట్వర్క్ ఆసుపత్రులను బలవంతంగా నెడుతోందని ఆషా రాష్ట్ర కార్యవర్గం తీవ్ర అసహనాన్ని వ్యక్తంచేస్తోంది. నాణ్యమైన వైద్యం పేద వర్గాలకు అందించాలన్న లక్ష్యంతో ప్రారంభమైన ఈ పథకం ప్రభుత్వాల విధానాల వల్ల పూర్తిగా నీరుగారుతోందని, భవిష్యతుల్లో ఈ వైద్య ఖర్చుల భారమంతా ప్రజలపైనే పడుతుందని, ఆషా ఆందోళన వ్యక్తంచేసింది. ప్రజలు, ప్రజాశ్రేయస్సు కోరే అన్ని వర్గాలకు చెందిన మేధావులు ఆలోచించాలని ఆషా విన్నవించింది. విలేకర్ల సమావేశంలో ఆషా కార్యదర్శి డాక్టర్ అవినాష్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నాగమల్లేశ్వరావు, డాక్టర్ గిరి, డాక్టర్ నారాయణరావు పాల్గొన్నారు.

# సమాజంలో క్షతగాత్రులకు సహకారం అందించడం ధర్మం

### - చౌదరి ఫ్రెండ్స్ యూత్ సభ్యుల సహకారంతో వికలాంగునికి వీల్ చైర్ అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, (మనసులో మాట) మార్చ్ 10 :** సమాజంలో ఉన్న క్షతగాత్రులకు వికలాంగులకు అభాగ్యులకు చేతనైన సహకారం అందించడం సకలాంగులుగా మన ధర్మమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో ప్రమాదవశాత్తు కాళ్లు విరిగి నిర్జీవంగా ఉన్న పసల వెంకటేశ్వర రావుకు అవసరమైన వీల్ చైర్ ను టీడీపీ సీనియర్ నాయకులు చిరుకూరి రామకృష్ణ చౌదరి ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సహకారంతో అందజేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ సమాజ సేవ చేయడం నైతిక బాధ్యత అని, మంచి కార్యక్రమం చేపట్టిన యూత్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. చౌదరి మాట్లాడుతూ పసల వెంకటేశ్వరరావు పరిస్థితిని అల్లు శ్రీనివాస్ తెలియజేశారని, మా యూత్ సభ్యుల సహకారంతో అతనికి అవసరమైన వీల్ చైర్ ను అందించామన్నారు. తెలిపారు. యూత్ సభ్యులు మిద్దె శివ, కమల్, గుడిమెట్ల రెడ్డి, పండు, జ్యోయల్, సిద్ధార్థ రెడ్డి, మధు, పాలపర్తి సన్నీ, అల్లు శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, వబిలిశెట్టి రామకృష్ణ, అల్లూరి సుబ్రహ్మణ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**కాకినాడ (మనసులో మాట)మార్చి 10..** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా స్త్రీశిశు సంక్షేమ శాఖ, పి.ఆర్. కళాశాల సంయుక్తంగా పి.ఆర్. ప్రభుత్వ కళాశాల నుండి సెంటర్ వరకు మానవ హారం నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు బేటీ బచావో బేటీ పడావో, బాల్య వివాహాలకు నో చెప్పండి , ఆడబిడ్డను కాపాడండి, చదివించండి , బాలికల విద్యను ప్రోత్సహిద్దాం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరం, అమ్మాయిలు మన సమాజానికి ఆస్తి వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. హెచ్. లక్ష్మి మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్యాభివృద్ధి, బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శిశు లింగ నిర్ధారణ చేయడం చట్ట విరుద్ధమని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించారు. బాలికల రక్షణ, బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో చైతన్యం పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ 112,181 హెల్ప్ లైన్ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, యువత ముఖ్య పాత్ర పోషించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. సంజీవ్ కుమార్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకట రావు, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ఆర్. శై లజ, విమెన్ సెల్ కన్వీనర్ వై. బుజ్జి ,యన్. యస్.యస్. కోఆర్డినేటర్లు , బాలల పరిరక్షణ అధికారులు కె. శ్రీనివాస్, జె. విజయ,చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది చిన్న బాబు, దుర్గా భవాని, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, మహిళా పోలీస్ బొంతు అనూష, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది లక్ష్మి, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ , పి. ఆర్. కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# పునరావాస కాలనీలలో అన్ని సదుపాయాలను పూర్తి చేయాలి



**ఎటపాక( మనసులో మాట) మార్చి 10 :** పోలవరం నిర్వాసితులకు నిర్మించే పనరావాస కాలనీలలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని వాటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎటపాక మండలంలోని నరసింగ పేట ఆర్ అండ్ ఆర్ కాలనీలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు మర్లపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్న శ్రద్ధ పోలవరం నిర్వాసితుల కాలనీ ల నిర్మాణంలో లేదని విమర్శించారు. మండలంలో 5 పునరావాస కాలనీలు ఉంటే వాటిలో ఇంతవరకు పూర్తిస్థాయిలో మాలిక సదుపాయాలు కల్పించలేదని, నిర్మాణాలు పూర్తి చేయలేదని ఆయన అన్నారు. జూన్ నాటికి ముంపు గ్రామాలను కాలనీలకు తరలిస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి విరుద్ధంగా ఉంది. అలాగే పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన భూమికి నీటి వసతి కల్పించాలని, 100% సబ్సిడీతో సోలార్ బోర్లు వేసి డ్రిప్ పరికరాలు అందించాలని కోరారు. వచ్చే వ్యవసాయ సీజన్ కల్లా వాటిని సిద్ధం చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఐ వి, మండల కార్యదర్శి కాకా అర్జున్, మండల కమిటీ సభ్యులు పులుసు బాలకృష్ణ, ఐ పద్మ, పూనెం వెంకట్రావు, గద్దల హుస్సేన్ పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు

### - హెచ్ఎం సుహాసిని

**రాజోలు మార్చి 10 మనసులోమాట:** మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుహాసిని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా యుటిఎఫ్ రాజోలు మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. సుహాసిని అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయినులు, మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినులు పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, రాబోయే కాలంలో విద్యార్థిలందరూ అందరూ అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు. మంచి సమాజాన్ని తయారు చేయాలని సందేశాన్ని ఇచ్చారు. అనంతరం మండల శాఖ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అడబాల కాశి విశ్వేశ్వరరావు, అధ్యక్షులు కె. రాజబాబు, కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఉండవల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్ డి.సత్యనారాయణ, కె. వి. ఎస్.ఎన్.బాబు, కె.మాధవి, జి.పెద్దింట్లమ్మ కె.రోజా రాణి పి.దుర్గా దేవి తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిధులు స్వాహా పై విచారణ



**ముమ్మిడివరం ( మనసులో మాట) మార్చి 10..** కాట్రేనికోన మండలం బ్రహ్మసమేధ్యం పంచాయతీ లో జరిగిన మరుగుదొడ్ల నిధులు స్వాహా పై ఎంపీడీఓ బి. రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ నారాయణలు మంగళవారం విచారణ చేశారు. పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు రూ.55,55 లక్షలు మేర దొడ్డిదారి మళ్ళించారని అభియోగాలు ఉన్నాయి. స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై నాటి కార్యదర్శులు జె.వి. సత్యన్నారాయణ, కె శ్రీనివాస్, ప్రస్తుత కార్యదర్శి కె వి శ్రీనివాస్ లను విచారించారు. నిందితుడు ఇసుకపట్ల నాగేంద్ర చరవాణి స్విచ్ఛాఫ్ లో ఉండటం, అందుబాటులో లేకపోవడంతో విచారణ వాయిదా వేశారు. త్వరలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజానీకం సమక్షంలో సంబందిత కార్యదర్శులు అభియోగదారి కంప్యూటర్ ఆపరేటర్ నాగేంద్ర అందరికీ నోటీసులు జారీ చేసి పూర్తి సమాచారం తో, అన్ని రికార్డులతో హాజరు కావాలని విచారణ అధికారులు అన్నారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## కార్పొరేషన్ కమిషనర్ ని కలిసిన గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు భూపతిరాజు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 10..** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు భూపతిరాజు ఈశ్వర్ రాజు వర్మ (సాయిబాబు రాజు) మంగళవారం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ ను కలిసి గ్రంథాలయానికి రావలసిన బకాయిలు సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణం విడుదల చేయాలని ఈశ్వర్ రాజు కమిషనర్ కు తెలిపారు దీనిపై స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులను పిలిచి అధ్యక్షుడు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి బడ్జెట్లో అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్ స్పందించిన విధానానికి గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కామిషనర్ రాహుల్ మీనా వారిని కలిసి బకాయి ఉన్న 17 కోట్ల గ్రంథాలయ సెస్సు నుండి కొంతమంది మేరకు చెల్లించ మని కోరగా కమిషనర్ వెంటనే స్పందించి చెల్లిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ ఆవరణలో వేసవి దృశ్య పాఠకులకు సౌకర్యార్థం వాటర్ కూలర్ ను ఏర్పాటు చేసి కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి కావలసిన పుస్తకాలను కూడా ఏర్పాటు చేసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చైర్మన్ వెంట సంస్థ కార్యదర్శి పి నాగరాజు, కే కిషోర్, ఎం శ్రావ్య, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 10:** తాళ్లరేవు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అదేవిదంగా పదవ తరగతి పరీక్షలకు హాజరవుతోన్న విద్యార్థులకు వాసవీ క్లబ్ స్టేట్ సెక్రటరీ ప్రగల్లపాటి నాగమణి, క్లబ్ అధ్యక్షురాలు గుండు సీత, కార్యదర్శి కొమ్మూరి రత్న మాల, ట్రెజరర్ సామా అన్నపూర్ణ, తదితరుల చేతులమీదుగా కిట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో మహిళలు సమాన అవకాశాలు పొందేలా, సాధికారత సాధించేవిధంగా ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## జాతీయ మహిళా ప్రజాప్రతినిధుల సదస్సుకు ఉమ్మడి జెడ్పీ చైర్‌పర్సన్ ఎంపిక

**ఏలూరు, మార్చి 10 (మనసులో మాట)..** రాష్ట్ర గ్రామ స్వరాజ్ అభియాన్ (=+ూూ) కార్యక్రమం పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, 2026 మార్చి 11న న్యూఢిల్లీ లో నిర్వహించబడనున్న ఒక రోజు జాతీయ మహిళా ఎన్నికైన ప్రజాప్రతినిధుల సదస్సులో పాల్గొనుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 13 మంది ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులు మరియు 6 మంది పంచాయతీరాజ్ సంస్థల అధికారులను ఎంపిక చేయడం జరిగింది.ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఎంపిక కావడం జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత మరియు పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ఐ

## వీరేశ్వర స్వామి సన్నిధిలో సుందర్ మహరాజ్



**ఐ. పోలవరం మండలం, (మనసులో మాట )మార్చి. 9.** మురమళ్లలో విజయనగరం దత్త సాయి సమర్ధ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సాయి సుందర్ మహరాజ్ మంగళవారం మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. తొలుత వీరికి అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక దర్శనం అందించారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించి వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఏలూరు జిల్లాలో మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మహాప్రస్థానం



**ఏలూరు, మార్చి 10(మనసులో మాట)..** ఏలూరు మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు మృతి పట్ల పలువురు నాయకుడు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాయకులు తెలిపిన వివరాలు ప్రకారం.. 1984,1989లో కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం ఎంపీగా పనిచేశారు. 2004, 2009లో ఏలూరు ఎంపీగా పనిచేశారు. 2013లో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. ఏలూరు జిల్లాలోని గ్రామాలలో సైతం పర్యటించి వారి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి, అభివృద్ధి బాటలో నడిపించిన వ్యక్తి అని కొనియాడారు.

### యర్రవరం గ్రామములో కమ్యూనిటీ సైట్ మధ్యలో నుండి

# ప్రైవేట్ లే అవుట్ లోకి సి సి రోడ్ నిర్మాణం

### - అధికారులకు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ నీరుకొండ సత్యనారాయణ



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 10..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సర్వే నెంబర్ 313/1బి 27ఎకరాల లేఅవుట్ నందు 27 సెంట్లు కమ్యూనిటీ సైట్ గా ప్రజల అవసరాల కోసం గ్రామ పంచాయితీ కేటాయించారని, ఈ కమ్యూనిటీ స్థలం మధ్యలోంచి నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేని ప్రైవేట్ లేఔట్ కు పంచాయితీ సిమెంట్ రోడ్డు వేయించడము పట్ల కూటమి నాయకులు మాజీ సర్పంచ్ నీరుకొడ వీర వెంకట సత్యనారాయణ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి తీర్మానంపై ఆరా తీయగా ఎటువంటి తీర్మానం లేదని కార్యదర్శి తెలిపారని నీరుకొండ సత్యనారాయణ తెలిపారు. ఈ రోడ్డు మధ్యలో సాగునీటి కాలువపై ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డు వేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కొంతమంది కాసులకు కక్కుర్తి పడి ఈ వ్యవహారం నడిపించాలని నీరుకొండ బహిరంగంగా తెలిపారు. గ్రామాలలో ఇల్లు నిర్మాణాలు ఉన్నచోట చాలా చోట్ల రోడ్డు నిర్మాణం చేపట్టవలసి ఉండగా వాటిని పట్టించు కోకుండా అనుమతులేని అక్రమ లేఔట్ లోకి రోడ్డు వేయటంపై ప్రశ్నించారు. నా భార్య నీరుకొండ రామకుమారి మండల జడ్పిటిసి గా పనిచేస్తున్నారని రోడ్డు శంకుస్థాపన చేసే విషయం తెలుపుకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుందని, మేము ఈ గ్రామానికి చెందిన వారిమేనని అన్నారు. గ్రామ ప్రజలతో రోడ్డు నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని ఈ పనికి పూనుకున్నారని విమర్శించారు. ఇదే విషయంపై మంగళవారం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కు జరిగిన విషయంపై కంప్లైంట్ ఇవ్వటం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ధనాన్ని ప్రజాధనాన్ని ప్రైవేటు వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా కొంతమంది అధికారులు నాయకులు పనిచేస్తున్నారని ఇటువంటి పనులను చేపట్టిన అధికారులపై విచారణ జరిపి వారిపై చర్యలు చేపట్టాలని, ప్రజలకు సంబంధించిన కమ్యూనిటీ స్థలాన్ని ఫెన్సింగ్ వేసి ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని ఉన్నతాధికారులను కోరుతున్నామని అన్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టని ఎడల కోర్టును ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా నీరుకొండ సత్యనారాయణ మీడియాతో తెలిపారు.

### ప్రాథమిక పాఠశాల అగ్రహారం లో

# ఘనంగా సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి




**ఉండి, (మనసులో మాట) మార్చి 10 :** ఈరోజు ఉండి ఎంఆర్సి అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ వెంకటరత్నం, ప్రధానోపాధ్యాయులు ఎంపీపీ ఎస్ ఉండి అగ్రహారం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ సమాజం విద్యాభివృద్ధికి పనిచేశారు అనేక అవమానాలకు గురైన ఆవిడ సంకల్పం పట్టుదల తో ముందుకు వెళుతూ సమాజంలో ఉన్న విద్యార్థులు ముఖ్యంగా విద్యార్థినిలు వారు ఎదుర్కొంటున్నా అసమానతలపై పోరాటాలు నిర్వహించి స్త్రీ సమాజ అభివృద్ధికి పోరాడారు అని తెలిపారు యుటిఎఫ్ మండల నాయకులు కె భవాని ప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం అలుపెరగని పోరాటాలు ఎన్నో చేశారు అవమానాలు గురైన వాటిని పట్టించుకోకుండా ప్రతి స్త్రీకి చదువు అందాలి ప్రతి స్త్రీ చదువుకోవాలి అనే ఒక ఆలోచనతో మన దేశంలో మొట్టమొదట స్త్రీలకు స్కూల్ ఏర్పాటు చేసినది సావిత్రిబాయి పూలే అన్నారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ టి రేష్మ, మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ సమాజ స్థాపనకు స్త్రీవిద్యకు సావిత్రిబాయి పూలే ఎలా అయితే పోరాటం చేసిందో సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ విద్యార్థినీలు అలా మరెన్నో విద్యార్థినిల పోరాటాల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం ఉంటుందని విద్యార్థిని సమస్యల కోసం నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాటాలు ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండల కమిటీ సభ్యులు ఎం కళ్యాణి,పాల్గొన్నారు

# ఏడిద జెడ్పీ ప్లస్ స్కూల్ పై విచారణ

### కమిటీ నియామకం - అవకతవకలపై ఫిర్యాదు




**మండపేట (మనసులో మాట ) మార్చ్ 10..** మండపేట మండలం ఏడిద జెడ్పీ హైస్కూల్ ప్లస్ లో అవకతవకలు, నిధులు దుర్వినియోగం పై ఏడిద కు చెందిన కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం విచారణ కమిటీ నియమించింది. ప్రధానోపాధ్యా యురాలు చింతా జయ లక్ష్మి పై ఏడిద గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విచారణకు ఆదేశించారు. పీఎం శ్రీ నిధులు దుర్వినియోగమైనట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. వాటిపై ప్రశ్నించిన ఉపాధ్యాయులకు హెచ్ ఎం షో కాస్ నోటీసులు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కూటమి నాయకులు వేడుకలు చేస్తున్నట్లు ఆరోపించారు. దాత చే నిర్మించిన భవన సదుపాయాలు పర్నిచర్, కంప్యూటర్లు, గ్రంధాలయాలు దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రభుత్వం ముగ్గురు సభ్యుల కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ లో వి సుబ్బరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వి ఎస్ రంగారావు, ఫైనాన్స్ అకౌంట్స్ ఆఫీసర్, బివివి సుబ్రహ్మణ్యం సీఎంఓ ,లను నియమిస్తూ వారికి సహకారిగా ఏ యంఒ పిల్లి రాంబాబు ని నియమించారు. ఈ కమిటీ పాఠశాల వాస్తవ స్థితిగతులు పరిశీలించి ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని గ్రామస్తులు భావిస్తున్నారు.

# నేరాల పట్ల అప్రమత్తతే రక్షణ : సిఐ శ్రీనివాసు



**పిఠాపురం, (మనసులో మాట ) మార్చి 10:** ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న అత్యాధునిక నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన ప్రజా కూడలిలో నేర నివారణ చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం విస్తరిస్తున్న డిజిటల్ అరెస్టులు, ఏటీఎం కార్డు మార్పిడి మోసాలు, ఇతర సైబర్ నేరాల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. చైన్ స్నాచింగ్, మొబైల్ ఫోన్ దొంగతనాలు, మోటార్ సైకిల్ దొంగతనాలు రాత్రి వేళల్లో ఇళ్లలో జరిగే దొంగతనాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించి నేర నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# అంగరలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభం



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) మార్చ్ 10..** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకుమహిళలలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హెచ్. పి. వి వ్యాక్సిన్ ను కపిలేశ్వరపురం మండలం అంగర పిహెచ్సి పరిధిలో 14 ఏళ్ల వయసు కలిగిన 105 మంది బాలికలను గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల అనుమతితో వ్యాక్సినేషన్ వేస్తున్నట్టు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ పి ఎన్ ఎస్ డి రత్నకుమారి తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ ను మూడు నెలలపాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వేయడం జరుగుతుందని అర్హత కలిగినటువంటి బాలికలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించడం ద్వారా వారిలో వచ్చేటటువంటి గర్భాశయ క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చు అని, ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల ఏ విధమైన దుష్పరిణామాలు ఉండవని, ఇది పూర్తిగా ఉచితంగా వేయబడుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంనకు స్థానిక నాయకులు కొమ్మిశెట్టి సుబ్బారావు, సాకా శ్రీనివాసు, కవల కృష్ణ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగరకు చెందిన ఎంపీహెచ్ఈఓ జె.మల్లికార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, హెల్త్ సూపర్వైజర్ ఎం. నాని బాబు స్టాఫ్ నర్సులు ఎం ఎల్ హెచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

### - యుటిఎఫ్

**రాజోలు మార్చి 10 మనసులోమాట:** ప్రభుత్వ బడులను కాపాడుకుందాం అంటూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజోలు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ పిలుపు లో భాగంగా ప్రభుత్వ బడిని కాపాడుకుందాం ఊరి బడిని బతికిద్దాం అనే ఉద్దేశంతో తాటిపాక మఠం గ్రామంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో అమలయ్యే పథకాలు గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా పినపోతు చైత్ర, పినపోతు హర్ష, నీతిపూడి తన్మయిశ్రీ, తోరం తన్విష్, సిర్రా ఇమ్మానుయేల్ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ పొందటం జరిగింది. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి అడబాల కాశీ విశ్వేశ్వర రావు, జిల్లా కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఉండవల్లి శ్రీనివాస్, మండల గౌరవ అధ్యక్షులు రేఖపల్లి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు కె. రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి కట్టా రవి కుమార్, డి.సత్యనారాయణ, కె. వి. ఎస్. ఎన్. బాబు, బి. ఎన్. కె. ఎస్. మూర్తి, మట్టపర్తి రాంబాబు, కె.గణపతి, కె. హేమసుందర రావు, మన్యం దుర్గారావు, కట్టా శ్రీనుబాబు, కె. బి. ఆర్. గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీ కలిసిన వేగుళ్ళ లీలా కృష్ణ



**మండపేట (మనసులో మాట ) మార్చ్ 10..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జి. సాయి ప్రసాద్ ని మంగళవారం రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జి. సాయి ప్రసాద్ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా నీటిపారుదల రంగం పురోగతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్రంలో సాగునీటి వనరుల అభివృద్ధి, రైతులకు మెరుగైన నీటి సదుపాయాలు కల్పించడంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వారితో చర్చించారు.

# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌తో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణ



**మండపేట ( మనసులో మాట ) మార్చ్ 10..** గర్భాశయ ముఖ ద్వారా కాన్సర్‌ను నివారించేందుకు 14 నుంచి 15 ఏళ్లలోపు బాలికల కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ ను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక గొల్లపుంత అర్బన్ హెల్త్ సెంటర్ లో ఏర్పాటు చేసిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వ్యాధి నివారణకు ఉచితంగా వేసే టీకాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తప్పకుండా తల్లిదండ్రులు 14 నుంచి 15 ఏళ్లలోపు తమ బాలికలకు ఈ టీకాలను వేయించాలని కోరారు.అనంతరం టీకాలు వేసిన బాలికలకు ధ్రువ పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకు ఐద్వా నివాళి

### - మహిళా చదువుతోనే దేశ అభివృద్ధి..



పిఠాపురం, (మనసులో మాట) మార్చి 10 :అగ్రహారం సుందరయ్య కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఐద్వా నాయకురాలు కె. మణి పూలే చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ.. ఎన్నో అవమానాలను భరించి మహిళా విద్యకు పునాది వేసిన ధీరవనిత సావిత్రిబాయి అని కొనియాడారు. నేటికీ మహిళలకు సమాన పనికి సమాన వేతనం దక్కడం లేదని, అన్ని రంగాల్లో వారికి రక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం. గంగాభవాని, కృష్ణవేణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ దోపిడీపై 'వర్మ' గళం

పిఠాపురం, (మనసులో మాట) మార్చి 10 : మాజీ శాసనసభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమలు తీరు, కార్పొరేట్ ఆసుపత్రుల ఆగడాలపై వర్మ ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం అందాల్సి ఉండగా, పలు కార్పొరేట్ ఆసుపత్రులు రోగుల నుండి అదనంగా నగదు వసూలు చేస్తున్నాయని వర్మ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ అక్రమ వసూళ్ల పర్వం, నేటికీ కొనసాగుతుండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్తే, పథకం వర్తిస్తున్నా రకరకాల సాకులతో యాజమాన్యాలు డబ్బులు గుంజుతున్నాయని సీఎంకు వివరించారు.

గత రెండు మూడు సార్లుగా చంద్రబాబును కలిసిన ప్రతిసారీ వర్మ ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తుండటం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సామాన్యుల ఆరోగ్య భద్రతపై వర్మ చూపిస్తున్న పట్టుదలపై ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతోంది. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించే అవకాశం ఉంది.

# పిఠాపురంలో ఘర్షణ

## యువకుడిపై బీరు బాటిల్‌తో దాడి



పిఠాపురం, మనసులోమాట మార్చి 10: మద్యం మత్తులో జరిగిన చిన్నపాటి వాగ్వాదం దాడికి దారితీసి ఒక యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన పిఠాపురం పట్టణంలోని ఇందిరానగర్‌లో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇందిరానగర్‌కు చెందిన కొండపల్లి నానిబాబు, అదే ప్రాంతానికి చెందిన కూరపాటి శ్రీను మధ్య మాట మాట పెరిగి వెటకారంగా మాట్లాడుకోవడంతో వివాదం మొదలైంది. ఈ క్రమంలో అక్కడే ఉన్న కూరపాటి శివరామ అనే వ్యక్తి జోక్యం చేసుకుని, "మా వాడినే అంటావా" అంటూ ఆగ్రహంతో బీరు బాటిల్‌తో నానిబాబుపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన నానిబాబును వెంటనే చికిత్స నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో కాకినాడకు

# మంచి ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలి

## - జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్





కాకినాడ (మనసులో మాట) మార్చి 10.. కాకినాడ నగరం స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశవ్యాప్తంగా మంచి ర్యాంకు వచ్చేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ ఆదేశించారు. మంగళవారం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన స్వచ్ఛ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై అవగాహన కార్యక్రమాని జేసీ అపూర్వ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇంటి వద్దనే కంపోస్ట్ యార్డ్‌ను ఎలా ఏర్పాటు చేసుకోవాలి, తడిపొడి చెత్తను వేరు చేసి నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవచ్చనే అంశాలపై కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అవగాహన కల్పించారు. గృహ స్థాయిలోనే చెత్తను వర్గీకరించడం, కంపోస్టింగ్ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచవచ్చని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్‌లో దేశవ్యాప్తంగా కాకినాడ నగరానికి మంచి ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు చెత్త వర్గీకరణ, కంపోస్టింగ్ వంటి చర్యలను విస్తృతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని 233 మంది రిసోర్స్ పర్సన్లకు స్వచ్ఛ సర్వేక్షన్ కిట్స్ ను పంపిణీ జేసీ అపూర్వ భరత్, కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కిట్స్ ద్వారా రిసోర్స్ పర్సన్లు ప్రజల్లో పరిశుభ్రత, చెత్త నిర్వహణ, కంపోస్టింగ్ వంటి అంశాలపై మరింత అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు

# త్వరలో ఆదరణ - 3 పథకం సిద్ధం కానుంది!

## - చైర్మన్ రుద్రకోట సదాశివ



ఉండి, (మనసులో మాట) మార్చి 10 : నాయి బ్రాహ్మణులకు త్వరలో ఆదరణ - 3 పథకం అమలు జరిపేందుకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధం అవుతున్నారని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివ పేర్కొన్నారు. మంగళవారం ఉండి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అన్నమయ్య భవనంలో ఉండి నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ఉండి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మలువలస హరికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివ మాట్లాడుతూ బార్బర్ షాప్ లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా అందకపోతే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. దేవాదాయ శాఖలో కాంప్లెక్స్ లో కూడా నాయి బ్రాహ్మణ బార్బర్ షాప్ లకు షాపులు కేటాయించాలని సంబంధిత ఎండోమెంట్స్ ఉన్నతాధికారులతో మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు. తిరుమల కొండపై నాయి బ్రాహ్మణ సొత్రీ ఏర్పాటు విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి తో మాట్లాడినట్లు చెప్పారు ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. కొంతమంది సభ్యులు ప్రస్తావించిన చూసినట్లు మేరకు ఆయన మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్లకు నిధులు కేటాయించినట్లుగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ కూడా ప్రభుత్వం నిధులు కేటాయిస్తారనె విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు నాగరాజు లంక రత్నాకర్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు మలువలస వీర వెంకట సత్యనారాయణ, మలువల అప్పారావు, ముత్యాలపల్లి రాంబాబు, మల్లువలస రవీంద్రనాథ్, హరికృష్ణ నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ బంగారురావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశివ, డైరెక్టర్ లంకా రత్నాకర్, నాగరాజులను ఉండి నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరఫున ఘనంగా సత్కరించారు.

# టిడ్కో రుణాలు వెంటనే మంజూరు చేయాలి

## - ఉగాది నాటికి గృహ ప్రవేశాలు



మండపేట (మనసులో మాట ) మార్చ్ 10.. ఉగాది పండుగ నాటికి టిడ్కో లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించి ఇళ్లను అందించేందుకు పెండింగ్‌లో ఉన్న బ్యాంకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని బ్యాంకర్లను మెప్మా పీడీ టీ కనకరాజు కోరారు. పురపాలక శాఖ ఉత్తర్వులపై తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం టిడ్కో పెండింగ్ లోన్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా మెప్మా పీడీ టి. కనకరాజు హాజరై కమిషనర్ టీవీ రంగారావు, వివిధ బ్యాంకుల మేనేజర్లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ మెప్మా సిబ్బందిని మూడు బృందాలుగా ఏర్పాటు చేసి బ్యాంకు లోన్లు పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగాది పండుగ నాటికి అంటే ఈ నెల 19 తేదీ వరకు టిడ్కో ఇళ్లలో లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేయించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మెప్మా పీడీ కనకరాజు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రుణాలను త్వరితగతిన మంజూరు చేసి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించాలని బ్యాంకు మేనేజర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెప్మా ఐవీ ఎం. ఫణి, సిఎంఎం పి సుజాత సిఓలు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

# కాకినాడలో కమిషనర్ పర్యటన

## - త్రాగునీటిని వృథా చేయొద్దని ప్రజలకు సూచన





కాకినాడ (మనసులో మాట) మార్చి 10.. కాకినాడ నగర పాలక సంస్థ అందిస్తున్న త్రాగునీటిని ప్రజలు వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచించారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతతో నీటిని వినియోగించాలని ఆయన పేర్కొన్నారు.

మంగళవారం ఉదయం కాకినాడ నగరంలోని శాంతినగర్ ప్రాంతంలో కమిషనర్ సత్యనారాయణ పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా విగ్రహం వద్ద డ్రైనేజీ పై అక్రమంగా టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు గుర్తించిన కమిషనర్, వెంటనే అధికారులను ఆదేశించి అక్రమణలను తొలగింపజేసి డ్రైనేజీని శుభ్రపరిచే చర్యలు చేపట్టించారు.

అనంతరం నందమూరి తారకరామారావు పార్కును కూడా ఆయన సందర్శించి అక్కడి నిర్వహణను పరిశీలించారు. డివిజన్ పర్యటనలో భాగంగా త్రాగునీటితో కార్లను శుభ్రం చేస్తున్న వ్యక్తిని గుర్తించిన కమిషనర్ తీవ్రంగా మందలించి, సంబంధిత ఇంటి యజమానికి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

తదుపరి రెవెన్యూ కాలనీలో ఉన్న కంపోస్ట్ యార్డును పరిశీలించిన కమిషనర్‌కు అక్కడ ఉన్న సమస్యలను సిబ్బంది వివరించారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్‌కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే డైరీ ఫారం సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలో చాలా మంది త్రాగునీటిని ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఇది సరికాదని, వేసవికాలంలో నీటి కొరత రాకుండా ఉండాలంటే ప్రజలు త్రాగునీటిని జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు.

ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, టీపీఎస్ రామ్మోహన్, డీఈ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.



# కుతుకులూరు పి.హెచ్.సి లో ఎచ్.పి.వి.వాక్సినేషన్ కార్యక్రమం

అనపర్తి (మనసులో మాట) మార్చి 10: కుతుకులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఎచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరముల లోపు ఆడపిల్లలు అందరికీ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది. ఈ వ్యాక్సిన్ వల్ల సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్) ను రాకుండా సమర్థవంతంగా నివారించవచ్చు. ప్రతి ఏడాది ఈ క్యాన్సర్ బారిన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అటువంటి క్యాన్సర్ ఈ వ్యాక్సిన్ తో సమర్థవంతంగా నివారించవచ్చు. అందువల్ల ప్రతి తల్లి తండ్రులు తమ పిల్లలకు హెచ్.పి.వి.వ్యాక్సిన్ వేయించాలని కుతుకులూరు వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. మరో వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక వ్యాక్సిన్ యొక్క లాభాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని అనపర్తి మండల వైస్ ఎంపీపీ, కుతుకులూరు పి.హెచ్.సి.చైర్మన్ పులగం బులిరెడ్డి, కుతుకులూరు సర్పంచ్ జి.హేమతులసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులగం తిరుమల రెడ్డి, కర్రి చిన్నారెడ్డి, పులగం దుర్గారెడ్డి, పడాల శ్రీనివాస్ రెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, సత్తి దొరయ్యరెడ్డి, (ఎంపిటీసీ) డి. శ్రీనివాసరెడ్డి, పి. సూర్య నారాయణ రెడ్డి,పి.శేషారెడ్డి, మొదలగు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుతుకులూరు పి.హెచ్.సి. సిబ్బంది, సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పి లు, ఆశాలు పాల్గొన్నారు.


# శ్రీ ఆదిత్య పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





ఎటపాక( మనసులో మాట) మార్చి 10: పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో శ్రీ ఆదిత్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ కడియాల వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎస్సై అప్పల రాజు, సీఐ కన్నప్ప రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. క్రమశిక్షణ, కష్టపడి చదివితేనే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. పాఠశాలలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అతిథులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తణుకులో హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ




తణుకు (మనసులో మాట) మార్చి 10.. తణుకు పట్టణంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ కోసం హెచ్ పీవీ వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కలిగి, తమ పిల్లలకు తప్పకుండా వేయించాలని తణుకు నియోజకవర్గం శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీకి సర్వం సిద్ధం..

## మార్చి 16 నుండి ఏప్రిల్ 15 వరకు ప్రత్యేక డ్రైవ్: కాకినాడ జె.డి. ఆదేశం



పిఠాపురం, (మనసులో మాట)మార్చి 10.. పశువులను వేధించే గాలికుంటు వ్యాధి నివారణకు పశు సంవర్ధక శాఖ సమాయత్తమైంది. పిఠాపురం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం కాకినాడ పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఆ శాఖ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. సమీక్షలో జె.డి. మాట్లాడుతూ, మార్చి 16వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక మందులను అందించాలని అధికారులను ఆదేశించారు. పశువైద్య సిబ్బంది నేరుగా రైతుల వద్దకు వెళ్లి, క్షేత్రస్థాయిలో టీకాలు వేయాలని సూచించారు. పశువుల ఆరోగ్యంపై రైతులకు అవగాహన కల్పించాలని, ఏ ఒక్క పశువు కూడా టీకా తీసుకోకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు, సహాయ సంచాలకులు, మండల వైద్యాధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



## పిఠాపురం లో హెచ్.పి.వి టీకా కార్యక్రమం ప్రారంభం

**పిఠాపురం,( మనసులో మాట ) మార్చి 10:** బాలికలు, మహిళ ల ఆరోగ్య రక్షణ కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత హెచ్.పి.వి టీకా కార్యక్రమాన్ని చేపట్టిందని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మి రమణారావు అన్నారు. మంగళవారం పిఠాపురం పట్టణం మంగయ్యమ్మారావుపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్.పి.వి టీకా కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ.. బాలికలకు చిన్న వయసులోనే ఈ టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందన్నారు. టీకాలపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, 14 నుండి 15 ఏళ్ల వయస్సు గల బాలికలందరికీ తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ఈ టీకా వేయించాలని కోరారు. అనంతరం ఆమె ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి, రోగులను పలకరించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పిఠాపురం టౌన్ వైస్ చైర్మన్ బాలిపల్లి అనిల్, కౌన్సిలర్ రాయపురెడ్డి పావని రాజా , నాయకులు బుద్ధాల సతీష్, బొజ్జా లోవరాజు, కే. సుందర్ కుమార్, వనం వీరబాబు, గరగ అయ్యప్ప, బొచ్చుల శ్రీను, పలువురు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సావిత్రి పూలే వర్ధంతి





**తణుకు (మనసులో మాట) మార్చి 10.** ఆల్ ఇండియా పూలే అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా తణుకులో పెద్ద వంతెన సమీపం లో ఆల్ ఇండియా పూలే అంబేద్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది పొట్ల సురేష్ సావిత్రి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ పలు విషయాలు సావిత్రిపులే ను ఉద్దేశించి మాట్లాడారు. పీడిత జాతుల్ని నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. జాతులు తమ బానిస స్వభావాన్ని విడనాడి తిరగబడాల్సిన అవసరం ఉంది అని పొట్ల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ సత్యనారాయణ పండు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తణుకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించిన సెక్రటరీ చోడే గోపి జాయింట్ సెక్రెటరీ గొల్లపల్లి అంబేద్కర్, ముప్పిడి సుబ్బయ్య, పొట్ల విజయకుమార్,కౌరు వెంకటేశ్వరరావు, ఐ. వి. ధనాల అప్పారావు,పుల్లేశ్వరరావు మరియు న్యాయవాదులు నివాళులర్పించారు.

## పుష్కరాలకు ముందుగానే
# పోలవరం పూర్తి





**ఏలూరు జిల్లా, పోలవరం మార్చి 10(మనసులో మాట)..** పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ కు ఆధునిక దేవాలయం అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు రాష్ట్రంలో చారిత్రక ఘట్టమైన గోదావరి పుష్కరాలకు ముందే, పోలవరం పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.మంగళవారం ఆయన ప్రాజెక్టు పనులను, ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా.. ఇంజనీరింగ్ నిపుణులు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరం పూర్తి చేయడం ద్వారా ఇటు ఉత్తరాంధ్ర అటు రాయలసీమకు గోదావరి జలాలు అందించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయబోతున్నామని చెప్పారు. ఈ మహా యజ్ఞం ద్వారా రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా చేయడమే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయంగా ఆయన పేర్కొన్నారు. అలాగే పోలవరం సహా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ఓ క్రమపద్ధతిలో పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామన్నారు.

ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ఇప్పుడు పెద్ద పీట వేసి, అవి పూర్తి అయ్యేలా చేసింది, చేస్తోంది కూటమి ప్రభుత్వమే.. అని ఆయన చెప్పారు.



ప్రాజెక్టు నిర్మాణాలకు సంబంధించి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా, రాజీ పడే ప్రసక్తే ఉండకూడదని చంద్రబాబు సూచించిన విషయాన్ని రామానాయుడు గుర్తు చేశారు.

గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం అయింది. దాన్ని సరి చేస్తే సరిపోతుంది అని నిపుణులు చెప్పినా

నాణ్యత, ప్రజా భద్రత విషయంలో రాజీ పడకూడదనే, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. సి డబ్ల్యూ సి డిజైన్స్ ప్రకారమే పోలవరం పనులు జరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ నిపుణుల కమిటీ సూచనలు, ప్రమాణాలు పాటిస్తూ పనులు చేస్తున్నామన్నారు. ఈ పనులను పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిత్యం పర్యవేక్షిస్తుందని..రామానాయుడు అన్నారు.

అలాగే ప్రాజెక్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు కేంద్రానికి తెలియజేస్తున్నట్లు చెప్పారు.

కొత్త డయాఫ్రం వాల్ 1372 మీటర్లకు గానూ, 1300 మీటర్లు నేటికి పూర్తయిందన్నారు. ఈ నెలాఖరికి మొత్తం పూర్తవుతుందన్నారు. ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచేలా వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని చెప్పారు. ప్రాజెక్ట్ అనుసంధాన పనుల్లో ముఖ్యమైన కుడి, ఎడమ కాలువలను ఈ ఏడాది జూన్ కల్లా పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. నిర్వాసితుల నష్ట వరిహారానికి సంబంధించి నాడు 2016లో రూ.700 కోట్ల పరిహారం అందించిన ఎ.ు న త చంద్రబాబుదే అన్నారు. మరలా కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు దపాలుగా 1900 కోట్లు పంపిణీ చేసి నిర్వాసితులకు అండగా నిలిచారన్నారు. నిర్వాశితులను కొంత మంది మధ్యవర్తులు మీకు మావల్లే పరిహారం అందింది అంటూ మోసం చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చిందని, మధ్యవర్తుల విషయం లో అధికారులు కఠినం గా వ్యవహరించాలని సూచించారు. నిర్వాసితులు కూడా ఇలా మోసానికి పాల్పడే వారిపట్ల జాగ్రత్త గా ఉండాలని సూచించారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై సూచనలు, సలహాలు, విమర్శలు, డిమాండ్స్ వస్తున్నా, వాటిని మనస్ఫూర్తిగా స్వీకరిస్తామని మంత్రి రామానాయుడు చెప్పారు. ప్రాజెక్ట్ నిర్మాణ నాణ్యత పై గాని, భద్రతా ప్రమాణాలు పాటించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన నొక్కి వక్కాణించారు. మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈ ఎన్ సి నరసింహ మూర్తి, ప్రాజెక్ట్ అడ్మిన్ అభిషేక్, మరియు కాంట్రాక్టు ఏజెన్సీ ల ప్రతినిధులు, ఇతర ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

## టీడీపీలో గ్రూపుల వివాదం - టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల

**కాకినాడ (మనసులో మాట) మార్చి 10..** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతోందని అందుకు తమ ఇద్దరి కూటమి నేతల పరస్పర సహకారం వల్లే ఇది సాధ్యమవుతుందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ విలేకరులతో సమావేశం నిర్వహించి రాష్ట్రంలో జరుగుతున్న రెండేళ్ల పాలన ప్రగతిపై వివరించారు.

ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు 6వేల కిలోమీటర్ల సిసి రోడ్లు 15 వేల కిలోమీటర్ల బీటీ రోడ్లతో పాటు రాజధాని అభివృద్ధి పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం గా జరుగుతూనే ఉన్నారు నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు అమలు చేసేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని చెప్పారు. విశాఖలో జరిగిన సమిట్లో ఉద్యోగాలు కల్పనకు అలాగే 16 వేలు డిఎస్సి ద్వారా ఉద్యోగాలు, వందల సంఖ్యలో పోలీసు ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. జల్ జీవన మిషన్ ద్వారా 24 వేల కోట్లు కేంద్రం నుంచి విడుదల అయిన నిధులలో 2400 కోట్లు మాత్రమే గత వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. జల్ జీవన్ మిషన్ నిధులను సకాలంలో వినియోగించుకోవడంతో రాష్ట్రంలో 90 లక్షల గృహాలకు మంచి నీటి కనెక్షన్ ఇవ్వలేకపోయామని చెప్పారు. తిరిగి డిప్యూటీ సీఎం పవన్ చొరవతో ఆ పథకాన్ని పునరుద్ధరించి పనులు ప్రారంభించామని జ్యోతుల వెల్లడించారు. మూడో విడతలో రోడ్ల నిర్మాణం ప్రారంభమైందని



రాష్ట్రంలో అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని జ్యోతుల చెప్పారు.

ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పిల్లి అనంతలక్ష్మి, నురుకుర్తి వెంకటేశ్వర రావు, పిల్లి సత్యనారాయణమూర్తి పెంకే శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబి, కొల్లాబత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రూరల్లో ఇరు గ్రూపుల బాహాబాహి

కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఇన్చార్జిల నియామక విషయంలో ఇరువురు గ్రూపుల మధ్య ఎప్పటినుంచో వివాదం రేగుతోంది. ఆ వివాదం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఇరు గ్రూపులు మధ్య బయటపడింది. ఒక గ్రూపుపై ఒకరు కేకలు వేసుకుంటూ సమావేశం నుంచి అర్థాంతరంగా బయటకు వచ్చారు. దీంతో ఇరువు వర్గాల మధ్య కొంతసేపు పెనుగులాట జరిగింది. విలేకరుల సమావేశం ముందు టీడీపీ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంకు సంబంధించి సమన్వయ కమిటీ సమావేశం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కమిటీ సమావేశానికి కో- ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ గ్రూపులు హాజరయ్యాయి. సమావేశంలో జరుగుతుండగా నవీన్ కుమార్ ప్రసంగించిన తర్వాత చిక్కాల రామచంద్ర మాట్లాడారు. తిరిగి కటకంశెట్టి బాబీ కూడా ప్రసంగించారు. తర్వాత కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతుండగా బాబీ వర్గీయులు సమావేశం నుంచి వెళ్లిపోవడంతో పిల్లి గ్రూపు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. బాబీ మాట్లాడుతుండగా తామంతా ఉన్నామని తమ నేత పిల్లి మాట్లాడుతుండగా వారు వెళ్లిపోవడం ఏంటని ప్రశ్నించారు ప్రశ్నించారు. ఆ విధంగా కొంతసేపు ఇరు గ్రూపుల మధ్య వివాదం రేగింది. బాబి గ్రూపునకు చెందిన ఒక మహిళను పిల్లి మనుషులు అడ్డుకున్నారని ఒక్కసారిగా వివాదంతో రాయడంతో ఒకరిపై ఒకరు అరుపులు కేకలు వేసుకున్నారు. దీంతో ఆ మహిళ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్'కు కన్నీటి పర్యంతో ఫిర్యాదు ద్వారా వివరించింది. దీనిపై ఆయన స్పందిస్తూ అన్నీ తెలుసుకుంటానని విచారణ చేసి తగు చర్యలు చేపడతామని ఆమెకు నవీన్ బదిలించారు.



## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై
# ఉక్కుపాదం మోపండి
### - గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ

**పల్నాడు, మార్చి 10,( మనసులో మాట):** చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ పేర్కొన్నారు. మంగళవారం వార్షిక తనిఖీ లలో భాగంగా చిలకలూరిపేట పట్టణం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన గుంటూరు రేంజ్ ఐజీ ,పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు పాల్గొన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిర్మూలించుటకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం,సరఫరా కేసుల్లో ఉన్న పాత, కొత్త నేరస్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను పసిగట్టి వారి కార్యకలాపాలను కట్టడి చేసి గంజాయిని సమూలంగా నిర్మూలించి గంజాయి రహిత జిల్లాగా పల్నాడు జిల్లాను తీర్చిదిద్దాలని, గంజాయి వినియోగం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించాలని ఆదేశించారు.రౌడీ షీటర్ల ఆగడాలను అరికట్టే విధంగా వారి వివరాలను బట్టి వారికి జియో ట్యాగింగ్ చేసి, ఎప్పటికపుడు వారి కదలికలను పసిగడుతూ వారు ఎటువంటి నేరాలలో పాల్గొనకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఎవరైనా తరచుగా నేరాలలో పాల్గొన్న, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించినా వారిపై పీడీ యాక్ట్ అమలు చేసి, కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక దృష్టి సారించి సామాజిక మాధ్యమాల్లో అసత్యమైన, అసభ్యకరమైన, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలపై చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇతర ప్రాపర్టీ నేరాలు, హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలు, దోపిడీలు వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి, వాటిని నియంత్రించడానికి ప్రణాళికలను రూపొందించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఇన్చార్జి డిఎస్పి ఎం. హనుమంతరావు, చిలకలూరిపేట పట్టణ సిఐ రమేష్ , ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్తి నాణ్యత ప్రమాణాలతో రహదారి నిర్మాణం చేపట్టాలి - చింతమనేని



**దెందులూరు నియోజకవర్గం, పెదపాడు మార్చి 10 (మనసులో మాట)..** పెదపాడు మండలంలోని పునుకొల్లు గ్రామం నుంచి పెదపాడు వెళ్లే రహదారి మరియు నాయుడుగూడెంలో చేపట్టిన పలు సిసి రోడ్ల నిర్మాణ పనులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు మంగళవారం పరిశీలించారు. రహదార్ల నిర్మాణంపై పలు అంశాలను ఇంజనీరింగ్ సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. పూర్తి నాణ్యత ప్రమాణాలతో రహదారి నిర్మాణం చేపట్టాలని సూచించారు. పునుకొల్లు నుండి పొలాల మీదగా మండల హెడ్ క్వార్టర్ అయిన పెదపాడు వెళ్లే రహదారి, పెదపాడు పునుకొల్లు తోటగూడెం గ్రామాల ప్రజలకు మరియు రైతులకు ఉపయోగకరంగా ఉండేలా రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతుంది తెలిపారు. ఇరిగేషన్ కాలువ వెంబడి ఉన్న కట్టడాలు బ్రిటిష్ కాలం నాటివి కావడంతో అవి పాడైపోయి ఉన్నాయి వాటికి క్రొత్త అంచనాలు తయారు చేసి ఆధునీకరణ పనులు కూడా త్వరలో చేపట్టడం జరుగుతుంది తెలిపారు.

## కిడ్నీ అపరేషన్ భాదితురాలికి మంత్రి సాయం



**తణుకు (మనసులో మాట) మార్చి 10..** పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం తేతలి గ్రామానికి చెందిన వీరవల్లి ధనలక్ష్మి (59) గతంలో కిడ్నీ అపరేషన్ జరగడం వల్ల వైద్యులు ఒక కిడ్నీ ని తొలగించడం జరిగింది, నిరు పేద కుటుంబం ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం గ్రామంలో జరిగిన సాఫ్ సమావేశంలో లో భాధితులు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుబాష్ ని కలిసి తమ పరిస్దితిని వివరించారు. వెంటనే వారి పరిస్థితి చూసిన మంత్రి వాసంశెట్టి సుభాష్ సాఫ్ టీం వారితో 30000 రూపాయల చెక్ ను భాదితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు గుబ్బల రాజేష్ , గుత్తుల వాసు , చొల్లంగి వెంకటరమణ , విజయ్ శెట్టి కండిబోయిన, గుబ్బల రామకృష్ణ,గూడూరి రాజేష్ ,జక్కంశెట్టి ప్రసాద్,కడలి సురేష్,ముషిని సురేష్, కుడిపూడి సామ్రాట్, వాసంశెట్టి ప్రసాద్, భగవాన్ గారు తదితరులు పాల్గొన్నారు.

# తణుకులో సావిత్రి పూలే వర్ధంతి కార్యక్రమం






**తణుకు (మనసులో మాట)మార్చి 10..** తణుకు పట్టణం లో సావిత్రి పూలే వర్ధంతి సందర్భంగా వావిలాల సరళ దేవి ఆధ్వర్యంలో స్థానిక పాత ఊరు వంతెన వద్ద ఉన్న జ్యోతిరావు పూలే సావిత్రి పూలే విగ్రహాల వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు వెనకబడిన వారికి నిమ్న జాతుల వారికి ముఖ్యంగా మహిళల జీవితాల్లో చదువు అనే చది వెలుగును నింపిన ఆశాజ్యోతి అని ఈనాడు ప్రతి ఆడపిల్ల చదువుకుని ఉన్నారంటే ఆనాడు ఆ తల్లి మనకు చదువు అనే ఆయుధాన్ని అందించిన చదువుల తల్లి అని ఆ ఆదర్శ దంపతులకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకి పెద్ద పేట వేస్తూ అనేక పథకాలతో ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల వెంకట రమేష్, సావిత్రిబాయి పూలే అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## పోలీస్ అంటే సేవా దృక్పథం అని,ట్రైనింగ్ పొందుతున్న సిబ్బంది

# ఆధునిక సాంకేతికత పై పట్టు సాధించాలి

### - ఏలూరు రేంజ్ ఐజి





**ఏలూరు జిల్లా, పెదవేగి మార్చి 10 (మనసులో మాట)..** పెదవేగి లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రాన్ని ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి. అశోక్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ... పోలీసు వృత్తి అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది సమాజానికి సేవ చేసే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు.చిత్తూరు జిల్లాకు చెందిన 142 మంది ట్రైనీ కానిస్టేబుల్స్‌తో ఆయన ముచ్చటించి, వారికి దిశా నిర్దేశం చేశారు.పోలీస్ వ్యవస్థ లోకి వస్తున్న యువత అంతా కొత్త రక్తం లాంటి వారని, శిక్షణా కాలంలో శారీరక దృఢత్వంతో పాటు కొత్త చట్టాలపై, దీటీా, దీటీా పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. నేటి కాలంలో ఒక డ్రోన్ కెమెరా ఇద్దరు ముగ్గురు పోలీసులు చేసే పనిని సులభతరం చేస్తుందని, అందుకే ట్రైనీలు కంప్యూటర్లు, ఐటీ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవడంపై ఎక్కువ మక్కువ చూపాలని కోరారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ విభాగంలో పట్టు సాధించాలని హితవు పలికారు. వివిఐపి/విఐపి బందోబస్తులు లేదా స్టేషన్ విధుల్లో ఉన్నప్పుడు ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ధైర్య సాహసాలతో పాటు క్రమశిక్షణను కలిగి ఉండాలని తెలిపారు.పోలీస్ సేవలు కూడా 24/7 అందుబాటులో ఉంటాయని, ఆపదలో ఉన్నవారికి మొదట గుర్తుకు వచ్చేది పోలీసేనని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.ఇటీవల ఏలూరులో జరిగిన జాతర బందోబస్తులో ట్రైనీలు చూపిన చాకచక్యాన్ని ఐజి ప్రత్యేకంగా అభినందించారు.

గ్రామ పరిధిని బట్టి ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయబడ తాయని, శాంతి భద్రతల పరి రక్షణకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఉండే అధికారాలను కలిగి ఉంటారని వివరించారు.డిటిసి డీఎస్పీ ప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు ఆకుల రఘు, రామారావు, ఆర్.ఐ కృష్ణంరాజు మరియు శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.





## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊటుకూరు మహేందర్ రెడ్డి

**నెల్లూరు /గూడూరు (మనసులో మాట):** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం పార్టీ కార్యాలయంలోని ఊటుకూరు దంపతులు జగనన్న సేవ సమితి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి ఊటుకూరు మహేంద్ర రెడ్డి, ఆయన సతీమణి గూడూరు జడ్పిటిసి సభ్యులు, వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు ఊటుకూరు యామిని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఊటుకూరు దంపతులు జగన్మోహన్ రెడ్డితో ప్రత్యేక రాజకీయ చర్చలు జరిపారు, రానున్న ఎన్నికల్లో తమ పార్టీ ప్రణాళికలపై చర్చించారు, ప్రజల్లో వైఎస్ఆర్సిపి పార్టీపై ఎనలేని ప్రేమ ఉందన్నారు, ఇప్పటికీ జగనన్న అంటే ప్రజలే పరుగులు తీస్తున్నారు అన్నారు, టిడిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు జగన్ దృష్టికి తీసుకువచ్చారు, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికి లెక్కలు చూపిస్తామని ఊటుకూరు దంపతులకు జగన్ మోహన్ రెడ్డి భరోసా కల్పించారు, ప్రజలు ముందుకి వెళ్లి సమస్యలు పరిష్కారానికి అధికారులతో పోరారండి, టిడిపి తో భయపడొద్దు, గుర్తుపెట్టుకునే విధంగా మనం చేస్తాము అని భరోసా కల్పించారని ఊటుకూరు దంపతులు తెలిపారు. జగనన్న వీరందరినీ ఆప్యాయంగా పలకరించడం జరిగింది.గూడూరు నియోజకవర్గ క్షేమ సమాచారాలు వీరినించి తెలుసుకోవడం జరిగింది.ఊటుకూరు దంపతులు వెంట ఈదులపల్లి సుబ్బా నాయుడు కందుకూరు సర్పంచ్ యనమల శ్రీనివాసులు గూడూరు మండల మహిళా అధ్యక్షురాలు, కొమ్మనేటూరు గ్రామ సర్పంచ్ పాలెపు వెంకటమ్మ ఆమె భర్త వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా ఎస్సి విభాగ ప్రధాన కార్యదర్శి పాలెపు గోపాలయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు తదితరులు ఉన్నారు.



## గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళ

### - కాపాడిన పోలీసులు

### -112 కాల్ కు వెంటనే స్పందించిన కొవ్వు టౌన్ పోలీసులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 10:** కొవ్వూరు టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు 40 ఏళ్ల మహిళ ప్రయత్నించింది. అయితే ఆమె భర్త 112 కాల్ కు చేయటంతో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు వెంటనే కొవ్వూరు టౌన్ ఇన్స్పెక్టర్ స్పందించారు. తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని చాకచక్యంగా మహిళ ప్రాణాలను రక్షించారు. మహిళ ప్రాణాలు కాపాడిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.





## అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ ఆరు గంటల్లో లభ్యం

**అమలాపురం( మనసులోమాట) మార్చి 10:** తప్పిపోయిన బాలిక ఉదంతంలో అమలాపురం పట్టణ పోలీసులు అత్యంత వేగంగా స్పందించి, కేవలం ఆరు గంటల వ్యవధిలోనే విద్యార్థి ని ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసును ఛేదించిన పోలీసు యంత్రాంగాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అయినవిల్లి మండలానికి చెందిన ఓ విద్యార్థిని అమలాపురంలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. మంగళవారం ఉదయం 9 గంటలకు పరీక్ష కని ఇంటి నుండి బయలుదేరిన సదరు విద్యార్థిని తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆందోళన చెందిన బాలిక తండ్రి వెంటనే అమలాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పట్టణ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో విచారణ ప్రారంభమైంది. అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ స్వయంగా ఈ దర్యాప్తును పర్యవేక్షించారు. బాలిక ఆచూకీ కోసం ఎస్సై శ్రీనివాసు, ఎస్సై కిషోర్ బాబులతో రెండు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి, బాలిక కదలికలను ట్రాక్ చేశారు. పక్కా సమాచారంతో కేవలం 6 గంటల్లోనే బాలిక ఎక్కడ ఉందో గుర్తించి, ఆమెను సురక్షితంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి కేసును త్వరితగతిన ఛేదించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు. డీఎస్పీ ప్రసాద్, సీఐ వీరబాబ ఎస్సైల పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం

## రాజా మహిళా జూనియర్ కళాశాల భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ప్రతి ఇంటిలోనూ రాజా కాన్వెంట్ విద్యార్థులు ఉంటారని వ్యాఖ్యానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### కాన్వెంట్ అనే పదమే తెలియని రోజుల్లో విద్యను అందించిన రాజా కాన్వెంట్

**గోకవరం (మనసులో మాట), మార్చి 10 :** 46 సంవత్సరాలుగా ఉన్నతమైన విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న రాజా పబ్లిక్ స్కూల్ యాజమాన్య సేవలు మరువలేనివని జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గోకవరం మండల కేంద్రంలోని స్థానిక రాజా మహిళా జూనియర్ కళాశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 1980లో 11 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 1500 మంది విద్యార్థులతో దిగ్విజయంగా ముందుకు సాగడానికి విద్యా సంస్థ అధినేత ప్రకాష్ రావుకు ధనాపేక్ష లేకపోవడమేనని ఎమ్మెల్యే అన్నారు.



**రాజా మహిళా జూనియర్ కళాశాలకు శ్రీకారం**

రాజా మహిళా జూనియర్ కళాశాలకు తనవంతు కృషిని అందించడం జరుగుతుందన్నారు. 46 సం,, లుగా కార్పొరేట్ విద్యా సంస్థను నడిపించిన ఘనత రాజ పబ్లిక్ స్కూల్ కే చెందుతుందన్నారు. నూతనంగా మహిళా కళాశాల కోసం రెండు ఎకరాలు స్థలం గ్రామ పెద్దలను ఆశ్రయించడం రాజా కాన్వెంట్ నిస్వార్థ సేవలకు నిదర్శనమన్నారు. గోకవరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతీ ఇంటిలోనూ రాజా కాన్వెంట్ విద్యార్థులు ఉంటారని, అప్పటి నుండి ఇప్పటి వరకూ అత్యుత్తమ విద్యను అందించడంలో రాజా కాన్వెంట్ కు ఎవరూ సాటిరారన్నారు. తమకు మాతృ భూమి ఎంతో రాజా కాన్వెంట్ కూడా అంతేనని గ్రామ ప్రజలు ఎంతో గర్వంగా తెలిపారు. రాజాలో చదివారు ఉన్నత స్థితికి చేరారు

రాజా కాన్వెంట్ లో చదివిన విద్యార్థులు డాక్టర్లగాను, ఇంజినీర్ల గాను, వ్యాపార వేత్తలగాను, రాజకీయంగా అగ్రగామిగా వెలుగొందుతున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

**అలరించిన విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు**

రాజా కాన్వెంట్ విద్యార్థులు సాంస్కృత కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత శ్రీనివాసరావు, జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మంగరౌతు రామకృష్ణ, గోకవరం మాజీ సొసైట్ చైర్మన్ దాసరి తమ్మన్న దొర, మాజీ జడ్పీటీసీ పాలూరి బోసుబాబు, సర్పంచ్ కొమరం శ్రావణి, బత్తుల సత్తిబాబు, మండిగ గంగాధర్, గళ్ళ రాము, కోటా సూరిబాబు, ఆచంట రాజు, పాలాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు






## వరిలో సుడిదోమ, కాండం తొలిచే పురుగుపై

# అప్రమత్తంగా ఉండాలి

### - పిఠాపురం మండల వ్యవసాయ అధికారి గంగాధర్



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 10:** మండలంలోని రాపర్తి,భోగాపురం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి గంగాధర్ రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి పంటలో సుడిదోమ కాండం తొలిచే పురుగు ఆశిస్తున్నట్లు గుర్తించామని, వీటి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.రైతు లకి పలు సూచనలు చేసారు..

## 12న మంత్రి లోకేష్ జువ్వలదిన్నె రాక...

## సాగర్ డిఫెన్స్ శంకుస్థాపన



**నెల్లూరు బ్యూరో ( మనసులో మాట)మార్చి 10:** తెలుగుదేశం పార్టీ యువ నేత, మంత్రి నారా లోకేష్ మార్చి 12వ తేదీ బోగోలు మండలం జువలదిన్నె ఫిషింగ్ హార్బర్ కు విచ్చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద 29 ఎకరాలలో సాగర్ డిఫెన్స్ ఏర్పాటు చేస్తున్నారని, సాయంత్రం 4 గంటలకు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ గారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు తో కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందబోతున్నదని, మరిన్ని పరిశ్రమలు కూడా రానున్నాయని తెలిపారు. తిప్ప సెంటర్ వద్ద నారా లోకేష్ కి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానిద్దామని, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
బుధవారం 11 మార్చి 2026


# వై .ఎస్.షర్మిల చేపట్టిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ యాత్ర

## పాల్గొన్న పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో నిత్యం ఆమె వెంట ఉంటూ యాత్ర విజయవంతం చేయుటలో కాంగ్రెస్ పార్టీ సైనికులవలే భాగస్వాములై విజయవంతంగా నాల్గవ షెడ్యూల్ పూర్తి చేసుకున్న సందర్భంగా అమలాపురం వద్ద షర్మిల రెడ్డి గారిని కలిసిన ఉపాధీహామీ పరిరక్షణ యాత్ర కమిటీ సభ్యులు (పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి)మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టా రామిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రీడా విభాగపు చైర్మన్ +ఎయా కమలాకర్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి తదనశీతరం వారు మాట్లాడుతు ఎపిసిసి రథసారధి వై .యస్.షర్మిలా రెడ్డి గారు ఫిబ్రవరి 2 న అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం బండ్లపల్లి నుండి మొదలు పెట్టిన ఉపాధీహామీ పరిరక్షణ 4 వ షెడ్యూల్ ఈ రోజు ముగిసింధీ.ఈ యాత్రలో ఉపాధీహామీ కార్మికులు వారి బాధలను, ఈ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని షర్మిలమ్మ కు వివరిస్తున్నారు. ప్రజలంధరు కుడా రాష్ట్రవ్యాప్త పర్యటనలో వైఎస్ షర్మిల రెడ్డి గారి మీధ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు మీద ఎవిధముగా అభిమానం,ప్రేమ , అనురాగాలు చూపిస్తున్నారో అధే విధముగా చూపిస్తున్నారు. మల్లి 5 వ షెడ్యూల్ 13 వ తేది నుంచి ప్రారంభం అవుతుంది అని అన్నారు





## ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే

పలమనేరు మార్చి 10( మనసులో మాట)రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరుల కోసం పలమనేరు మున్సిపాలిటీలోని గడ్డూరు కాలనీ నందు మస్జిదే నూర్, పాత మసీద్ వద్ద ఏర్పాటు చేసిన "ఇఫ్తార్ విందు"లో పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ పాల్గొనడం జరిగింది..పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ మాట్లాడుతూ.... పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్నవారికి ఇఫ్తార్ విందు చేయించడం ఇస్లాంలో అత్యంత గొప్ప సత్కార్యంగా భావించబడుతుందని ఉపవాసం ఉన్నవారి కోసం ఇఫ్తార్ చేయించిన వారికి ఆ ఉపవాసం చేసినవారికి లభించే పుణ్యఫలంతో సమానమైన ప్రతిఫలం అల్లాహ్ ప్రసాదిస్తాడని ప్రవక్త ముహమ్మద్ ఉపదేశించారని "ఇఫ్తార్" విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ముస్లిం మైనార్టీలు ఐక్యతతో ముందుకు సాగాలని తనకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలిచిన నిలుస్తున్న ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓబి పనులను వేగవంతం చేయండి..

### - మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య.



**ధర్మవరం మార్చి 10 (మనసులో మాట)** ఆర్ఓబి పనులను ఆర్ అండ్ బి అధికారులు, ఆర్ఓబి కాంట్రాక్టర్లు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ తన ఛాంబర్ లో వారితో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఎన్నో పనుల మీద పట్టణంలో వెళుతుంటారని అటువంటి వారికి ఆర్ఓబి పనులు జరగకపోవడం వలన ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని వారు తెలిపారు. అంతేకాక ఎక్కడబడితే అక్కడ గుంతలు ఉండడం వల్ల ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. తదుపరి ఎర్రగుంట వైయస్సార్ సర్కిల్ వద్ద కూడా చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని కట్టడి చేసే బాధ్యత ఆర్ఎన్బి అధికారులదేనని వారు స్పష్టం చేశారు. ప్రజల నుండి ఫిర్యాదులు అందక ముందే పనులు పూర్తిచేసేలా వెంటనే చర్యలు చేపట్టాలని వారు ఆదేశించారు.

## బకాయిలు చెల్లించకుండా... ప్యాకేజీలు పెంచకుండా...

### - యూనివర్సల్ హెల్త్ స్కీంలో సేవలందించలేం
### - ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ (ఆషా)అల్టిమేటం



**ధర్మవరం; మార్చి10 (మనసులో మాట)** ఎన్టీఆర్ వైద్య సేవ నెట్వర్క్ హాస్పటల్స్ బకాయిలు చెల్లించకుండా, ప్యాకేజిల రేట్లు పెంచకుండా యూనివర్సల్ హెల్త్ స్కీంలో భాగస్వామ్యమయ్యేందుకు, సంతకాలు చేయటానికి, సేవలందించేందుకు తాము సిద్ధంగా లేమని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ రాష్ట్రప్రభుత్వానికి అల్టిమేటం జారీచేసింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతూ, చాలా నెలలుగా వివిధ రూపాల్లో రాష్ట్రప్రభుత్వానికి తమ ఆవేదనను ఎన్టీఆర్ వైద్య సేవ నెట్ వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఆషా" గొంతు నుండి వినిపిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆషా కార్యవర్గ సభ్యులు, ఆశా అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేసారు. మంగళవారం విజయవాడలోని డివి మేనర్ ఆషా రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో జరిగింది. ఈ సమావేశం లో తీసుకున్న నిర్ణయాలను జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆషా అధ్యక్షుడు డాక్టర్ కె విజయకుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు విలేఖర్లకు వివరించారు.ప్రజలు, ప్రజాశ్రేయస్సు కోరే అన్ని వర్గాలకు చెందిన మేధావులు ఆలోచించాలని ఆషా విన్నవించింది. విలేకర్ల సమావేశంలో ఆషా కార్యదర్శి డాక్టర్ అవినాష్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నాగమల్లేశ్వరావు, డాక్టర్ గిరి, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు సామాజిక, ఆర్థిక, విద్య

# అన్ని రంగాల్లో రాణించాలి

## ఇంటికో మహిళా పారిశ్రామిక వేత్తను చేయాలన్నదే నేడు బాబు లక్ష్యం

## ఈ - సైకిళ్ళు, బ్యాంకు లింకేజీ రుణాల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు మార్చి 10( మనసులో మాట):** ఆర్థికంగా సామాజికంగా పురుషులతో సమానంగా మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తేనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఎలక్ట్రానిక్ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ....మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. దాంతోపాటు ప్రతి మహిళ ఓ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే నేడు చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకొని విరివిగా రుణాలు సైతం అందిస్తున్నామన్నారు. కాబట్టి మహిళలుసామాజిక,ఆర్థిక,రాజకీయ, విద్యా రంగాలలో పురుషులకు ధీటుగా రాణించాలని ఆయన సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే రాష్ట్ర దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా సుస్థిరంగా ఉన్నప్పుడే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.రాబోయే ఎన్నికల్లో సైతం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలబడి అభివృద్ధి,సంక్షేమానికి అనంతరం మున్సిపల్ పరిధిలోని 508 స్వయం సహాయక సంఘ గ్రూపులకు రూ.69.10 కోట్ల బ్యాంక్ లింకేజి, సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ప్రోగ్రామ్ ద్వారా 75 మందికి రూ. 1.65 కోట్లు, ఇద్దరు లబ్ధిదారులకు ఉచితంగా ఎగ్ కార్ట్స్ ను ఆయన పంపిణి చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీకి చెందిన 258 మంది లబ్ధిదారులకు ఈ- సైకిళ్లను ఆయన అందజేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఇలా ఉండగా అసెంబ్లీ సమావేశాల కారణంగా ఈ నెల 8న మహిళా దినోత్సవం రోజున ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆ వేడుకను ఈ సందర్భంగా జరుపుకున్నారు. దీంతో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, డిఆర్డిఏ పీడి శ్రీదేవిల ఆధ్వర్యంలో గ్రూప్ మహిళలు కేక్ ను కట్ చేసి వేడుక జరుపుకున్నారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న ఆర్పీలు, మున్సిపల్ సిబ్బందిని ఈ సందర్భంగా వారు సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి,మెప్మా అధికారి బాబా, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు గిరి, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా, నాగరాజు, కిరణ్, బిఆర్సి కుమార్, క్రిష్ణ మూర్తి,మదన్, శ్రీధర్, భాస్కర్ యాదవ్, సుధాకర్, డైరెక్టర్ నదీమ్, మేదర వెంకటరమణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షణ



**కడప, మార్చి 10( మనసులో మాట):** కడప నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ రాకేష్ చంద్ర నేడు మార్నింగ్ విజిట్‌లో భాగంగా నగరంలోని 14వ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల అటెండెన్స్ మస్టర్‌ను తనిఖీ చేసి, నగరంలో పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు మరియు కార్మికులకు సూచించారు.

**ట్యాక్స్ చెల్లింపులపై ప్రజలకు అవగాహన**

అదేవిధంగా సింగపూర్ టౌన్షిప్ ప్రాంతంలో ప్రాపర్టీ ట్యాక్స్ మరియు వాటర్ ట్యాక్స్ చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పన్నులు బకాయిలుగా ఉన్న ఇంటి యజమానులకు నీటి కనెక్షన్లు తొలగించే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

**నీటి నాణ్యత పరిశీలన**

తదుపరి ఎన్జీవో కాలనీలో నేరుగా ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి అందుతున్న నీటి సౌకర్యాల గురించి ఆరా తీశారు. అలాగే కార్పొరేషన్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని వాటర్ టెస్టింగ్ టూల్స్ ద్వారా అక్కడికక్కడే పరీక్షించి నీటి నాణ్యతను పరిశీలించారు. నగరపాలక సంస్థ అందిస్తున్న వివిధ సౌకర్యాల గురించి కూడా ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఈఈ విజయ భాస్కర్ ఇతర అధికారులు మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వము మ్యాచింగ్ గ్రాంట్

# విడుదల చేయకపోవడం శోచనీయం

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి, మార్చి 10( మనసులో మాట):** కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా విడుదల చేయాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయని కారణంగా కేంద్ర ప్రభుత్వము తన వాటాగా విడుదల చేసిన నిధులు బ్యాంకు ఖాతాలలో మురుగుతూ ఉండడం దురదృష్టకరం, శోచనీయం అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ 66 కీలకమైన కేంద్ర ప్రాయోజిత పథకాల కింద కేంద్ర ప్రభుత్వము తన వాటాగా విడుదల చేసిన 6260 కోట్ల రూపాయలు ఖర్చు కాకుండా మూలుగుతూ ఉండడం శోచనీయమని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద 784 కోట్ల రూపాయలు,పీఎం ఆవాస్ యోజన పథకం కింద 649 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి సడక్ యోజన,లింక్ రోడ్ల పథకం కింద 442 కోట్ల రూపాయలు,రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద 452 కోట్ల రూపాయలు,వైద్య విద్యాభివృద్ధి కింద 389 కోట్ల రూపాయలు ఖర్చు కాకుండా ఆయా బ్యాంకు ఖాతాలలో మూలుగుతూ ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా విడుదల చేయాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడమే ఇందుకు కారణం.రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు ఇది పరాకాష్ట.అప్పులు తెచ్చుకోవడంలో ఉన్న శ్రద్ధ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయడంలో లేకపోవడం గర్హ నీయం. ఇదేనా సంపద సృష్టి అంటే అని తులసిరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేయకపోతే కేంద్ర ప్రభుత్వము తదుపరి విడతగా ఇచ్చే నిధులు విడుదల చేయదు.వచ్చే సంవత్సరం కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయింపులు తగ్గిపోతాయి. ఇప్పటికైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ ను వెంటనే విడుదల చేసి మొత్తం నిధులను సద్వినియోగం చేసి సకాలంలో వినియోగ ధ్రువీకరణ పత్రాలను కేంద్రానికి సమర్పించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు చిన్నకోట్ల నాగరాజు, వినయ్, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రక్కన ఉన్న చింత చెట్లు నరికివేత

పలమనేరు మార్చి 10 ( మనసులో మాట) : చెన్నై బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న చింతమాండ్లను కొంతమంది అక్రమార్కులు రాత్రికి రాత్రే కోసి వేయడం పరిపాటిగా మారింది. మొదుల్ల పైన మట్టిని పోసినారు. ఎవరు కూడా గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉంటుంది. పలమనేరు పెద్ద చెరువు కట్టపై ఉన్న ఎన్నో ఏళ్ల నాటి చింత చెట్లను కోసి వేసినారు. ఈ విషయాన్ని ఆర్ అండ్ బి ఏ ఈ ఆది కేశవులను వివరణ కోరగా.. ఆ చింతమాండ్లను ఎవరు కోశారో తన దృష్టికి రాలేదని తెలిపారు. తాను ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. చింతమాండ్లను ఎవరు కోశారో తెలియదన్నారు. తాను పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.





## పేద ప్రజల ఆరోగ్యానికి

# కొండంత అండ..

## కడపలో భారీగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి

**కడప, మార్చి 10( మనసులో మాట):** కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు మానవీయ కోణంలో ఒక భారీ కార్యక్రమం జరిగింది. అనారోగ్య సమస్యలతో పోరాడి, భారీ వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 82 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ. 79,79,695 విలువైన చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తోంది. వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న నిరుపేద కుటుంబాలకు జవీ=ఖీ ద్వారా అందుతున్న ఈ ఆర్థిక సాయం ఒక గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. గతంలో వైద్యం కోసం చేసిన అప్పుల నుండి ఈ నిధులు బాధితులకు ఉపశమనం కలిగిస్తాయని, కష్టకాలంలో ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ కష్టాన్ని గుర్తించి ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనారిటీ సంయుక్త కార్యదర్శిగా అబ్దుల్ సుభాన్



**కడప, మార్చి 10( మనసులో మాట):**మాజీ ముఖ్యమంత్రి జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మైనార్టీ సంయుక్త కార్యదర్శిగా అబ్దుల్ సుభాన్ నియమించడం జరిగింది. ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయం లో కడపవైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన అబ్దుల్ సుభాన్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 49 వ డివిజన్ ఇంచార్జి మధు రెడ్డి నాయకుల దస్తగిరి.

## పట్టణములో జ్వరాలు ప్రబలకుండా

# తగిన జాగ్రత్తలు చేపట్టాలి

### - డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాగ్యలక్ష్మి



ధర్మవరం మార్చి 10 (మనసులో మాట) పట్టణములో జ్వరాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని డిప్యూటీ డిఎంహెచ్వో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీవో హోం నందు అర్బన్ ఆశా కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు దోమల నివారణ పై అవగాహన పెంచాలని, ప్రస్తుతం ఎండాకాలం ఉన్నందున వడదెబ్బ గూర్చి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, పిల్లలు ఎండలో ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగరాదని వారు తెలిపారు. ప్రతి ఆశా కార్యకర్త ఏ నేములు తమ తమ పరిధిలో ఉన్న ప్రజలకు అవగాహన కార్యక్రమాలను కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ యూపీహెచ్ఎస్సి మెడికల్ ఆఫీసర్ లు, ఎం ఏ ఎల్ ఆర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సి వోలు, ఎంవో అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక





# కొత్త గవర్నర్‌కు ఘనస్వాగతం

**హైదరాబాద్, మార్చి 10:** తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన శివప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనస్వాగతం లభించింది. కొత్త గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐటీ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి (లేదా రామకృష్ణారావు), డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విమానాశ్రయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, గవర్నర్ భారీ భద్రత నడుమ నేరుగా రాజ్‌భవన్ (లోక్‌భవన్)కు చేరుకున్నారు.

### నేడు ప్రమాణ స్వీకారం?

నూతన గవర్నర్ బాధ్యతలు స్వీకరించేందుకు వీలుగా రాజ్‌భవన్‌లో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న శివప్రతాప్ శుక్లా, గతంలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా కూడా సేవలందించారు. తెలంగాణ రాజకీయ, పరిపాలన పరిణామాల దృష్ట్యా కొత్త గవర్నర్ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రభాకర్‌రావుకు 'సుప్రీం' ఊరట!



**హైదరాబాద్,మార్చి10 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు లభించింది. ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించాల్సిందేనన్న జస్టిస్ నాగరత్న ధర్మాసనం సాక్ష్యాలు, ఆధారాలు ట్యాంపర్ చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తెలిపింది. సాక్షులను ప్రభావితం చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందని ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ఎక్కడికి వెళ్లకూడదని ధర్మాసనం పేర్కొంది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావు గత డిసెంబర్ నెలలో సిట్ ఎదుట లొంగిపోయారు. ఆయన్ని కస్టోడియల్ ఇంటరాగేషన్ చేసేందుకు సిట్‌కు సుప్రీంకోర్టు అనుమతించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. హైదరాబాద్ పోలీస్ జాయింట్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, దర్యాప్తు అధికారి వెంకటగిరి విచారించారు. ప్రభాకర్ రావు వినియోగించిన జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాల సమాచారం గురించి పలు ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావును గత డిసెంబర్ నెల 19 వరకు పోలీస్ కస్టడీలోనే ఉంచి విచారించారు. సిట్ కార్యాలయంలో అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సిట్ విచారణలో తన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌ల్లాంటి డివైజ్‌ల పాస్‌వర్డ్‌లు తనకు గుర్తు లేవని ప్రభాకర్‌రావు చెప్పడంతో సుపరిచితమైన పది ఆప్షన్లను ఎంచుకొని పాస్‌వర్డ్‌లను గుర్తించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆయనకు స్పష్టం చేసింది. ఆ ప్రయత్నంలోనే ప్రభాకర్‌రావు కొన్ని పాస్‌వర్డ్‌లను చెప్పడంతో ఆయా డివైజ్‌లను తెరిచి ఎఫ్?ఎస్?ఎల్?లో డేటాను రిట్రీవ్ చేయడంపై సిట్ దృష్టి సారించింది. వాటిల్లోని డేటాను తొలగించినట్లు ఎఫ్?ఎస్?ఎల్? విశ్లేషణలో తేలింది. అదే విషయమై నాడు సిట్ ప్రశ్నిస్తే డివైజ్‌ల్లోని తన వ్యక్తిగత సమాచారాన్ని మాత్రమే తొలగించానని ప్రభాకర్‌రావు వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలంలో వాస్తవమెంత అని తెలుసుకునేందుకు జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాలను లోతుగా విశ్లేషించడంపై సిట్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# ఎఫ్‌డీఐపై కేంద్రం కీలక నిర్ణయం

### నిబంధనల సవరణకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, మార్చి 10:** 2020లో లద్దాఖ్‌లోని గల్వాన్ లోయ వద్ద భారత్-చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణల తర్వాత కేంద్రం 'ప్రెస్ నోట్-3'ని అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటి సరిహద్దు దేశాల కంపెనీలు భారత్‌లో పెట్టుబడి పెట్టాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉండేది. తాజాగా ఈ నిబంధనల్లో కొంత సడలింపు కల్పించడం ద్వారా పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, భారత్‌లో మొత్తం ఎఫ్‌డీఐలో చైనా వాటా కేవలం 0.32 శాతం (2.51 బిలియన్ డాలర్లు) మాత్రమే ఉన్నప్పటికీ, రెండు దేశాల మధ్య వాణిజ్యం మాత్రం భారీగా పెరుగుతోంది. గత ఏడాది వాణిజ్య లోటు 99.2 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం.

### దివాలా పరిష్కార ప్రక్రియ వేగవంతం

కేబినెట్ భేటీలో మరో కీలక నిర్ణయం కూడా తీసుకున్నారు. కంపెనీల నిర్వహణ, దివాలా పరిష్కార ప్రక్రియలను (IBC) మరింత వేగవంతం చేసేందుకు చట్ట సవరణలకు ఆమోదం తెలిపారు. దివాలా పరిష్కారానికి పట్టే సమయాన్ని తగ్గించడం ద్వారా వ్యాపార వాతావరణాన్ని మరింత సులభతరం (Ease of Doing Business) చేయడమే దీని లక్ష్యం. దీనికి సంబంధించిన సవరణ బిల్లును బడ్జెట్ సమావేశాల రెండో భాగంలో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ మార్పుల ద్వారా విదేశీ పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పెంచవచ్చని కేంద్రం భావిస్తోంది.

# 2,3 తేదీల్లో టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్

### బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

**హైదరాబాద్, మార్చి 10 :** హైదరాబాద్‌లో జరగనున్న 13వ ఆసియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ కు సంబంధించిన బ్రోచర్‌ను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,దుద్దిళ్ల శ్రీధర్ బాబులు కలసి విడుదల చేశారు. సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, తెలంగాణను దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో టెక్స్‌టైల్ రంగంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగే సదస్సు ద్వారా దేశీయ-అంతర్జాతీయ టెక్స్‌టైల్ పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, నిపుణులు ఒకే వేదికపైకి రావడం ద్వారా తెలంగాణలో టెక్స్‌టైల్ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమావేశాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 2, 3 తేదీల్లో హైదరాబాద్‌లో లో నిర్వహించనుంది. మావేశంలో టెక్స్‌టైల్ రంగంలో సస్టైనబిలిటీ, సాంకేతికత, సరఫరా వ్యవస్థల అభివృద్ధి, గ్లోబల్ మార్కెట్ల అవకాశాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదనంగా, ఏప్రిల్ 4న వరంగల్‌లోని పరిశ్రమల సందర్శన కూడా నిర్వహించనున్నారు. సమావేశం ద్వారా తెలంగాణను టెక్స్‌టైల్, అపారెల్ మరియు ఫుట్‌వేర్ తయారీకి అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలియజేశారు.



# మూడేళ్లలో పంచాయతీలకు శాశ్వత భవనాలు!

### హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమీక్ష

**హైదరాబాద్, మార్చి 10:** రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయ తీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో భాగంగా మంగళవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులు, మంత్రులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించా రు. బీసీ సంక్షేమ శాఖ అధికారులతో భేటీ అయిన డిప్యూటీ సీఎం.. హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆదే శించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో (ఏటీసీ) ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు త్వరలోనే ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ పూర్తిగా గిరిజన ఏజెన్సీల ద్వారానే జరగాలని, ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎకో మరియు టెంపుల్ టూరిజంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందన్నారు.

### కేంద్ర నిధులపై పట్టు పట్టాలి: మంత్రి సీతక్క

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల పెండింగ్‌లో ఉన్న నిధుల కోసం అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి, రాష్ట్రానికి రావాల్సిన వాటాను సాధించాలని పేర్కొన్నారు.

### జూన్ 2 నాటికి మహిళా శక్తి భవనాలు

రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న 'ఇందిరా మహిళా శక్తి భవనాలను' తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నాటికి ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. 99 రోజుల ప్రణాళికలో పంచాయతీరాజ్ శాఖ అగ్రస్థానంలో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వేసవిలో సాగు, తాగునీటి సమస్యలు రాకుండా వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే!

- తెలంగాణను మేటి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం!
- పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం..
- ఆదాయ మార్గాలపై దృష్టి
- అధికారులపై మంత్రి జూపల్లి ఆగ్రహం



**హైదరాబాద్, మార్చి 10 :** తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ క్రాంతి వల్లూరి, ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా పర్యాటక బ్రాండింగ్, ప్రమోషన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశిం చారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో పర్యాటకులు సులభంగా చేరుకునేలా తక్షణమే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఈ బోర్డులపై కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, విశిష్టతను కూడా క్లుప్తంగా వివరించాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి, వాటికి దీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ప్రసిద్ధ పర్యాటక కేంద్రాల్లో 'హంపి థియేటర్ల'ను నిర్మించి, మన భాష, సంస్కృతిని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పర్యాటక శాఖ బస్సుల నిర్వహణపై మంత్రి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల ప్యాకేజీల రద్దు వల్ల ఆదాయం తగ్గిందన్న అధికారుల వివరణపై స్పందిస్తూ.. కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసిన బస్సులను నిరుపయోగంగా ఉంచడం వల్ల ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందని మండిపడ్డారు. ఇతర రూట్లలో స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి ఆదాయాన్ని పెంచాలని ఆదేశించారు. హరిత హోటళ్ల నిర్వహణ, ఫుడ్ కోర్టులు, వ్యూ పాయింట్ల వద్ద పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

### 84 ప్రాజెక్టుల పురోగతిపై నిఘా

ప్రభుత్వ, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద కొనసాగుతున్న 84 పనుల పురోగతిని మంత్రి ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. టెండర్ల దశలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి, నిర్మాణాలు ప్రారంభించాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై రోజువారీ నివేదికలు తెప్పించుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న పర్యాటక స్థలాల్లో వెల్నెస్ సెంటర్లు, అమ్యూజ్‌మెంట్ పార్కులు వంటివి ఏర్పాటు చేసి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని మంత్రి సూచించారు.

# భూ సర్వేలో 'రోవర్ల' విప్లవం

### బడ్జెట్ సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, మార్చి 10:** రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా మార్చి, రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన 2026-27 బడ్జెట్ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన శాఖలకు సంబంధించిన నిధుల అవసరాలు మరియు భవిష్యత్ ప్రణాళికలను డిప్యూటీ సీఎంకు వివరించారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, అత్యాధునిక 'రోవర్' పరికరాలతో భూముల సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇప్పటికే మండలానికి ఒకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామని, వచ్చే బడ్జెట్‌లో మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. ముఖ్యంగా 'నక్షా' (మ్యాప్) లేని 373 గ్రామాల్లో త్వరలోనే రీ-సర్వే చేపట్టబోతున్నామని, దీని కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ఒక ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. దీనివల్ల రైతులకు కార్యాలయాల చుట్టూ తిరిగే పని తప్పుతుందని, పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పంచాయతీ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలి

గ్రామస్థాయిలో అభివృద్ధి పనులపై కలెక్టర్ చిత్రా మిశ్రా సమీక్ష

నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలి

ప్రజాపాలన నాటికి భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలి




**కరీంనగర్, మార్చి 10:** జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతిపై డీ ఆర్ డీ ఓ.. ఎం పీ డీ ఓలు.. పీ ఆర్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులతో చేపట్టిన గ్రామ పంచాయతీ.. అంగన్వాడీ.. పాఠశాల.. ఇతర భవనాల నిర్మాణాల్లో వేగం పెంచాలని సూచించారు. ఇంకా ప్రారంభం కాని పనులపై ఎం పీ డీ ఓలు.. తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్థల కొరత ఉన్న గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి.. అనువైన భూమిని వెంటనే గుర్తించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో సర్పంచ్.. కార్యదర్శి.. ఏ ఈ.. డీ ఈ.. ఎం పీ డీ ఓల సమన్వయంతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవన నిర్మాణాల్లో ఎదురయ్యే సాంకేతిక.. ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా స్లాబ్.. రూఫ్ లెవల్ కు చేరుకున్న భవనాలను త్వరితగతిన పూర్తి చేసి.. రాబోయే ప్రజాపాలన కార్యక్రమంలో ప్రారంభించేలా సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రభుత్వ భవనాల నిర్మాణ లక్ష్యాన్ని నిర్దేశించుకుని పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.. డీ ఆర్ డీ ఓ శ్రీధర్.. పీ ఆర్ ఈ ఈ రహమాన్.. ఎం పీ డీ ఓలు.. డీ ఈలు.. ఏ ఈలు పాల్గొన్నారు.


# అందరి భాగస్వామ్యంతో ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై సీఎస్ రామకృష్ణారావు సమీక్ష

12న నూతన ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులు

అభివృద్ధి.. సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశం

నిజామాబాద్ జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు




**నిజామాబాద్, మార్చి 10:** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో అందరినీ భాగస్వాములు చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సూచించారు. ఈ నెల 12వ తేదీన నూతనంగా ఎన్నికైన సర్పంచులు.. మున్సిపల్ వార్డు సభ్యులు.. చైర్మన్లు.. మేయర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలు.. 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు.

## ప్రజాప్రతినిధులు.. అధికారుల సమన్వయం అవసరం

పంచాయతీ రాజ్.. గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్.. మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టీ కే శ్రీదేవి.. సెర్ప్ సీఈఓ దివ్య.. ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు.. ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తున్న విషయాన్ని సీఎస్ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు.. కేంద్ర పథకాలు.. సామాజిక రుగ్మతల నివారణ.. విద్యా.. వైద్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఈ శిక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా 15 వేల మందికి శిక్షణ

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామ పంచాయతీలు.. 110 మున్సిపల్ సంస్థల్లో ఉన్న 15,000 మంది ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు.. ఎంపీలు.. ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్యేలను ఆహ్వానించాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు ఫైళ్ల క్లియరెన్స్.. పారిశుధ్య పనులను విజయవంతంగా నిర్వహిస్తున్న కలెక్టర్లను రామకృష్ణారావు అభినందించారు.

## నిజామాబాద్ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇన్ చార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ వెల్లడించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్.. డిప్యూటీ మేయర్.. కార్పొరేటర్లతో పాటు బోధన్.. ఆర్మూర్.. భీంగల్ మున్సిపాలిటీల ప్రజాప్రతినిధులకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచులకు మరో వేదికలో మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. శిక్షణ పొందే వారికి అవసరమైన మెటీరియల్.. ఐడీ కార్డులు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు.. సీపీఓ రతన్.. మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ.. ఉమా మహేశ్వర్.. గంగాధర్ పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో రణరంగం

- లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపాటు!
- ఐదుగురు ఇరాన్ కమాండర్ల హతం..
- బాలిస్టిక్ క్షిపణిని కూల్చిన సౌదీ
- అమెరికాతో చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్ ఘాటు ప్రకటన..
- యుద్ధం ఆగదన్న నెతన్యాహు



**బీరూట్/టెహ్రాన్, మార్చి 10:** పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అంతకంతకూ ఎగిసిపడుతున్నాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) భీకర దాడులకు దిగింది. 'ఆపరేషన్ రోరింగ్ లయన్'లో భాగంగా బీరూట్‌లో జరిపిన మెరుపు దాడుల్లో ఐదుగురు సీనియర్ ఇరాన్ కమాండర్లను హతమార్చినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. హెజ్‌బొల్లాకు నిధులు చేరవేసే మాజిద్ హసినితో పాటు ఇంటెలిజెన్స్ విభాగం కమాండర్లను అంతం చేయడం ద్వారా ఆ సంస్థ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని స్పష్టం చేసింది.

## సౌదీపైకి క్షిపణి దాడి.. అడ్డుకున్న దళాలు

యుద్ధం గల్ఫ్ దేశాలకు కూడా పాకుతోంది. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరం లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని సౌదీ దళాలు విజయవంతంగా కూల్చివేసాయి. రాజధాని రియాద్‌పైకి వచ్చిన రెండు డ్రోన్లను కూడా అడ్డుకున్నట్లు సౌదీ రక్షణ శాఖ వెల్లడించింది. ఇరాన్ దురాక్రమణ చర్యలు ప్రాంతీయ శాంతికి విఘాతం కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది.

## అమెరికా చర్చల ప్రతిపాదన తిరస్కరణ

వాషింగ్టన్‌తో దౌత్య చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి తేల్చి చెప్పారు. గతంలో చర్చలు జరుగుతున్న సమయంలోనే అమెరికా తమపై దాడులకు దిగిందని, ఆ చేదు అనుభవాల దృష్ట్యా ఇకపై చర్చలు తమ అజెండాలో లేవని స్పష్టం చేశారు. ప్రపంచ చమురు సరఫరాలో అంతరాయానికి అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణే కారణమని ఆరోపించారు. హోర్ముజ్ జలసంధిని తాము మూసివేయలేదని, దాడుల భయంతోనే ట్యాంకర్లు రావడం లేదని ఆయన వివరించారు.

## ఇరాన్ విముక్తి ప్రజల చేతుల్లోనే: నెతన్యాహు

ఇరాన్ రాజకీయ భవిష్యత్తు పూర్తిగా ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెన్యామిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రజలపై రుద్దబడిన నిరంకుశ పాలనను అంతం చేయాలన్నదే తమ ఆకాంక్ష అని, అయితే అది ప్రజల పోరాటం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. తమ సైనిక చర్యల వల్ల ఇరాన్ పాలక వ్యవస్థ బలహీనపడిందని, యుద్ధం ఇక్కడితో ఆగదని.. ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

## యుద్ధ ముగింపుపై భిన్న వాదనలు

మరోవైపు, యుద్ధం నాలుగైదు వారాల్లో ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ కొట్టిపారేసింది. యుద్ధం ఎప్పుడు ముగియాలో నిర్ణయించే అధికారం తమ సాయుధ దళాలకే ఉందని ఐఆర్జీసీ (ఖ=+జ) స్పష్టం చేసింది. ట్రంప్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి మోసపూరిత మాటలు చెబుతున్నారని ఆరోపించింది. అటు పుతిన్-ట్రంప్ మధ్య దౌత్య చర్చలు సాగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దాడులు తీవ్రతరం కావడం అంతర్జాతీయ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు

ఉద్యమ ప్రస్థానంలో కీలక ఘట్టం : కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్, మార్చి 10:** స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమ ప్రస్థానం ఉవ్వెత్తున ఎగిసిందని, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన కీలక ఘట్టాల్లో మిలియన్ మార్చ్ ఒకటని ఆయన పేర్కొన్నారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్‌లు, ఇనుపకంచెలు ఇవేవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. లక్షల గొంతుకలు తెలంగాణ రాష్ట్రం కోసం ట్యాంక్‌బండ్‌పై నినదించిన అద్భుత పోరాట రూపానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ అంటూ తన పోస్టును ముగించారు. ఈ పోస్టుకు మిలియన్ మార్చి నాటి కొన్ని ఫోటోలను షేర్ చేశారు. కింది పోస్టులో ఆ ఫోటోలను మీరూ చూడవచ్చు..

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- 2027 జూన్ 26 నుండి ఆది పుష్కరాల వేడుక
- తెలంగాణ బ్రాండ్ చాటిచెప్పేలా ప్రతిష్ఠాత్మక ఏర్పాట్లు
- ఎనిమిది కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- తొమ్మిది ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు
- కేబినేట్ సబ్ కమిటీ తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు



**హైదరాబాద్, మార్చి 10:** కుంభమేళా తరహాలోనే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. 'తెలంగాణ బ్రాండ్' ప్రపంచవ్యాప్తంగా మారుమోగేలా.. మన సంస్కృతి.. సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. మంగళవారం డాక్టరు బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ.. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన కేబినేట్ సబ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఇందులో సభ్యులు తుమ్మల నాగేశ్వర రావు.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. కొండా సురేఖ.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సీతక్క.. అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## పుష్కరాల తేదీలు ఖరారు

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే సరస్వతీ పుష్కరాలు.. సమ్మక్క సారక్క జాతరలను వైభవోపేతంగా నిర్వహించిందని.. అదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రులు తెలిపారు. వేద పండితుల నిర్ణయం ప్రకారం 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు ఆది పుష్కరాలు.. 2028 జూలై 13 నుండి 24 వరకు అంత్య పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సుమారు ఎనిమిది కోట్ల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## 96 ప్రాంతాల్లో ప్రత్యేక ఘాట్లు

గోదావరి ప్రవహించే జిల్లాల్లోని ప్రముఖ దేవాలయాలను అనుసంధానిస్తూ 96 ప్రాంతాలను పుష్కరాల కోసం ఎంపిక చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఘాట్లు.. రోడ్లు.. ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నెల చివరి నాటికి డీ పీ ఆర్ (ఖా=) పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి దశలో రద్దీ ఎక్కువగా ఉండే తొమ్మిది ప్రాంతాలను 'టైర్-1' కింద ఎంపిక చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించనున్నారు.

## సమన్వయం కోసం ప్రత్యేక అధికారులు

ఏర్పాట్లలో సమన్వయ లోపం లేకుండా గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్ ను.. శాఖల వారీగా నోడల్ అధికారులను నియమించనున్నారు. ప్రతి ఘాట్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ.. ఎమర్జెన్సీ రూట్.. అత్యాధునిక వైద్య సౌకర్యాలు.. పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది.

# పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ సూచన

జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో వీడ్కోలు సమావేశం

పాఠశాలను జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని పిలుపు

**కోస్గి, మార్చి 10:** పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## ఉన్నత స్థాయికి చేరుకోవాలి



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చూపిన మార్గంలో నడుస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పదవ తరగతి ఫలితాల్లో ఈ పాఠశాలను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలు పునాది వంటివని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదివి పాఠశాలకు.. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు.. ప్రధానోపాధ్యాయులు కూర శివ రాములు.. కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్.. గాయత్రి బాలేష్.. ఉపాధ్యాయులు రాజేందర్ రావు.. వసంత.. శ్రీనివాస్.. శ్రీదేవి.. గీతా లక్ష్మి పాల్గొన్నారు.





# మల్లారెడ్డి దంపతుల స్వర్ణోత్సవ వేళ క్రికెట్ సంబరం

- టోర్నమెంటును ప్రారంభించిన భద్రారెడ్డి
- యువత ప్రోత్సాహమే మల్లారెడ్డి లక్ష్యం

**మేడ్చల్, మార్చి 9 (మనసులో మాట):**

మాజీ మంత్రి.. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.. కల్పనల 50వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మేడ్చల్ జిల్లా చౌదరిగుడలో బిఆర్ఎస్ సీనియర్ నేత సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిఆర్ఎస్ యువ నేత చామకూర మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రారెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డికి యువత అంటే చాలా మక్కువ అని తెలిపారు. మల్లారెడ్డి ఎప్పుడూ యువతను ప్రోత్సహించడం.. ఉత్సాహపరుస్తుంటారని పేర్కొన్నారు. మల్లారెడ్డి అభిరుచిని గుర్తించి 50వ వివాహ వసంతం సందర్భంగా సామల సందీప్ రెడ్డి ఈ క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఉమ్మడి ఘట్కేసర్ మండలంలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన జట్లు నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఘట్కేసర్ ఉమ్మడి మండలానికి సంబంధించిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు.. తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ప్రారంభం

## దేవరుప్పులలో ఉచిత టీకా పంపిణీ చేపట్టిన సర్పంచ్ కృష్ణమూర్తి గౌడ్

## పశుపోషకులు అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారుల సూచన



**దేవరుప్పుల, మార్చి 10 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు వైద్య.. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ప్రారంభించారు. అనంతరం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను మండల పశువైద్యాధికారి శిల్ప వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి.. వార్డు సభ్యుడు గోడిశాల శ్రీనివాస్.. నాయకులు.. యువజన నాయకులు పత్తేపురపు శేఖర్.. చిలుకూరి ఉమేష్.. సందీప్.. సంతోష్.. సురేష్.. సోమయ్య.. అఖిల్ పాల్గొన్నారు. పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు ఈ టీకాలు ఎంతో దోహదపడతాయని.. పశుపోషకులు ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేయించాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు.

# మారని చేనేత కార్మికుల రాతలు

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు వినతి పత్రం అందజేసిన చేనేత సంఘం నేతలు
- రుణమాఫీ.. త్రిఫ్ట్.. భీమా పథకాల అమలుపై విన్నపం
- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు నేతృత్వంలో ప్రతినిధి బృందం భేటీ



**హైదరాబాద్, మార్చి 10 (మనసులో మాట):**

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా చేనేత కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని మాజీ ఎమ్మెల్సీ.. తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నేతృత్వంలోని ప్రతినిధి బృందం చేనేత.. టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును ఆయన నివాసంలో కలిసి చేనేత పరిశ్రమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల రుణమాఫీకి సంబంధించిన పదహారు లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు ప్రభుత్వం నుండి వచ్చినా.. బ్యాంకులు మాత్రం తమ వద్ద ఫైల్ లేదని చెబుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు దీనిపై స్పందించి బ్యాంకు లేఖల ఆధారంగా రుణమాఫీ చేయాలని కోరారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం తన వాటా డిపాజిట్ చేయక నెలలు గడుస్తున్నాయని.. వెంటనే ఆ సొమ్మును కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని విన్నవించారు. పాత యార్న్ సబ్సిడీ స్థానంలో ప్రకటించిన 'నేతన్న భరోసా' పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నేతన్న భీమా పథకంలో యాభై తొమ్మిది ఏళ్లు పైబడిన వారికి ఇవ్వాల్సిన ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఏడాదిన్నరగా నిలిచిపోయిందని.. టెస్కోలో నిధులు లేవనే సాకుతో జాప్యం చేయవద్దని నేతలు కోరారు. గతంలో ఉన్న ఐసీఐసీఐ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని కేంద్రం రద్దు చేసినందున.. ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. వీటితో పాటు చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయాలని.. ఆయా సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కార్మికుడికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 'హౌస్ కమ్ వర్క్ షెడ్' ఇళ్లను మంజూరు చేయాలని.. పెట్టుబడి సాయం కింద ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ జియో ట్యాగ్ వేసి త్రిఫ్ట్ పథకాన్ని నిరంతర ప్రక్రియగా వర్తింపజేయాలని.. చేనేత వస్త్రాలకు డూప్లికేట్ ను అరికట్టి నిల్వలను టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. పదకొండు రకాల చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని.. గద్వాల రాజోలి.. చండూర్.. నకిరేకల్ ప్రాంతాల్లో మగ్గం గుంటల్లోకి నీరు చేరకుండా కార్మికులకు స్టాండ్ మగ్గాలను అందజేయాలని మంత్రికి వివరించారు. గురుకుల విద్యాలయాలకు అవసరమైన వస్త్రాలను గతంలో లాగే టెస్కో నుండి కొనుగోలు చేయాలని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్.. ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్.. కార్యదర్శి ముషం నరహరి.. ఉపాధ్యక్షులు వర్కాల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# అక్షర జ్యోతి సావిత్రి బాయి పూలేకు ఘన నివాళి

## తొలి మహిళా ఉపాధ్యాయురాలి సేవలు చిరస్మరణీయం

## మన్సూరాబాద్ లో ఘనంగా వర్ధంతి వేడుకలు

## పాల్గొన్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్



**ఎల్బీ నగర్, మార్చి 10 (మనసులో మాట):**

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.. క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే నూట ఇరవై తొమ్మిదవ వర్ధంతి వేడుకలను ఎల్బీ నగర్ లో ఘనంగా నిర్వహించారు. మన్సూరాబాద్ సహారా రోడ్డులో పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్.. బొంగు వెంకటేష్ గౌడ్.. పిడికిలి రాజు.. మేడిగ శ్రీధర్.. శనిగరపు స్వామి పాల్గొన్నారు. వీరంతా సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్య కోసం.. సమాజంలో అణచివేతకు గురైన వర్గాల కోసం చేసిన కృషి వెలకట్టలేనిదని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. నేటి తరం మహిళలకు ఆమె ఒక గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. కష్టకాలంలోనూ విద్యను అందరికీ చేరువ చేసిన మహనీయురాలు ఆమె అని.. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.

# ఆర్కే నగర్‌లో ప్రభుత్వ పాఠశాల నిర్మించాలి

- చిన్న పిల్లల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్
- సీపీఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్
- రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ గెలుపే లక్ష్యం

**ఎల్బీ నగర్, మార్చి 10 (మనసులో మాట):**

వేల మంది నిరుపేదలు నివసిస్తున్న ఆర్ కే నగర్ లో ప్రభుత్వ పాఠశాల లేకపోవడం దారుణమని.. వెంటనే పదో తరగతి వరకు అన్ని సౌకర్యాలతో స్కూల్ నిర్మించాలని సీపీఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ కే నగర్ లో నిర్వహించిన సీపీఐ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి శాఖ సహాయ కార్యదర్శి పేరాల గోపి అధ్యక్షత వహించారు.

## చిన్న పిల్లల ఇబ్బందులు

ఈ సందర్భంగా హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ ఆర్ కే నగర్ ఏర్పడి ఇరవై ఏళ్లు అవుతున్నా నేటికీ ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో చిన్న పిల్లలు బస్సులు.. ఆటోల ద్వారా తట్టి అన్నారం.. నాగోల్ కు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంత చిన్న వయసు పిల్లలకు ఇది ఎంతో ఇబ్బందికరమని పేర్కొన్నారు. దేశంలో మెజారిటీ ప్రజలకు కూడు.. గూడు.. ఉపాధి.. విద్య.. వైద్యం అందక పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. సమాజంలో దోపిడీ.. పీడన ఉన్నంత వరకు తిరుగుబాటు ఉంటుందని స్పష్టం చేశారు.

## కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యం

వచ్చే హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా పెద్ద అంబర్ పేట యాభై రెండో డివిజన్ లో సీపీఐ అభ్యర్థిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తద్వారా ఆర్ కే నగర్ తో పాటు ఇతర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రావి నారాయణ రెడ్డి భూ పోరాట కేంద్రం ఫేజ్ త్రీ లో ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## తీవ్రంగా మురుగు నీటి సమస్య

ఆర్ కే నగర్ లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారి





మురుగు నీరు రోడ్ల మీద పారుతోందని శాఖ కార్యదర్శి భైరగోని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంచి నీటి సమస్యను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారుడు గణేష్.. నాయకులు కారంపొడి నర్సింహా.. ఉప్పలయ్య.. కనకయ్య.. మల్లేష్.. జమీల.. శ్రీలత.. శైలజ.. మల్లేశ్వరి.. అనసూర్య.. వెంకటమ్మ.. రమేష్.. అంజమ్మ.. లక్ష్మి పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఉద్యానవనాలు ఆహ్లాదకరంగా ఉండేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ హరిత**




**మనసులో మాట, ఆసిఫాబాద్ టౌన్:** ఉద్యానవనాలను సందర్శించే వారికి ఆహ్లాదకరమైన వాతవరణాన్ని కల్పించేలా పర్యావరణాన్ని రక్షించేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ జిల్లా కేంద్రంలోని పిల్లల ఉద్యానవనంలో పురపాలక సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం డి అహ్మద్, కౌన్సిలర్ల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతు ఉద్యానవనాలని సందర్శించే వారికి ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశంలో పడేయకుండ చెత్త కుండీలో వేయాలన్నారు. ఉద్యానవనంలో మొక్కలు, గడ్డి, ఎండి పోకుండ ప్రతిరోజు నీరందించాలని నిర్వహకులకు సూచించారు. ఉద్యానవనం పరిసరాలను పరిశుభ్రంగ ఉండేలా మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారించాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు ప్రతి రోజు చేపట్టాలన్నారు. చెత్తను తొలగించాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండ మందులు స్ప్రే చేయాలన్నారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ,స్వచ్ఛత పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పట్టణాన్ని పరి శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాద్యత అని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి పట్టణాన్ని అభివృద్ధితో పాటు సుందర వనంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గజానంద్ కౌన్సిలర్లు వినోద్, బాలకృష్ణ, స్వప్న రాణి, సాలం బిన్ అహ్మద్ కృష్ణమ్మ, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నిరంతర విద్యుత్‌కు సర్వం సిద్ధం

**ఎస్ఈ ఉత్తమ్ జాడే**



**మనసులో మాట, ఆసిఫాబాద్ :** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, పెరగనున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే వెల్లడించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వేసవి కార్యాచరణ ప్రణాళికను వివరించారు.వేసవి అవసరాల దృష్ట్యా పట్టణ ప్రాంతాల్లో లోడ్ పెరుగుదల అంచనాల మేరకు ఓవర్‌లోడ్ అవుతున్న పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. అదనంగా పలు కొత్త పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట్ల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో నాలుగు 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వేసవిలో పీక్ డిమాండ్ ఎంత పెరిగినా తట్టుకునేలా అన్ని స్థాయిల్లో ముందస్తు పనులు పూర్తి చేశామని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కంకణబద్ధులై పనిచేస్తున్నారని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రాధాన్యతని, క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తామని ఎస్.ఈ. ఉత్తమ్ జాడే పేర్కొన్నారు.

# ఇంటింటికీ తాగునీటి సరఫరా



**మనసులో మాట, ఆసిఫాబాద్ టౌన్ :** ఆసిఫాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా 7వ వార్డు కౌన్సిలర్ తణుకు భార్గవి తన వార్డు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆమె ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇటీవలే వార్డు ప్రజల కోసం నూతనంగా బోరు వేయించిన ఆమె, ఇప్పుడు ఆ బోరు ద్వారా కాలనీలోని ప్రతి ఇంటికీ పైపులైన్ కనెక్షన్లు ఏర్పాటు చేయించి నేరుగా తాగునీటిని అందిస్తున్నారు. ఈ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కోవ లక్ష్మి తనయుడు సాయినాథ్, మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ సందర్శించి పరిశీలించారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన కోసం కౌన్సిలర్ చేస్తున్న కృషిని వారు అభినందించారు. వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, వాటి పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న కౌన్సిలర్ తణుకు భార్గవికి కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి తనయుడు కోవ సాయినాథ్ , మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ. అహ్మద్ కు కాలని వాసులు శాలువాలతో ఘనంగా సన్మనించారు. ఈ కార్యక్రమంలో సాయి శ్రావణ్ , నవీన్, సురేష్, శ్రీపతి, సాయి, డి. సాయి, అమన్, ఎమ్. సాయి, మోహన్, అరవింద్ లోదా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు



**మనసులో మాట, వాంకిడి :** భారతదేశంలో మహిళా విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలో ఎన్నో అవమానాలను భరిస్తూ బాలికల చదువు కోసం ఆమె చేసిన పోరాట ఫలితమే నేడు దేశంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ వినేష్ ఉప్రే, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, శ్యామ్ రావు దొండుజి దుర్గే, కార్యదర్శి ఉప్రే రోషన్, కుల పెద్దలు శ్యామ్ రావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు విఠల్, రమేష్, వేంకటి, ప్రశాంత్, దత్తు దుర్గే, బల్వంత్, భీమ్ రావు, రామ బాయి మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో రాణించాలి

**మనసులో మాట, వాంకిడి:** విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, అన్ని రంగాల్లోనూ ముందుండాలని వాంకిడి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నటరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం ,వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర సృజనాత్మక రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. చిన్నారుల ప్రదర్శనలు పండగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి



**మనసులో మాట, ఆసిఫాబాద్:** జిల్లాలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించి, రాబోయే 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరిత కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగినప్పటికీ ఆసిఫాబాద్ అభివృద్ధిలో వెనుకబడే ఉందన్నారు. జిల్లాలో పాలిటెక్నిక్, ఐటీఐ, పీజీ కళాశాలలు, సైన్స్ సెంటర్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య రంగంలో డాక్టర్లు, గైనకాలజిస్టుల కొరత వల్ల పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారని, జిల్లా ఆసుపత్రితో పాటు కౌటాల, కాగజ్ నగర్ ప్రాంతాల్లో పోస్టుమార్టం కేంద్రాలు, అదనపు డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. సాగునీటి రంగంలో కుమురం భీం, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ప్రాణహిత ప్రాజెక్టు పనుల్లో జాప్యం వీడాలని పేర్కొన్నారు. పరిశ్రమలు లేక స్థానిక యువత వలస వెళ్తున్నారని, సిర్పూరు పేపర్ మిల్లులో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుర్గం దినకర్, ఆనంద్ కుమార్, కార్తీక్, టికానంద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ సెషన్



**మనసులో మాట, ఆసిఫాబాద్ టౌన్ :** మండలంలోని గుండి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోటివేషనల్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ వడ్లూరి రాజేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి మెలుకువలు పాటించాలి, సమాధానాలు ఎలా రాయాలి, సమయ నిర్వహణ ప్రాధాన్యతను ఆయన వివరించారు. విద్యార్థులు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానికి అనుకూలమైన సాధన చేస్తే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. సమయ పాలనలో విఫలమైతే కలిగే నష్టాలను, లక్ష్యాలను ఎలా చేరుకోవాలనే అంశాలను అనేక స్ఫూర్తిదాయక కథలు ఉదాహరణల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత , ఉపాధ్యాయులు డి.వి.యన్. మూర్తి, ఇగూరపు మల్లేష్, వేంకటేష్, అతీస్, సతీష్, ఆర్. సంతోష్, ఆర్. నరేష్, జి. ధన్ రాజ్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

# పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త



**మనసులో మాట, తిర్యాణి:** పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని పశు వైద్యాధికారి సాగర్ అన్నారు. మంగళవారం మండలంలోని కన్నెపల్లి గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మొత్తం 278 పశువులకు టీకాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ తుమ్రమ్ మాన్కు, మండల పశు వైద్య సిబ్బంది సురేష్, మనోహర్, రాకేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భూ హక్కుల రక్షణకే రీ సర్వే

- అదనపు కలెక్టర్ నగేష్
- అక్కన్నపేటలో భూభారతిపై అవగాహన
- వివాదాల్లేని భూపాలనే లక్ష్యం



**రామాయంపేట, మార్చి 10 (మనసులో మాట):**

పక్కాగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వివరించారు. మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వంద సంవత్సరాల క్రితం నిజాం ప్రభుత్వం ముప్పై ఐదు నుండి నలభై ఏళ్ల పాటు కష్టపడి భూమి నక్షను రూపొందించిందని తెలిపారు. అప్పటి నుండి కొన్ని గ్రామాల్లో భూనక్షల్లో సమస్యలు తలెత్తాయని.. వాటిని పరిష్కరించేందుకే రీ సర్వే చేపట్టినట్లు చెప్పారు. ప్రతి భూ కమతానికి ఆన్ లైన్ డిజిటలైజేషన్ లో వివరాలు పొందుపరుస్తామని.. ఎలాంటి భూ వివాదాలు లేకుండా చేసి ప్రతి రైతుకు భూధార్ అందజేస్తామని వెల్లడించారు. జిల్లాలోని ఇరవై నాలుగు గ్రామాల్లో ఈ సర్వేను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్తామని పేర్కొన్నారు. ఈ సర్వే పూర్తయితే విదేశాల్లో ఉన్న వారు సైతం ఆన్ లైన్ లో తమ భూమిని పక్కాగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి.. ఏడీ ల్యాండ్ సర్వే కిషన్.. డీపీఆర్ఓ రామచంద్ర రాజు.. తహసీల్దార్ రజనీ.. ఎంపీడీఓ.. సర్పంచ్ అనిల్.. ఉప సర్పంచ్ ప్రసాద్.. రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయాలి

**జిల్లా వైద్యాధికారి శ్రీరామ్**

**ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**

**ఆశా వర్కర్లకు దిశానిర్దేశం చేసిన అధికారులు**



**రామాయంపేట, మార్చి 10 (మనసులో మాట):**

ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రిజిస్టర్లను పరిశీలించి వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. అనంతరం నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని ఆశా వర్కర్లకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొంభై తొమ్మిది రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా.. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య సేవలు చేరేలా ఆశా వర్కర్లు పనిచేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి వైశాలి.. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది.. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు

**జిల్లా ఎస్పీ టీవీ శ్రీనివాసరావు**

**కొల్చారం, మార్చి 10 (మనసులో మాట):**

కొల్చారం ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ టీవీ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం కొల్చారం మండల పరిధిలోని ఏడుపాయలకు వెళ్ళే మార్గంలో.. పోతం శెట్టిపల్లి టీ పాయింట్ నుండి రెండో బ్రిడ్జ్ వరకు ముప్పై రెండు సీసీ కెమెరాలు బిగించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనాల నిరంతర పర్యవేక్షణ.. అనుమానాస్పద వ్యక్తులు.. వాహనాలను గుర్తించడంతో పాటు ఎలాంటి సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు బంధించబడతాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని.. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి నేరాలు కాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్.. మెదక్ రూరల్ సీఐ జార్జ్.. కొల్చారం ఎస్ఐ మహమ్మద్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు భారీగా తరలిన తెలంగాణ ఉద్యమకారులు

**ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : గుండేటి ఐలయ్య యాదవ్**




**పెద్దపల్లి, మార్చి 10 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం హైదరాబాద్‌లో గన్ పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమం మిలియన్ మార్చ్ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివెళ్లారు. రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు సుల్తానాబాద్ నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా ముందుగా పెద్దపల్లి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి, కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు. అనంతరం "జై తెలంగాణ ఉ తెలంగాణ అమరవీరులకు జోహార్" అంటూ నినాదాలు చేస్తూ హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దాదాపు 13 సంవత్సరాల పాటు నిరంతరంగా పోరాటం చేశామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని నమ్మకంతో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు నడిపామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది ఉద్యమకారులు ఉన్నారని, రాష్ట్ర సాధన కోసం తమ ఆర్థిక వనరులను ఖర్చు చేసి తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. కనీసం ఇప్పుడు అయినా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్, ఎంపీ వంశీ నాయకత్వంలో ఈ ప్రాంత ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దొబ్బడ చంద్రకళ, నూనె రాజేశం, బింగి రాజు, మంతిని విజయ్ కుమార్, గోగుల రాజిరెడ్డి, చర్లపల్లి సురేష్ గౌడ్, ఆల శ్రీనివాస్ రెడ్డి, లలితా ఠాగూర్, కందుల అశోక్ పటేల్, జనగామ రవి, గుజ్జుల పద్మ, జ్యోతి ఠాగూర్, మద్దెల సంజీవ్, కట్ల ప్రతాప్, గోవిందుల ఎల్లస్వామి, గుర్రాల వీరేశం, పంగ రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

**కాల్వ శ్రీరాంపూర్ నుండి హైదరాబాద్ వరకు బస్సు ప్రారంభం**

**మంత్రుల సహకారంతో రవాణా కష్టాలకు చెక్**

**త్వరలోనే హనుమకొండకు కూడా కొత్త సర్వీసు**

**పెద్దపల్లి, మార్చి 10 (మనసులో మాట):**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు నూతన బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం నుండి హైదరాబాద్ ప్రయాణం కోసం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును అధికారులు.. స్థానిక నాయకులతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. కాల్వ శ్రీరాంపూర్ నుండి ఓదెల మండలం కొలనూరు.. సుల్తానాబాద్ మీదుగా ఈ బస్సు కరీంనగర్ చేరుకుంటుందని వివరించారు. అక్కడి నుండి హైదరాబాద్.. సికింద్రాబాద్ కు వెళ్లి.. తిరిగి మళ్ళీ కరీంనగర్ మీదుగా కాల్వ శ్రీరాంపూర్ కు చేరుకుంటుందని తెలిపారు.

కరీంనగర్ లో రాత్రి బస అనంతరం ప్రతిరోజూ ఉదయం కాల్వ శ్రీరాంపూర్ నుండి బస్సు బయలుదేరేలా ఏర్పాట్లు చేశామన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో చర్చించి ఈ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. తాను అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే గోదావరిఖని.. పెద్దపల్లి.. కాల్వ శ్రీరాంపూర్ మీదుగా హనుమకొండకు కూడా బస్సు నడుపుతామని హామీ ఇచ్చారు. గతంలో ఎనభై ఏడు - ఎనభై ఎనిమిది కాలంలో కాల్వ రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆరు నెలల పాటు ఈ బస్సు ఉండేదని.. మళ్ళీ ఇన్నాళ్లకు దాన్ని పునరుద్ధరించామని తెలిపారు.

రానున్న రోజులలో ప్రజలకు మరిన్ని మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు.. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్.. మార్కెట్ చైర్మన్లు.. మున్సిపల్ చైర్మన్.. వైస్ చైర్మన్.. ప్రజాప్రతినిధులు.. కాంగ్రెస్ నాయకులు.. మహిళలు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**ఫిజిక్స్ ఎకనామిక్స్ పరీక్షకు 98 శాతం హాజరు**

**పెద్దపల్లి, మార్చి 10 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఇంటర్ రెండవ సంవత్సరం ఫిజిక్స్ రెండు.. ఎకనామిక్స్ రెండు భాష పరీక్షలు జరిగాయని ఆమె పేర్కొన్నారు.

ఈ పరీక్షకు నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. నాలుగు వేల ఏడు వందల ముప్పై ఐదు మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. తొంభై నాలుగు మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని.. నేడు తొంభై ఎనిమిది శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి 'ప్రజా పాలన' ఎంతో దోహదం

**మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి లక్ష్మణ్ ప్రశంసలు**



**జగిత్యాల, మార్చి 10 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతగానో దోహద పడుతుందని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ఐదు దశల్లో 99 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కొనియాడారు. ప్రజాపాలన లక్ష్యం నెరవేర్చే దిశగా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.

జిల్లాల వారీగా మెగా జాబ్ మేళాలు నిర్వహించి లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం యువతకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే ఇందిరా మహిళాశక్తి భవనాలు ప్రారంభించడం ద్వారా మహిళలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, నిరంతరంగా రేషన్ కార్డులు అందించడం వంటి నిర్ణయాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 10 వారాల పాటు వారానికో విభాగంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం మంచి శుభ పరిణామం అని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి వేగం పెరిగి ప్రజలకు మరింత మేలు జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# డబ్బు కోసం నెల మగ శిశువు విక్రయం.. ఐదుగురు అరెస్ట్

**ఆర్థిక ఇబ్బందులే కారణమన్న డీఎస్పీ ప్రసన్న కుమార్**

**చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులు**



**మెదక్, మార్చి 10 (మనసులో మాట):**

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒక నెల మగ శిశువును అమ్మిన ఘటన హావేలీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చినట్లు డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ ఘటనలో శిశువు తల్లిదండ్రులు.. మధ్యవర్తులు.. కొనుగోలు చేసిన దంపతులు సహా ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. హావేలీఘనపూర్ మండలం లింగసాన్ పల్లి తాండకు చెందిన కేతావత్ మంజుల.. ఆమె భర్త మహేష్ ఒక నెల క్రితం మెదక్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మగ శిశువుకు జన్మనిచ్చారు. అయితే గత వారం రోజులుగా అంగన్వాడీ కేంద్రంలో లభించే పోషకాహారం కోసం మంజుల రాకపోవడంతో టీచర్ ఆమె ఇంటికి వెళ్లి విచారించగా తాళం వేసి ఉంది. ఈ విషయాన్ని ఐసీడీఎస్ సెక్టార్ ఇంచార్జ్ పర్ల విజయలక్ష్మికి తెలియజేశారు. ఈ క్రమంలో విచారణ జరపగా ఈ నెల నాలుగో తేదీన మెదక్ లోని ఒక టాకీస్ వద్ద మంజుల.. మహేష్.. హావేలీఘనపూర్‌కు చెందిన కుమ్మరి నాగరాజు.. అతని భార్య స్వప్నతో కలిసి తమ మగ శిశువును మొదట ఐదు లక్షలకు అమ్మాలని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత ఒక లక్షా యాభై వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారు. అనంతరం శాలిపేట గ్రామ శివారులో స్టాంప్ పేపర్‌పై రాతపూర్వకంగా ఒప్పందం చేసుకుని శిశువును వారికి అప్పగించారు. తేది తొమ్మిదిన చేగుంట బస్ స్టాప్ వద్ద మంజుల.. మహేష్ లను విజయలక్ష్మి గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. పోలీసుల విచారణలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా శిశువును అమ్మినట్లు వారు ఒప్పుకున్నారు. మధ్యవర్తులైన నాగరాజు.. స్వప్నను విచారించగా కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం కంచర్ల గ్రామానికి చెందిన నరసొల్ల రాజు.. అతని భార్య రజితకు శిశువును అప్పగించినట్లు వెల్లడైంది. దీంతో ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి వెళ్లి శిశువును స్వాధీనం చేసుకుని సఖి కేంద్రంలో తల్లి మంజులకు అప్పగించారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తామని డీఎస్పీ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# పెద్దపల్లి సర్కారు దవాఖానలో అరుదైన ఆపరేషన్లు విజయవంతం

**ముగ్గురికి లాప్రోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స**

**డాక్టర్ల బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్**



**పెద్దపల్లి, మార్చి 10 (మనసులో మాట):**

పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామానికి చెందిన ముప్పై ఏళ్ల మహిళ కుడివైపు కడుపునొప్పితో ప్రభుత్వ ఆసుపత్రికి రాగా.. పరీక్షల్లో గాల్ బ్లాడర్ లో రాయి ఉన్నట్లు గుర్తించారు. అలాగే మంచిర్యాలకు చెందిన నలభై ఏళ్ల వ్యక్తికి కూడా గాల్ బ్లాడర్ లో రాయి.. ఇన్ఫెక్షన్ ఉండటంతో మూడు వారాల చికిత్స అనంతరం అత్యాధునిక పద్ధతిలో లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. మరో కేసులో పెద్దపల్లికి చెందిన ముప్పై మూడు ఏళ్ల మహిళకు గర్భాశయం రెండు భాగాలుగా ఉండటాన్ని గమనించి.. ఎన్డోమెట్రియోసిస్ సోకిన భాగాన్ని శస్త్రచికిత్స ద్వారా తొలగించారు. ఈ క్లిష్టమైన సర్జరీలలో పాల్గొన్న లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి.. జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్.. డాక్టర్ స్వాతి.. డాక్టర్ రామమం.. డాక్టర్ భవానిలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు.. టూ డీ ఎకో.. యూరాలజీ.. రూట్ కెనాల్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఆసుపత్రిలో పారిశుధ్యం లేదా ఇతర పనుల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా తనకు లేదా ఆర్ ఎం ఓ కు ఫిర్యాదు చేయాలని.. దవాఖానలో అన్ని సేవలు ఉచితమని డాక్టర్ కే శ్రీధర్ స్పష్టం చేశారు.

# రంగధామునిపల్లెలో ముమ్మరంగా ప్రజా పాలన పనులు

**మురుగు కాలువల శుభ్రత.. బ్లీచింగ్ పౌడర్ చల్లింపు**

**గ్రామంలో పారిశుధ్య మెరుగుకు అధికారుల కృషి**




**గొల్లపల్లి, మార్చి 10 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొంభై తొమ్మిది రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధామునిపల్లె గ్రామంలో కొనసాగుతోంది. ఈ నెల ఆరో తేదీ నుండి జూన్ పన్నెండో తేదీ వరకు అమలు చేయనున్న ఈ కార్యక్రమంలో భాగంగా.. మంగళవారం రంగధామునిపల్లెలో మురుగు కాలువల్లో పేరుకుపోయిన మట్టి.. చెత్త.. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడికను తీయించారు. దోమల నివారణ కోసం కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు.. చెత్తను ట్రాక్టర్ సహాయంతో తొలగించి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెల్ల అఖిల అనిల్ కుమార్.. ఉప సర్పంచ్ ఎనుగందుల శ్రీనివాస్.. వార్డు సభ్యులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి స్రవంతి రాథోడ్.. ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం భాగ్యలక్ష్మి.. అంగన్ వాడీ టీచర్లు రమాదేవి.. రాజేశ్వరి.. ఆశా కార్యకర్త రమాదేవి.. ఎస్ ఎస్ జీ పద్మ.. గ్రామస్తులు ఈ పారిశుధ్య కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# భూసేకరణ వేగవంతం చేయాలి

**గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష**



**గొల్లపల్లి, మార్చి 10 (మనసులో మాట):**

రెండు వేల ఇరవై ఏడులో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల నేపథ్యంలో చేపట్టాల్సిన భూసేకరణ.. దేవాలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ఎస్సీ.. ఎస్టీ.. వయోవృద్ధుల.. వికలాంగుల.. ట్రాన్స్‌జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బీ సత్య ప్రసాద్ తో కలిసి ఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పుష్కరాల పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలు రాష్ట్రానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆధ్యాత్మిక వేడుక అని తెలిపారు. దేశం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పుష్కరాలకు అవసరమైన భూముల సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ధర్మపురి క్షేత్రం పుష్కరాల సమయంలో రాష్ట్రానికి ప్రతిష్ఠను తీసుకువచ్చేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామని.. అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనులు పూర్తి చేయాలని వెల్లడించారు.

# విద్యుత్ ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలి

- జగిత్యాలలో విద్యుత్ ఉద్యోగుల భారీ నిరసన
- సవరణ బిల్లుతో సామాన్యులపై భారమన్న నేతలు




**జగిత్యాల, మార్చి 10 (మనసులో మాట):**

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని.. లేదంటే ఇప్పుడున్న ఉద్యోగులకు తీవ్ర నష్టం కలగడమే కాకుండా నిరుద్యోగులకు ప్రభుత్వ కొలువులు రావని విద్యుత్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ 2025కు వ్యతిరేకంగా జాతీయ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు టీజీపీ ఈ జేఏసీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు భారీ ఎత్తున నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ప్రైవేటీకరణ జరిగితే రైతులు.. సామాన్య ప్రజలు.. చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు ఎత్తివేయాల్సి వస్తుందని తెలిపారు. ప్రతి ఏటా ఏప్రిల్ లో విద్యుత్ చార్జీలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజల సొమ్ముతో.. కార్మికుల కష్టంతో నిర్మించుకున్న లైన్లను ప్రైవేట్ కంపెనీలకు నామమాత్రపు ధరలకే ధారాదత్తం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడైనా రాష్ట్ర ఈఆర్సీ సభ్యులను తీసివేసే అధికారం పొందడం వల్ల రాష్ట్రాల హక్కులకు భంగం ఏర్పడుతుందని హెచ్చరించారు.

ఈ బిల్లు వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ సంస్థల నుండి విద్యుత్ ను అధిక చార్జీలకు కొనే దుస్థితి వస్తుందన్నారు. బిల్లును రద్దు చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుదర్శనం.. డీఈలు గంగారాం.. మదసూదన్.. గోపి కృష్ణ.. ఎస్ఏఓ శ్రీనివాస్.. జేఏసీ నాయకులు చేరాలు.. ఆర్మల్ల ప్రసాద్.. రాంజీ నాయక్.. వరుణ్ కుమార్.. జవహర్ నాయక్.. సతీష్.. ప్రవీణ్.. ఆంజనేయులు.. పలు సంఘాల నేతలు.. ఉద్యోగులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

- ప్రజల చెంతకే పాలన.. అండగా ఉంటామన్న మైనంపల్లి
- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు



**రామాయంపేట, మార్చి 10 (మనసులో మాట):**

రామాయంపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ రామాయంపేట.. నిజాంపేట మండలాల ప్రజలకు ఈ క్యాంపు కార్యాలయం ద్వారా సేవలు అందుతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని.. గ్రామాల్లో బోరుబావులు తవ్వించడం.. కొత్త బోరు మోటర్లు ఏర్పాటు చేయడం వంటి పనులను మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ద్వారా చేపడతామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని.. రాబోయే రోజుల్లో పార్టీ.. కార్పొరేషన్ పదవులను కష్టపడి పనిచేసిన వారికి మాత్రమే ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు.. వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు.. సర్పంచులు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు విస్తరించాలి

- కలెక్టర్ ప్రతిమ సింగ్.. అదనపు కలెక్టర్ నగేష్ కు ఘనంగా సన్మానం
- నేత్రదాన అవగాహన గోడపత్రిక ఆవిష్కరణ



**రామాయంపేట, మార్చి 10 (మనసులో మాట):**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఆర్తులకు సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని రెడ్ క్రాస్ అధ్యక్షులు.. కలెక్టర్ ప్రతిమ సింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు నూతన కలెక్టర్ ప్రతిమ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి.. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం జరిగిన సమావేశంలో సభ్యులు పలు విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రెడ్ క్రాస్ కార్యకలాపాల నిర్వహణ కోసం కలెక్టర్ కార్యాలయంలో ఒక గదిని కేటాయించాలని కోరారు. గతంలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు వివరించారు. ఇదే క్రమంలో రెడ్ క్రాస్ మెదక్ శాఖ ఉపాధ్యక్షులు.. అదనపు కలెక్టర్ మెంచు నగేష్ ను కూడా సభ్యులు గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రూపొందించిన నేత్రదాన అవగాహన గోడపత్రికను కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని చైర్మన్ రాజశేఖర్ రెడ్డి.. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. భారతదేశంలో రెడ్ క్రాస్ సొసైటీకి మంచి గుర్తింపు.. ప్రాధాన్యత ఉన్నాయని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్.. ప్రధాన కార్యదర్శి టీ సుభాష్ చంద్రబోస్.. కోశాధికారి డీజీ శ్రీనివాస శర్మ పాల్గొన్నారు. మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి.. మద్దెల సత్యనారాయణ.. వీ దామోదర్ రావు.. ఎస్ఎల్ వీవీ ప్రసాద్.. మెట్టు యాదగిరి.. మద్దెల రమేష్.. నవాజ్.. జలాలుద్దీన్.. శ్రీనివాస్.. సతీష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వానికి క్రీడలు అవసరం

- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు
- మెదక్ లో ఘనంగా ప్రారంభమైన పోలీసు వార్షిక క్రీడోత్సవాలు
- ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు అధికారులు.. సిబ్బంది

**మెదక్, మార్చి 10 (మనసులో మాట):**

మెదక్ జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీసు వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ జెండా ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లు.. విభాగాలకు చెందిన అధికారులు.. సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడోత్సవాల ప్రారంభానికి ముందు నిర్వహించిన పరేడ్‌ను ఎస్పీ పరిశీలించి సిబ్బంది నుండి వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ అనేక సవాళ్లను ఎదుర్కొంటారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో శారీరకంగా.. మానసికంగా దృఢంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి.. విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయని వెల్లడించారు. క్రీడా పోటీలు సిబ్బందిలో ఐక్యత.. జట్టు భావన.. క్రమశిక్షణ.. నాయకత్వ



లక్షణాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ క్రీడోత్సవాల్లో క్రికెట్.. వాలీబాల్.. కబడ్డీ.. బ్యాడ్మింటన్.. పరుగుపందెం.. లాంగ్ జంప్.. షాట్‌పుట్ వంటి పలు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.



# ట్రోఫీతో హనుమాన్ ఆలయానికి..

## టీఎంసీ ఎంపీ ప్రశ్నలు..

## ఇషాన్ కిషన్ సమాధానం వైరల్

**పాట్నా:** టీ వ20 వరల్డ్ కప్ లో భారత్ విజయదుంధుభి మోగించి టైటిల్ ను కైవసం చేసుకున్నది. ఆ తర్వాత హనుమాన్ ఆలయానికి వెళ్లారు. దీంతో వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ మంగళవారం పాట్నా చేరుకున్న ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ క్రమంలో వివాదాస్పద ప్రశ్నకు టీం ఇండియా వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ ప్రశాంతంగా సమాధానమిచ్చాడు. మీడియాతో జరిగిన సంభాషణలో, ప్రపంచ కప్ ట్రోఫీని ఆలయానికి తీసుకెళ్లాలనే నిర్ణయంపై మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ చేసిన వ్యాఖ్య గురించి ఒక జర్నలిస్ట్ ఇషాన్ ను అడిగాడు. కిషన్ సమాధానం సోషల్ మీడియాలో, అభిమానులలో చర్చకు దారితీసింది. అయితే, ఇషాన్ కిషన్ వివాదంలోకి లాగబడకుండా తప్పించుకున్నాడు. ప్రశాంతంగా స్పందించి సంభాషణ దృష్టిని టీం ఇండియా చారిత్రాత్మక విజయంపైకి మళ్లించాడు. “నేను ఇంత అద్భుతమైన ప్రపంచ కప్ గెలిచి ఇప్పుడే తిరిగి వచ్చాను, కాబట్టి మీరు మంచి ప్రశ్నలు అడగాలి. కీర్తి ఆజాద్ చెప్పిన దాని గురించి నేను ఏమి చెప్పగలను? నేను ఎలా భావిస్తున్నానో, నేను ఎంత ఆనందించానో మీరు అడగాలి” అని ఇషాన్ కిషన్ అన్నారు. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, క్రికెట్ నిర్వాహకుడు జై షా ట్రోఫీతో అహ్మదాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించడంతో వివాదం ప్రారంభమైంది. ఆదివారం ఫైనల్ గెలిచిన తర్వాత, టీం ఇండియా ట్రోఫీతో స్టేడియం సమీపంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించింది. ఆటగాళ్లు ఆలయానికి చేరుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. టీం ఇండియా ప్రవర్తనను ప్రశ్నిస్తూ, టీఎంసీ ఎంపీ, మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ సోషల్ మీడియాలో ప్రపంచ కప్ మొత్తం దేశానికి విజయం అని పేర్కొన్నారు. మతంతో సంబంధం లేకుండా 1.4 బిలియన్ల భారతీయులకు ఇది గర్వకారణమని, ఈ క్రీడ మొత్తం దేశానికే ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన పోస్టులో రాసుకొచ్చారు. టీం ఇండియా చర్యను సిగ్గుచేటుగా అభివర్ణిస్తూ, జై షా, సూర్యకుమార్ యాదవ్‌లపై కూడా ప్రశ్నలు లేవనెత్తాడు.

# సంజుపై అశ్విన్ ‘కోపం’!

## మూడు సెంచరీలు మిస్ చేసినందుకు సీనియర్ స్పిన్నర్ ఆవేదన

## జట్టు ప్రయోజనాల కోసమే ఆడే అన్-సెల్ఫిష్ ప్లేయర్: ఆర్. అశ్విన్



**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు అద్భుత విజయం సాధించడంలో వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శామ్సన్ వెన్నెముకగా నిలిచారు. టోర్నీ ఆరంభ మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమైనా, జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఎంట్రీ ఇచ్చి సంచలన ఇన్నింగ్స్‌లతో భారత్‌ను ఛాంపియన్‌గా నిలబెట్టారు. అయితే, ఈ వరల్డ్ కప్ హీరోపై సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంజు ఆటతీరును ప్రశంసిస్తూనే, ఒక అభిమానిగా తన అసంతృప్తిని బయటపెట్టిన అశ్విన్, ఒక క్రికెటర్‌గా సంజు ఈ టోర్నీలో కనీసం మూడు సెంచరీలు చేయాల్సిందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వెస్టిండీస్‌పై 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ఇన్నింగ్స్‌ను ప్రస్తావిస్తూ, తాను కొంచెం కఠినంగా మాట్లాడుతున్నట్లు అనిపించినా ఒక అభిమానిగా సంజు ఆ మూడు సెంచరీలు పూర్తి చేసి ఉండాలని కోరుకున్నట్లు అశ్విన్ తెలిపారు. కేవలం 10 సింగిల్స్ తీసి ఉంటే అతను సులభంగా సెంచరీ మార్కును అందుకునేవాడని, కానీ సంజు ఎప్పుడూ తన వ్యక్తిగత మైలురాళ్ల కోసం పాకులాడడని కొనియాడారు. ఉద్దేశపూర్వకంగా బ్యాటింగ్ చేస్తూ జట్టును ముందుకు తీసుకెళ్లడమే సంజు ప్రత్యేకతని, సెంచరీ గురించి ఆలోచించకుండా పెద్ద షాట్లు ఆడుతూ అవుట్ అవ్వడం వల్లే అతను అందరికీ ఇష్టమైన ఆటగాడిగా మారాడని అశ్విన్ వివరించారు. అంత గొప్పగా ఆడి కూడా వ్యక్తిగత రికార్డులు సాధించలేకపోవడం ఒక సీనియర్‌గా తనకు బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రపంచకప్‌లో సంజు శామ్సన్ మొత్తం 321 పరుగులు చేయడమే కాకుండా, అత్యంత కీలక సమయాల్లో అద్భుతంగా రాణించారు. వెస్టిండీస్‌పై 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్‌ను సెమీఫైనల్‌కు చేర్చగా, ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీఫైనల్ మరియు న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లలో వరుసగా 89 పరుగుల చొప్పున చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. టోర్నీ ఆరంభంలో అవకాశాలు రాకపోయినా, వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని ‘ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్’గా నిలిచిన సంజు శామ్సన్ ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారారు.




**అహ్మదాబాద్:** ప్రపంచ క్రికెట్ సామ్రాజ్యంలో టీమిండియా తన అప్రతిహత ఆధిపత్యాన్ని చాటుకుంది. నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా జరిగిన హై-వోల్టేజ్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో మట్టికరిపించి, వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడింది. తద్వారా మూడుసార్లు (2007, 2024, 2026) ఈ పొట్టి ఫార్మాట్‌లో విశ్వవిజేతగా నిలిచిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది.

- సొంతగడ్డపై ముచ్చటగా మూడోసారి టీ20 ప్రపంచకప్ కైవసం
- ఫైనల్లో కివీస్‌ను చిత్తు చేసిన సూర్య సేన.. సరికొత్త రికార్డుల వేట



### రికార్డుల మోత.. పరుగుల వరద

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. ప్రపంచకప్ ఫైనల్ చరిత్రలోనే ఇది అత్యధిక స్కోరు కావడం విశేషం. ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ పవర్ ప్లేలో కేవలం 6 ఓవర్లలోనే 92 పరుగులు పిండుకుని ప్రత్యర్థి బౌలర్లను హడలెత్తించారు. అనంతరం 256 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్.. భారత బౌలర్ల ధాటికి 159 పరుగులకే కుప్పకూలింది. బుమ్రా 4 వికెట్లతో చెలరేగగా, అక్షర్ పటేల్ 3 వికెట్లతో కివీస్ వెన్నెముక విరిచాడు.

### కపిల్ నుంచి సూర్య వరకు.. సువర్ణాధ్యాయం

1983లో కపిల్ దేవ్ సారథ్యంలో మొదలైన ఈ విజయ ప్రస్థానం, ధోనీ, రోహిత్ శర్మలను దాటుకుంటూ నేడు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో శిఖరాగ్రానికి చేరింది. కేవలం పురుషుల జట్టే కాకుండా, గతేడాది మహిళల వన్డే ప్రపంచకప్‌ను హర్మన్ ప్రీత్ సేన గెలుచుకోవడం భారత క్రికెట్‌లో నవశకానికి నాంది పలికింది. నేడు దేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట మాత్రమే కాదు, దాదాపు 100 కోట్ల మందిని ఏకం చేసే ఒక భావోద్వేగంగా మారింది.

### కాసుల వర్షం.. మార్కెట్ రారాజు

భారతదేశంలో క్రీడా వ్యాపారంలో 87 శాతం వాటాతో క్రికెట్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఐపీఎల్ రాకతో క్రికెట్ స్వరూపమే మారిపోయింది. ప్రస్తుతం ఒక్కో ఐపీఎల్ మ్యాచ్ ద్వారా వచ్చే ప్రకటనల ఆదాయం వేల కోట్లకు చేరింది. ప్రపంచంలోనే ధనిక బోర్డుగా బీసీసీఐ ఎదుగుతుంటే, దానికి భారత అభిమానుల క్రేజ్ మరియు అద్భుతమైన మార్కెటింగ్ వ్యూహాలే ప్రధాన కారణం. టీమిండియా మ్యాచ్ ఉందంటే చాలు.. టీవీ రేటింగ్‌లు, టికెట్ అమ్మకాలు రికార్డులను తిరగరాయాల్సిందే.

**టెస్టుల నుంచి టీ20ల వరకు అన్ని ఫార్మాట్లలోనూ భారత్ నేడు అజేయశక్తిగా ఎదిగింది. ముప్పై ఏళ్ల క్రితం విదేశీ పిచ్‌లపై తడబడిన జట్టు, నేడు ఏ దేశంలోనైనా జయభేరి మోగించగలమనే నమ్మకాన్ని కలిగించింది. అహ్మదాబాద్‌లో వెలిగిన ఈ విజయదీపం భవిష్యత్తులో మరెన్నో ట్రోఫీలకు బాటలు వేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.**




# టీమిండియా నెక్ట్స్ టార్గెట్ అదే..

## పక్కాగా 2026 ‘రోడ్ మ్యాప్’!

## ఐపీఎల్ తర్వాత అఫ్గాన్‌తో పోరు..

**ఢిల్లీ:** సొంత గడ్డపై టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడి, అజేయ శక్తిగా నిలిచిన టీమిండియా ప్రస్తుతం ఆ విజయానందాన్ని ఆస్వాదిస్తోంది. అహ్మదాబాద్ ఫైనల్‌లో కివీస్‌ను చిత్తు చేసి ట్రోఫీని గెలుచుకున్న భారత ఆటగాళ్లు.. ప్రస్తుతం కుటుంబాలతో గడుపుతున్నారు. అయితే, భారత జట్టు మళ్లీ బ్లూ జెర్సీ ధరించి అంతర్జాతీయ మైదానంలోకి ఎప్పుడు అడుగుపెడుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, ప్రపంచ విజేతకు సుమారు 96 రోజుల పాటు అంతర్జాతీయ క్రికెట్ నుంచి విరామం లభించింది.

### ఐపీఎల్ సందడి తర్వాతే..

భారత ఆటగాళ్లు ప్రస్తుతం అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకపోయినా, ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2026లో మనల్ని అలరించనున్నారు. మే 31 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో స్టార్ ప్లేయర్స్ అందరూ తమ జట్ల తరపున బరిలోకి దిగుతారు. ఐపీఎల్ ఫీవర్ తగ్గగానే, జూన్ 6 నుంచి అఫ్ఘానిస్థాన్‌తో జరిగే ఏకైక టెస్టు మ్యాచ్‌తో టీమిండియా తన అంతర్జాతీయ ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించనుంది.

### సీనియర్ల పునరాగమనం

అఫ్ఘానిస్థాన్‌తో జరిగే వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు కూడా పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రపంచకప్ గెలిచిన ఉత్సాహంతో ఉన్న టీమిండియాకు, ఈ ఏడాది చివర్లో జరిగే న్యూజిలాండ్, ఇంగ్లాండ్ పర్యటనలు అసలైన సవాలుగా మారనున్నాయి. ఏది ఏమైనా, 2026 సంవత్సరం క్రికెట్ అభిమానులకు అసలైన వినోదాన్ని పంచడానికి సిద్ధంగా ఉంది.

# అమిత్ మిశ్రాపై వరకట్న వేధింపుల కేసు!

## కార్పొరేట్ కారు, రూ. 10 లక్షల నగదు కోసం వేధించారని భార్య ఆరోపణ



**కాన్పూర్:** టీమిండియా మాజీ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా డార్క్ సైడ్ బయటపడింది. అదనపు కట్నం కోసం తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారంటూ ఆయన భార్య గరిమా తివారీ కాన్పూర్ కోర్టును ఆశ్రయించడం కలకలం రేపుతోంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట మధ్య వివాదం ఇప్పుడు న్యాయస్థానం మెట్లెక్కింది. మోడల్‌గా పనిచేసిన గరిమాకు 2019లో అమిత్ మిశ్రాతో పరిచయం ఏర్పడింది. రెండేళ్ల ప్రేమాయణం తర్వాత వీరిద్దరూ 2021 ఏప్రిల్‌లో వివాహం చేసుకున్నారు. అయితే, పెళ్లయిన కొద్దిరోజుల నుంచే అమిత్ కుటుంబ సభ్యులు తనను వేధించడం మొదలుపెట్టారని గరిమా ఆరోపించారు. ఒక కారుతో పాటు రూ. 10 లక్షల నగదు అదనంగా తీసుకురావాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆమె పేర్కొన్నారు. అమిత్ తరచూ మద్యం తాగి వచ్చి తనను కొట్టేవాడని, కొన్నిసార్లు రోజుల తరబడి ఆహారం పెట్టకుండా గదిలో బంధించి వేధించేవారని ఆమె వాపోయారు. ఈ తీవ్రమైన మానసిక ఒత్తిడిని తట్టుకోలేక గతంలో ఒకసారి తాను ఆత్మహత్యకు కూడా ప్రయత్నించానని గరిమా వెల్లడించారు. స్థానిక పోలీసులు తన ఫిర్యాదును పట్టించుకోకపోవడంతోనే న్యాయం కోసం నేరుగా కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని ఆమె మీడియాకు తెలిపారు.

# ప్రభాస్ 'స్పిరిట్'లో వైల్డ్ మాస్ యాక్షన్

రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు 'రాజాసాబ్' ఫలితం తర్వాత ఇప్పుడు తన తదుపరి భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'పై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, అనౌన్స్ చేసిన రోజు నుంచే భారతీయ చిత్ర పరిశ్రమలో భారీ అంచనాలను నెలకొల్పింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ చిత్రంలో ప్రభాస్ మునుపెన్నడూ చూడని విధంగా ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ ప్రభాస్ లుక్‌ను 'వైల్డ్ అండ్ మాస్' అవతార్‌లో చూపించడంతో హైప్ అంతకంతకూ పెరుగుతోంది. సందీప్ రెడ్డి వంగా తన మార్క్ రియలిస్టిక్ యాక్షన్ మరియు ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ కథను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్ర బృందం చిత్రీకరిస్తోంది. ఇది పూర్తయిన వెంటనే ఒక గ్రాండ్ సాంగ్‌ను షూట్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ పాటలో ప్రభాస్ మాస్ స్టెప్పులు, బాలీవుడ్ బ్యూటీ తృప్తి దిమ్రి గ్లామర్ సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని టాక్ వినిపిస్తోంది. భారీ సెట్స్, రిచ్ విజువల్స్‌తో ఈ పాటను అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కించనున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా సరికొత్త ఒరవడిని సృష్టించబోతోంది. ముఖ్యంగా కథలోని ఇంటెన్సిటీకి తగ్గట్టుగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రత్యేకంగా ఉండబోతోంది. టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సందీప్ వంగా తన గత చిత్రాల కంటే భిన్నమైన, పవర్‌ఫుల్ కాప్ యాక్షన్ డ్రామాగా దీనిని రూపొందిస్తుండటంతో అటు అభిమానుల్లోనూ, ఇటు ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఈ సినిమాపై విపరీతమైన ఆసక్తి నెలకొంది.








# రామ్‌చరణ్ కోసం రెండు వర్షన్లలో కథ

## దర్శకుడు సుకుమార్ స్పష్టీకరణ

రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఆర్సీ 17'గా ఇది ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా గురించి సుకుమార్ అసిస్టెంట్, దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. తాజాగా ఆయన తన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. రామ్ చరణ్ సినిమా కోసం రెండు కథలు రాస్తున్నట్లు హుస్సేన్ షా చెప్పారు. దీంతో కథ ఇంకా ÷నైల్ కాలేదని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం పడుతుందేమోనని మెగా అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా ఆ కామెంట్స్‌పై ఆయన క్లారిటీ ఇచ్చారు. రెండు కథలు కాదని.. ఒకే కథ రెండు వెర్షన్‌లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాటిలో అత్యుత్తమమైన దాన్ని ఎంపిక చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఆర్సీ17 చిత్రానికి సంబంధించిన కథ ఇప్పటికే పూర్తిగా లాక్ అయిందని, సినిమా ఆలస్యం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ - రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రానుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చరణ్ 'పెద్ది'తో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.




# నెట్టింట రామాయణం ఫోటోలు


## అవి నకిలీవంటూ చిత్రబృందం కామెంట్

భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ నుంచి రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఫొటో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెట్స్ నుంచి రాముడిగా నటిస్తున్న రణబీర్‌తో పాటు సీతగా నటిస్తున్న సాయి పల్లవిల ఫొటోలు లీక్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందిస్తూ.. ఆ ఫొటోలు నకిలివని.. అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించిన ఫేస్-స్వాప్ చిత్రాలని చిత్రబృందం తెలిపింది. 2015లో ప్రసారమైన 'సియా కే రామ్' సీరియల్‌లోని స్టిల్స్‌ను తీసుకుని, అందులోని నటీనటుల ముఖాలకు బదులుగా రణబీర్, సాయి పల్లవి ముఖాలను ఆకతాయిలు ఎడిట్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది. నితీష్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయి పల్లవితో పాటు రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఈ భారీ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో మొదటి భాగం 2026 దీపావళికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండగా అధికారిక పోస్టర్లు త్వరలోనే విడుదల కానున్నాయి.

# సుస్మిత బర్త్‌డే..

## చిరు ఎమోషనల్ పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక గొప్ప తండ్రిగా తన బాధ్యతలను, ప్రేమని ఎప్పుడూ చాటుకుంటూనే ఉంటారు. తాజాగా తన పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెల పుట్టిన రోజును పురస్కరించుకుని చిరు ఎమోషనల్ నోట్‌ని అభిమానులతో పంచుకున్నాడు. నా వేలు పట్టుకుని నడకలు నేర్చుకున్న ఆ చిన్నారి నుంచి.. ఈరోజు ఎంతో బాధ్యతాయుతమైన, హుందాతనమున్న స్త్రీగా ఎదిగిన నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఒకప్పుడు తన సినిమాలను చూస్తూ మురిసిపోయిన నా కూతురు, ఈరోజు నా సినిమాకే నిర్మాతగా మారి, తనకు ఒక మెమరబుల్ బ్లాక్‌బస్టర్‌ను అందించడం ఒక తండ్రిగా తనకు దక్కిన అత్యంత ప్రత్యేకమైన గౌరవమని చిరు కొనియాడారు. నా ప్రియమైన హనీ పాపా.. నువ్వు చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. నీ కీర్తి ఇలాగే వెలుగులీనాలి అంటూ మెగాస్టార్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ఈ పోస్ట్‌కి చిరంజీవి తన కూతురిని చిన్నప్పుడు ఎత్తుకున్న ఫోటోతో పాటు, ప్రస్తుత ఫోటోను కూడా జత చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.





# గోపీచంద్ మూవీలో రీతూవర్మ

హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861